శుక్రవారం
2•8•2019
కరీంనగర్
• వెల. రూ.6.50
• సంపుటి 9 • సంచిక 38
• పేజీలు: 16 + 16

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

బంగారు నగలపై తరుగులో 1% తగ్గింపు
వజ్రాభరణాలపై క్యారెట్‌కు రూ.2000 తగ్గింపు
రూ.46000
రూ.44000 నుంచి
Up to Aug 31.
లలితా జ్యువెల్లరి

వజ్రాలకు అధిక ధర చెల్లించకండి!

లలితా జ్యువెల్లరిలో ధరలు పోల్చి కొనండి.

తరచూ కొనే కూరగాయలు, కిరాణా సరుకుల ధరలను కూడా పలు దుకాణాల్లో పోల్చి కొంటాం. అలాంటప్పుడు, ఎప్పుడో ఓసారి విలువైన వజ్రాభరణాలను కొనేటప్పుడు ఎంత జాగ్రత్త వహించాలి?.. ఎందుకు చెబుతున్నానంటే, కష్టపడి సంపాదించిన డబ్బుకు సంపూర్ణ విలువను మీరు పొందాలని మనసారా కోరుకుంటున్నా.



ఉదాహరణకు 80.24 గ్రాములున్న ఓ వజ్రాభరణం ధర ఎంతో లెక్కగడుదాం. (వివరణకు మాత్రమే)

దీన్ని నిశితంగా చదవండి.

బరువు గణాంకాలు:
బంగారం 78.164 గ్రాములు + వజ్రం 10.38 క్యారెట్
(200 మిల్లీ గ్రాములు = 1 క్యారెట్)

ధర గణాంకాలు:
బంగారం : 78.164 గ్రాములు × రూ.2,700 / గ్రాము +
వజ్రం : 10.38 క్యారెట్ × రూ.60,000 / క్యారెట్
మార్కెట్‌లో వజ్రపు సరాసరి ధర - క్యారెట్‌కు రూ.60,000; 18K బంగారం ధర - రూ.2,700 / గ్రాము

పొరబాటున కానీ లేదా 'ఇతర కారణం' వల్ల కానీ నగలోని వజ్రం బరువును 10.38కి బదులుగా 11.38 క్యారెట్ అని లెక్కగడితే? రూ.540 (18K బంగారపు 200 మిల్లిగ్రాముల ధర) అని లెక్కగట్టేందుకు బదులుగా రూ.60,000 అని లెక్కగడితే?.. ఏంటి పరిస్థితి! ఆలోచిస్తేనే భయమేస్తోంది కదూ. అందుకే ఒకటికి పదిసార్లు చెక్ చేసి కొనండి.

నాణ్యతను నిర్ధారించేందుకు 3 విషయాలు :

- **అథెంటిసిటి (నాణ్యత నిర్ధారణ) సర్టిఫికెట్** - షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను నమ్మకండి. ఎందుకంటే, తమ వస్తువు నాణ్యతలేనిదని ఎవరైనా చెబుతారా? గుర్తింపు పొందిన మూడోవ్యక్తి (సంస్థ) ఇచ్చే నాణ్యత సర్టిఫికెట్ కావాలని అడగండి. (లలితా జ్యువెల్లరిలో ప్రతి వజ్రాభరణం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన జెమ్మాలజీ సంస్థ ఇచ్చే సర్టిఫికెట్ పొందినవే)
- **కలర్ & క్లారిటి** : మీరు కొనే వజ్రాభరణాలకు E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటి ఉన్నాయా అని సరిచూసుకోండి. తక్కువ ధరకు లభిస్తున్నాయనే కారణం వల్ల G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను కొనకూడదు.
- **ఎక్స్‌ఛేంజ్ పాలసి** : వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్; నగదుగా, బంగారు నగలుగా అయితే 85% బైబ్యాక్ ఉండాలి. (ఎక్స్‌ఛేంజ్ చేసుకునే రోజు నాటి మా వజ్రపు ధర ప్రకారం)

అతిపెద్ద వెసులుబాటు: పైన ప్రస్తావించిన క్యారెట్‌కు రూ.60,000 అనే ధర మార్కెట్ సరాసరిగా విక్రయించే వజ్రపు ధర. దీన్ని మీకోసం లలితా జ్యువెల్లరిలో రూ.44,000కు అందిస్తున్నాం.

శ్రావణ సంబరాలు!
Jul 27 - Aug 31
క్యారెట్‌కు రూ.2000 తగ్గింపు
రూ.~~46000~~
రూ.44000 నుంచి!
V.A. గ్రాముకు రూ.975 మాత్రమే

వజ్రపు వ్యాసం (సెంట్లలో)	మార్కెట్లో వజ్రపు ధర క్యారెట్‌కి	లలితా జ్యువెల్లరిలో వజ్రపు ధర క్యారెట్‌కి
0 నుంచి 0.0749	రూ.60000 నుంచి 76000	రూ.44000
0.0750 నుంచి 0.1349	రూ.76000 నుంచి 85000	రూ.64500
0.1350 నుంచి 0.1749	రూ.98500 నుంచి 105000	రూ.81000
0.1750 నుంచి 0.2249	రూ.108500 నుంచి 112000	రూ.92000

ధరలు సర్వదేశ ఎగుమతి దిగుమతులను తగినట్లు నిర్ణయించబడినవి.

మీరు మునుపెన్నడూ చూడని ఆకట్టుకునే లక్షలాది డిజైన్లు.

ఈటీవీలో డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ ఇంటర్వ్యూను దయచేసి యువత తప్పకుండా చూడండి. మీ గెలుపునకు ఉపయోగపడే సలహాలు ఇందులో ఉంది!

డబ్బు ఆదా చేయడంపై మీకు మరింత అవగాహన పెరుగుతుంది. కొందరు పన్నుతున్న మాయ వల్ల నుంచి తప్పించుకోగలరు.

https://youtu.be/dZBs8zfUsjQ

Scan the QR code

గుడ్ల ధరలు (వందకు)	(రూ.)		
ఫారం ధర	85.00	బ్రౌన్ లేయర్	107.00
డ్రెస్‌డ్	155.00	స్కిన్‌లెస్	177.00
హైదరాబాద్	317.00	రంగారెడ్డి	317.00
మెదక్	317.00	కరీంనగర్	320.00
వరంగల్	320.00	చిల్లర ధర	3.75

హైదరాబాద్
సోమాజిగూడ • కూకట్‌పల్లి
విజయవాడ • విశాఖపట్నం • రాజమహేంద్రవరం • తిరుపతి
చెన్నై • తిరువళ్లూరు • గుడియాత్తం • మదురై • తిరుచ్చి
పుదుచ్చేరి • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్ • కుంభకోణం
బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు

Lalithaa®

మేఘం మురిసె.. వానై కురిసె

గ్రేటర్ హైదరాబాద్‌నగర పరిధిలో గురువారం పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. సాయంత్రం వేళ హుస్సేన్‌సాగర్ మీదుగా సికింద్రాబాద్, అశోక్‌నగర్ ప్రాంతాలపై కారుమబ్బులు ఆవహించి వర్షం కురుస్తున్న దృశ్యమిది.

-నర్రెరాజేశ్, హైదరాబాద్

జోరందుకున్న సాగు

- వరుసవర్షాలతో ముమ్మరంగా వ్యవసాయ పనులు
- 70 శాతానికి సాగువిస్తీర్ణం
- అత్యధికంగా 41.96 లక్షల ఎకరాల్లో పత్తిపంట
- 7.90 లక్షల ఎకరాల్లో వరినాట్లు

గురువారం కామారెడ్డి జిల్లా ఉగ్రవాయి గ్రామ శివారులో వరినాట్లు వేస్తున్న కూలీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వారంపదిరోజులుగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయం జోరందుకుంది. సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతున్నది. ఇన్నాళ్లు సరిగా వర్షాలులేక ఆగిన వరినాట్లు వారంలోనే మూడులక్షల ఎకరాలకు పెరిగాయి. వచ్చేవారం మరింత పుంజుకోనున్నాయి. జూన్‌లో 33 శాతంగాఉన్న లోటువర్షపాతం జూలై ముగిసేనాటికి 11 శాతానికి తగ్గింది. వారం క్రితం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉండగా.. ప్రస్తుతం 17 జిల్లాలకే పరిమితమైంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 103% సాగు

వానకాల సీజన్‌లో అత్యధికంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 103 శాతం పంటల సాగు నమోదయింది. అత్యల్పంగా సూర్యాపేటలో 39 శాతం సాగయింది. రాజన్న సిరిసిల్లలో సాధారణ సాగువిస్తీర్ణం 76,626 ఎకరాలుగా నిర్ణయించగా.. 78,818 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 1,57,521 ఎకరాలకు 60,876 ఎకరాల్లోనే సాగయింది. వానకాలం సాధారణ సాగువిస్తీర్ణం 1.08 కోట్ల ఎకరాలు కాగా, ఇప్పటివరకు 75.81 లక్షల ఎకరాల్లో అంటే 70 శాతం మేర పంటలు సాగయినట్టు వ్యవసాయశాఖ వెల్లడించింది. ఈ సీజన్‌లో అత్యధికంగా పత్తి 41.96 లక్షల ఎకరాల్లో వేశారు. వరి సాధారణ సాగువిస్తీర్ణం 24.11 లక్షల ఎకరాలు కాగా, ఇప్పటివరకు 7.90 లక్షల (33 శాతం) ఎకరాల్లోనే నాట్లువేశారు. తాజాగా కురుస్తున్న వర్షాలతో వరినాట్లు మరింతగా పుంజుకోనున్నాయి. మొక్కజొన్న సాధారణ సాగువిస్తీర్ణం 12.52 లక్షల ఎకరాలకు 8.26 లక్షలు (66 శాతం), పప్పుధాన్యాలు 10.37 లక్షల ఎకరాలకు 8.11 లక్షలు (78 శాతం) ఎకరాల్లో సాగయ్యాయి. పప్పుధాన్యాల్లో కంది 85 శాతం, సోయాబిన్ 80 శాతం సాగయింది.

40 లక్షల మందికి రైతుబంధు

వానకాలం సీజన్‌లో 40 లక్షల మందికి రైతుబంధు పెట్టుబడి సాయం అందినట్టు వ్యవసాయశాఖ వెల్లడించింది. ఎన్నికల కారణంగా ఈసారి రైతుబంధు సొమ్ము ఆలస్యమైనట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ సీజన్‌లో దాదాపు 52 లక్షల మందికి పెట్టుబడి సాయం అందించాల్సి ఉండగా.. ఇప్పటివరకు 40 లక్షల మందికి ఎకరానికి రూ. 5 వేల చొప్పున రూ.4,400 కోట్లు విడుదల చేసినట్టు వ్యవసాయశాఖ వెల్లడించింది. కాగా రైతుబంధు సొమ్ము వచ్చినట్టు తమకు మెసేజ్‌లు వచ్చినా.. బ్యాంకుల్లో జమకాలేదని రైతులు కొందరు గురువారం ఫిర్యాదుచేసినట్టు అధికారులు తెలిపారు.

ఎన్నో జ్ఞాపకాలు తీసుకెళ్తున్నా

- యూఎస్ కాన్సులేట్ మాజీ జనరల్ క్యాథరిన్ హడ్డా ట్వీట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ నగరం నుంచి ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలను తీసుకెళ్తున్నానని హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ మాజీ జనరల్ క్యాథరిన్ హడ్డా తెలిపారు. హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్‌గా ఆమె పదవీకాలం ముగియడంతో తిరిగి అమెరికాకు వెళ్లిపోనున్నారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు, ఐటీ, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ బహూకరించిన తెలంగాణ చేనేత చీరెను కట్టుకున్న ఫొటోను క్యాథరిన్ హడ్డా గురువారం ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. కేటీఆర్, జయేశ్‌రంజన్ తనకు అద్భుతమైన చీరెను బహూకరించారని, తాను కట్టుకున్న చీరెపై తన చిత్రం కూడా ముద్రించి ఉన్నదని అందులో పేర్కొన్నారు.

క్యాథరిన్ దంపతుల చిత్రాలతో ముద్రించిన చేనేత చీరెలో క్యాథరిన్ హడ్డా

సీఎం కేసీఆర్ వనపర్తికి రానున్న నేపథ్యంలో గురువారం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ శ్వేతామొహంతి, ఇంచార్జి ఎస్పీ రెమారాజేశ్వరి

నేడు వనపర్తికి సీఎం కేసీఆర్

- మంత్రి నిరంజన్‌రెడ్డిని పరామర్శించనున్న ముఖ్యమంత్రి

వనపర్తి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం వనపర్తి జిల్లాకేంద్రానికి రానున్నారు. గతనెల 22న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి తారకమ్మ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి నిరంజన్‌రెడ్డిని పరామర్శించి, తారకమ్మకు నివాళులు అర్పించేందుకు సీఎం కేసీఆర్ వనపర్తికి వెళ్లనున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో 10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తికి చేరుకుంటారని సమాచారం. సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ఠ భద్రతాచర్యలను చేపట్టారు. కలెక్టర్ శ్వేతామొహంతి, ఇంచార్జి ఎస్పీ రెమారాజేశ్వరి పర్యటన ఏర్పాట్లపై గురువారం చర్చించారు. సీఎం పర్యటన సందర్భంగా వనపర్తిలో భారీగా పోలీసులను మోహరించారు.

ఇండియన్ సిలికాన్ వ్యాలీగా హైదరాబాద్

- పవర్ హాలిడేల నుంచి రెట్టింపు ఎగుమతుల స్థాయికి వృద్ధి
- హైసియా 27వ వార్షిక సదస్సు ముగింపులో సీఎస్ జోషి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత సిలికాన్ వ్యాలీగా హైదరాబాద్ ఎదుగుతున్నదని, గతంలో విద్యుత్ కష్టాల (పవర్ హాలిడేల)తో ఇబ్బందిపడిన హైదరాబాద్ ఐటీ పరిశ్రమ ఐదేండ్ల స్వల్పవ్యవధిలోనే రెట్టింపు ఎగుమతులు చేసేస్థాయికి చేరిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో హైసియా (హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్) 27వ వార్షిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆధునిక మౌలికవసతులతో ఎదుగుతున్న హైదరాబాద్ ఐటీ పరిశ్రమ ప్రపంచంలోని మేటి ఐటీహబ్‌లలో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ పరిశ్రమ అవసరాలకు తగినంత నైపుణ్యం ఉద్యోగుల్లో లేదని, ఈ సమస్యను పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా విద్యావిధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరమున్నదని సీఎస్ ఉద్ఘాటించారు. అనంతరం సీఎస్ జోషి.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్‌తో కలిసి ఎంటర్‌ప్రైజ్ స్టార్టప్, కన్స్యూమర్ స్టార్టప్, ఎస్టాబ్లిష్డ్ ప్రొడక్ట్స్, సోషల్ ఇంపాక్ట్ క్యాటగిరీల్లో వివిధ సంస్థలు, వ్యక్తులకు అవార్డులను ప్రదానంచేశారు. గతంలో ఐటీరంగ సలహాదారుగా సేవలందించిన త్రిపురనేని హనుమాన్‌చౌదరిని లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. అవార్డు విజేతలకు హైసియా అధ్యక్షుడు మురళి బొల్లు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ ఐటీ అభివృద్ధిలో ఇప్పటివరకు ఎంతో క్రియాశీలపాత్ర పోషించిన హైసియా ముమ్ముందు ఇదే పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఉత్తమ విధానాలు, మౌలిక వసతులతో తెలంగాణ ప్రభుత్వం ఐటీ పరిశ్రమకు ఎనలేని ప్రోత్సాహాన్ని అందజేస్తుండటంతో రానున్న ఐదేండ్లలో ఐటీ ఉత్పత్తులు రెట్టింపవుతాయని అన్నారు.

త్రిపురనేని హనుమాన్‌చౌదరిని లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరిస్తున్న సీఎస్ జోషి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్

ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం

- రూ.14.58 కోట్లు విడుదలచేసిన రెవెన్యూశాఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలులో లేని సమయంలో వివిధ కారణాలతో రాష్ట్రంలో మరణించిన 243 మంది రైతుల కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ మేరకు రూ.14.58 కోట్ల పరిహారం నిధులు విడుదల చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌తివారీ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. దీంతో 24 జిల్లాలకు చెందిన బాధిత రైతు కుటుంబాలకు పరిహారం అందనున్నది. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 45 రైతు కుటుంబాలు ఈ పరిహారాన్ని అందుకోనున్నాయి.

సూర్యాపేట వైద్యకళాశాల ప్రారంభం నేడు

- ప్రారంభించనున్న విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వైద్య సేవల విస్తరణకు, తెలంగాణలో భవిష్యత్ అవసరాలకు వైద్యులను అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దూరదృష్టితో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటుచేస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల అనుమతించిన సూర్యాపేట ప్రభుత్వ వైద్యకళాశాల సిద్ధమైంది. 2019-20 విద్యాసంవత్సరం ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం మొదటి బ్యాచ్ విద్యార్థులకు శుక్రవారం నుంచి బోధనాతరగతులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లుచేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన సూర్యాపేట ప్రభుత్వ వైద్యకళాశాలను విద్యాశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించనున్నారు.

ముహూర్తం

సూర్యోదయం: 5.59 గంటలకు

సూర్యాస్తమయం: 6.45 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం విదియ నక్షత్రం: ఆశ్లేష ఉదయం 9.30 వరకు, తదుపరి మఖ, అమృతఘడియలు: ఉదయం 8.04 నుంచి 9.40 వరకు, రాహుకాలం: ఉదయం 10.47 నుంచి మధ్యాహ్నం 12.22 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.33 నుంచి 9.24 వరకు, తిరిగి మధ్యాహ్నం 12.48 నుంచి 1.39 వరకు, వర్జ్యం: రాత్రి 8.07 నుంచి 9.43 వరకు.

లోకం పోకడ

మేం నిమిత్తమాత్రులం.. అంతా దైవ సంకల్పం.. దేవుడి ఆజ్ఞప్రకారమే మేము నడుచుకుంటున్నాం!

ఎస్సీల ప్రగతికి కేంద్రం నిధులివ్వాలి

- కేంద్ర మంత్రి అథావలెను కోరిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎస్సీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం తరపున నిధులను కేటాయించాలని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అథావలెను సంక్షేమశాఖ మంత్రి గురువారం ఢిల్లీలో కలిశారు. ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారు సామాజికంగా, ఆర్థికంగా ప్రగతి సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని కేంద్రమంత్రికి వివరించారు. తెలంగాణలో గురుకులాలను అధిక సంఖ్యలో ఏర్పాటుచేసినట్టు తెలిపారు. సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల నిర్మాణాలకు, వసతి సౌకర్యాలకు కేంద్ర నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి కొప్పుల విజ్ఞప్తికి కేంద్ర మంత్రి రాందాస్ అథావలె సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించి ఖర్చు చేస్తున్నదని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యకోసం ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు మంత్రి కొప్పుల తెలిపారు. ఎస్సీ ప్రగతికి విద్యతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి, వారిలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.

గురువారం ఢిల్లీలో కేంద్రమంత్రి రాందాస్ అథావలెను కలిసిన మంత్రి కొప్పుల ఈశ్వర్. చిత్రంలో ఎంపీ వెంకటేశ్ నేతకాని కూడా ఉన్నారు.

జడ్చర్లలో రహదారి వంతెన నిర్మించాలని కోరుతూ గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

కొత్త జిల్లాలకు నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు కావాలి

రాష్ట్రంలో కొత్త జిల్లాల్లో నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుచేయాలని కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి రమేశ్ పోక్రియాల్‌ను ఢిల్లీలో కలిసి కోరినట్టు మంత్రి ఈశ్వర్ తెలిపారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. మంత్రి వెంట పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత ఉన్నారు.

సమ్మక్క జాతరకు సహకరించండి

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ జాతర నిర్వహణకు రూ.110 కోట్లు అవసరమని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ అధికారులు రూపొందించిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర నిర్వహణకు తగిన నిధులను మంజూరుచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాలశాఖ మంత్రి అర్జున్‌ముండాను కోరారు. రెండేండ్లకోసారి జరిగే ఈ జాతరకు తెలంగాణ ప్రజలే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోట్లమంది భక్తులు వస్తారని గురువారం ఢిల్లీలో అర్జున్‌ముండాను కలిసి వివరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 8 వరకు జాతర జరుగనున్నదని, గిరిజన తెగల సంస్కృతిని భవిష్యత్‌తరాలకు తెలియజెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా ప్రకటించాలని కోరారు.

జడ్చర్లలో రహదారి వంతెన నిర్మించండి

మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల పట్టణంలో రహదారి వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు వినతిపత్రం అందజేశారు.

గురుకుల క్రీడా అకాడమీల్లో కోచ్ పోస్టులు

5, 6 తేదీల్లో దేహదారుఢ్య పరీక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని 20 క్రీడా అకాడమీల్లో శిక్షకుల పోస్టులకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 5, 6 తేదీల్లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సిన తేది, సమయం, స్థలం, హాల్‌టికెట్ కోసం www.tswreis.in ను చూడాల్సి ఉన్నది.

గవర్నర్, ప్రభుత్వానికి కాగ్ నివేదిక

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర పద్దులపై రూపొందించిన కాగ్ నివేదికను.. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం గురువారం గవర్నర్ నరసింహన్, తెలంగాణ ప్రభుత్వానికి అందించింది. గవర్నర్‌కు అందించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడుతారు. 2018 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, పద్దులు, బడ్జెట్ ప్రక్రియలకు సంబంధించిన ఆడిట్ వ్యాఖ్యలు, పరిశీలనలపై ఆడిట్ జనరల్ కార్యాలయం.. ఈ నివేదికను ఇంగ్లిష్, తెలుగు భాషల్లో రూపొందించింది.

హైదరాబాద్‌లో సుప్రీం బెంచ్ పెట్టండి

- సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 42కు పెంచాలి
- యాక్సెస్ టు జస్టిస్ ఉండాలి
- కేంద్ర న్యాయశాఖ మంత్రికి మాజీఎంపీ వినోద్ లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని కోరుతూ మాజీ ఎంపీ, టీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్.. కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌కు గురువారం లేఖరాశారు. దూరభారం వల్ల దక్షిణాది రాష్ట్రాల నుంచి సుప్రీంకోర్టులో అప్పీల్ కేసులు ఎక్కువగా నమోదు కావడం లేదని, ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని కోరారు. జడ్జిల సంఖ్యను 31 నుంచి 34 పెంచాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షదాయకమన్నారు. జడ్జిల సంఖ్య పెంచాలనే అంశాన్ని 16వ లోక్‌సభలో సభ్యుడిగా పలుమార్లు కేంద్ర దృష్టికి తెచ్చానని గుర్తుచేశారు. సాంకేతిక పరిజ్ఞానం, హక్కుల గురించి అవగాహన పెరిగిన ప్రస్తుత సమయంలో జడ్జిల సంఖ్యను 42కు పెంచాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. 'సుప్రీంకోర్టులో అప్పీల్ కేసులు ఎక్కువగా ఉత్తరాది నుంచే దాఖలవుతున్నాయి. ఢిల్లీ హైకోర్టు నుంచి సగటున అప్పీల్ కేసుల రేటు 9.3 శాతం ఉండగా.. ఢిల్లీకి దగ్గరగా ఉన్న ఉత్తరాంచల్, పంజాబ్-హర్యానా హైకోర్టుల నుంచి 5, హిమాచల్‌ప్రదేశ్ నుంచి 3.2, బాంబే హైకోర్టు నుంచి 3 శాతం ఉండగా.. మద్రాస్ హైకోర్టు నుంచి 1.1, ఒడిశా నుంచి 1శాతం మాత్రమే అపీల్స్ ఉన్నాయి. 'యాక్సెస్ టు జస్టిస్' అనే సూత్రాన్ని అందరికీ వర్తింపజేయాలంటే దక్షిణాదిలో సుప్రీంకోర్టు బెంచ్ అవసరం ఉన్నది' అని వినోద్‌కుమార్ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టులో కేసుల సత్వర పరిష్కారానికి చొరువ చూపాలని, న్యాయమూర్తుల సంఖ్యను పెంచడంతోపాటు బెంచ్‌ల ఏర్పాటుఅంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు.

సహకార సంఘాల పదవీకాలం మరో ఆరునెలలు పొడిగింపు

- పీఏసీఎస్, డీసీఎమ్మెస్, డీసీసీబీలతో పాటు టెస్కాబ్‌కు కూడా..
- ఉత్తర్వులు జారీచేసిన వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని సహకార సంఘాల పదవీకాలాన్ని ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్), డీసీఎమ్మెస్‌లు, డీసీసీబీలతోపాటు టెస్కాబ్ పాలకవర్గాల పదవీకాలాలను మరో ఆరునెలలు పొడిగిస్తూ వ్యవసాయ, సహకారశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. దీంతో 2020 జనవరి వరకు ఇంచార్జీల పరిపాలన కొనసాగే అవకాశాలున్నాయి. గతనెల 30వ తేదీ వరకు పదవీకాలం పూర్తయిన 470 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు, శనివారం (ఈ నెల మూడో తేదీ)తో పదవీకాలం ముగుస్తున్న మరో 424 పీఏసీఎస్ పాలకవర్గాలకు ఆరునెలల పొడిగింపు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 16తో పదవీకాలం ముగుస్తున్న ఎనిమిది డీసీఎమ్మెస్‌లకు, ఆరు డీసీసీబీ పాలకవర్గాలకు, ఈ నెల 24తో పదవీకాలం ముగుస్తున్న టెస్కాబ్ పాలకవర్గానికి ఆరునెలల పదవీకాలం పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

శుక్రవారం
2•8•2019
కరీంనగర్

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

సీఎం కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్ భేటీ

గురువారం ప్రగతిభవన్‌లో ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. చిత్రంలో ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కూడా ఉన్నారు. 4

అప్పుంటే సంక్షేమం వద్దా?

- ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేయాలా?
- రాష్ట్ర అప్పులపై మాట్లాడిన పిటిషనర్లపై హైకోర్టు ఆగ్రహం
- విధాన నిర్ణయాల్లో తప్పులు ఎంచడం మా పనికాదు
- నిర్ణయం తీసుకున్న విధానంలో లోపాలనే పరిశీలించగలం
- పిటిషనర్లు తమకుతాము నిజాం రాజులా భావించుకోవద్దు
- 'ఎర్రమంజిల్'పై ప్రజాప్రయోజనం దృష్టిలోనే వాదించాలి: హైకోర్టు

రాజకీయ నాయకుల్లా బహిరంగసభ ప్రసంగాలు వద్దు
న్యాయస్థానాన్ని ఒప్పించాలంటే ఆధారాలు కావాలి
కోర్టులో ప్రవర్తించే తీరిదికాదు.. మెమో ఇవ్వాల్సివస్తుంది
న్యాయవాది రచనారెడ్డికి హైకోర్టు ధర్మాసనం హెచ్చరిక

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

అప్పులు ఉన్నంతమాత్రాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయాలనడం సరికాదని హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పిటిషనర్లు తమకుతాము నిజాం రాజులా, భవనాల యజమానుల్లా భావించవద్దని చురకలంటించింది. ఎర్రమంజిల్‌లో నూతన అసెంబ్లీ భవన సముదాయం నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.లక్ష కోట్లకుపైగా అప్పులున్నాయని, అప్పులను పట్టించుకోకుండా ప్రజాధనాన్ని వృథాచేస్తూ నూతన భవననిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారన్న పిటిషనర్ల వాదనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. 'దేశానికి ఉన్న అప్పు ఎంత? అప్పున్నదని ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించగలమా' అని పిటిషనర్లను నిలదీసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు ఉన్నాయని అంటే, అభివృద్ధి వద్దని ఎలా చెప్పగలమని చీఫ్ జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, జస్టిస్ షమీమ్‌అక్తర్‌ల నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎర్రమంజిల్ నూతన అసెంబ్లీ భవన సముదాయం నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ వాదనలపై గురువారం పిటిషనర్ల తరపు న్యాయవాదులు నళిన్‌కుమార్, చిక్కుడు ప్రభాకర్, రచనారెడ్డి వేర్వేరుగా వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ప్రస్తుత అసెంబ్లీ పాతభవనాల్లో సౌకర్యాలు

మిగతా 4వ పేజీలో



గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బరాజ్ వద్ద సముద్రంలా కనిపిస్తున్న గోదావరి

మహాజలమేడిగడ్డ

ఉప్పొంగుతున్న గోదావరి

- మేడిగడ్డ బరాజ్ 65 గేట్ల ఎత్తివేత
- ఇన్‌ఫ్లో 4.26 లక్షల క్యూసెక్కులు
- అవుట్‌ఫ్లో 4.66 లక్షల క్యూసెక్కులు
- మూడు లక్షల క్యూసెక్కులతో ప్రాణహిత
- పేరూరువద్ద 8 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- ధర్మపురి దగ్గర పెరిగిన నీటిమట్టం
- ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద
- నిలకడగా అన్నారం, సుందిల్ల బరాజ్‌లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ నెట్‌వర్క్:

ఎగువన వర్షాలతో గంగమ్మ ఉప్పొంగి ప్రవహిస్తున్నది. మేడిగడ్డ బరాజ్ మహాసాగరాన్ని తలపిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు తొలి బరాజ్‌ను ఇక్కడే ఎందుకు కట్టారో నిరూపిస్తున్నది. ప్రాణహిత నది మూడు లక్షల క్యూసెక్కులతో పరుగులు తీస్తుండటంతో కాళేశ్వరం పుష్కరఘాట్‌ను ఆనుకొని గోదావరి ప్రవహిస్తున్నది. మేడిగడ్డ బరాజ్‌లోకి భారీగా వరదనీరు చేరుతుండటంతో 65 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదలచేస్తున్నారు. రాత్రి ఎనిమిదిగంటల సమయంలో మేడిగడ్డ బరాజ్‌కు 4.26 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 4.66 లక్షల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతం మేడిగడ్డ బరాజ్ గేట్ల వద్ద గోదావరి 7.6 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నది. బరాజ్‌లో 4.726 టీఎంసీల నీటినిల్వ ఉన్నది. మేడిగడ్డ గేట్ల ద్వారా విడుదలవుతున్న ప్రాణహిత జలాలతో పాటు దిగువన ఇంద్రావతి వరద కూడా తోడవడంతో దేవాదుల ఇన్‌టేక్‌వెల్, తుపాకులగూడెం బరాజ్, పేరూరు వద్ద గోదావరి మహోగ్రరూపం దాల్చింది. దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్ద గోదావరి గురువారం రాత్రి వరకు 82.40 మీటర్లతో ప్రవహిస్తున్నది. దేవాదుల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రిజర్వాయర్లు నిండుగా

మిగతా 5వ పేజీలో

10దాకా గ్రేటర్ సభ్యత్వాలు

గురువారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష జరుపుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

20వ తేదీ నాటికి ప్రతి బస్తీకి కమిటీ వేయాలి

కమిటీల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉండాలి

గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్షలో కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ నెల 10వ తేదీలోగా సభ్యత్వ నమోదును పూర్తిచేయాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సూచించారు. 20వ తేదీలోగా బస్తీ కమిటీలు వేయాలని ఆదేశించారు. తెలంగాణభవన్‌లో గురువారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పార్టీ సభ్యత్వ నమోదుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లవారీగా సభ్యత్వ నమోదుతీరును సమీక్షించారు. అన్ని నియోజకవర్గాలకు 50 వేల సభ్యత్వ పుస్తకాలు చేరుకున్నాయని, నమోదు ప్రక్రియ చురుకుగా సాగుతున్నదని ఎమ్మెల్యేలు తెలిపారు. ఇప్పటికే సగానికిపైగా పుస్తకాలు డిజిటలీకరణ కేంద్రాలకు చేరుకున్నాయని వివరించారు. గ్రేటర్ హైదరబాద్‌లో ఈ నెల 10లోగా లక్ష్యంమేరకు సభ్యత్వాలు పూర్తిచేయాలని ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జీలకు కేటీఆర్ సూచించారు. 10 నుంచి 20వ తేదీ వరకు బూత్, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో దాదాపు రెండువేల నోటిఫైడ్ స్లమ్స్

మిగతా 4వ పేజీలో

బాధిత రైతులు ఇర్ప వెంకన్న, పాపారావు

కనికరంలేని రెవెన్యూ

చెప్పులరిగేలా తిరిగినా పరిష్కారం కాని భూసమస్యలు
కొందరు రైతులకు పట్టాలివ్వలేదు
మరికొందరికి తక్కువ భూమి నమోదుచేశారు
మహబూబాబాద్ జిల్లా గార్ల రెవెన్యూలో బాధితుల ఆవేదన

8

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు

షెడ్యూల్ విడుదల

7 నుంచి 14 వరకు నామినేషన్లకు గడువు
16న నామినేషన్ల పరిశీలన, 26న ఎన్నిక
టీఆర్ఎస్‌కే దక్కనున్న ఎమ్మెల్సీ స్థానం
మెజార్టీ ఎమ్మెల్యేలున్నందున ఏకగ్రీవం!

4

- కన్నెపల్లిలో మూడోరోజూ మోటర్లకు విరామం
- గోలివాడలో 2వ మోటర్ వెట్‌రన్ ప్రక్రియ మొదలు
- నేడో రేపో రెండు మోటర్లతో ఎత్తిపోతలు

గురువారం చార్మినార్ వద్ద వాన దృశ్యం

7

మరో మూడ్రోజులు ఓ మోస్తరు వానలు

చికెన్ ధరలు (వెన్‌కాబ్)	(రూ.)		
ఫారం ధర	85.00	రిటైల్ లైవ్	107.00
డ్రెస్‌డ్	155.00	స్కిన్‌లెస్	177.00

గుడ్ల ధరలు (వందకు)	(రూ.)		
హైదరాబాద్	320.00	రంగారెడ్డి	320.00
మెదక్	320.00	కరీంనగర్	323.00
వరంగల్	323.00	చిల్లర ధర	3.80

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7 నుంచి 14 వరకు నామినేషన్ల స్వీకరణ
- 16న నామినేషన్ల పరిశీలన, 26న ఎన్నిక
- టీఆర్ఎస్‌కే దక్కనున్న ఎమ్మెల్సీ స్థానం
- మెజార్టీ ఎమ్మెల్యేలున్నందున ఏకగ్రీవం!

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఉపఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. ఎమ్మెల్యే కోటా కింద 2015లో టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన కే యాదవరెడ్డి.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ ఫిరాయించడంతో టీఆర్ఎస్ ఫిర్యాదు మేరకు శాసనమండలి చైర్మన్ అనర్హత వేటువేశారు. దీంతో యాదవరెడ్డి హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ అనర్హత వేటు సరైనదేనని తీర్పు వచ్చింది. ఈ ఎమ్మెల్సీ స్థానానికి 2021 జూన్ 3 వరకు పదవీకాలం ఉన్నది. ఉపఎన్నిక అనివార్యం కావడంతో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 7న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఆ రోజు నుంచి 14 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 16న నామినేషన్ల పరిశీలన, 19న ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తారు. ఏకగ్రీవం కాకుంటే 26న ఎన్నిక నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఓట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాలను పరిశీలిస్తే ఈ ఎన్నికలో టీఆర్ఎస్ ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకోవడం ఖాయంగా కనిపిస్తున్నది.

గురువారం తెలంగాణభవన్‌లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మైలార్‌దేవ్‌పల్లికి చెందిన దివ్యాంగుడు సందీప్‌రెడ్డి, ఆయన తల్లి లక్ష్మి

దివ్యాంగుడికి కేటీఆర్ 'డబుల్' భరోసా

- ట్వీట్‌కు స్పందించిన టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మరోసారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఓ దివ్యాంగుడు చేసిన ట్వీట్‌కు స్పందించారు. గురువారం అతన్ని కలిసి డబుల్ బెడ్‌రూం ఇల్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి కల్పనకు భరోసా ఇచ్చారు. 'కేటీఆర్ సార్ నేను దివ్యాంగుడిని. మీ అభిమానిని. ఒకసారి మిమ్మల్ని కలువాలనుకుంటున్నా. నన్ను ఆదుకొని ఉపాధి కల్పించండి' అంటూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లికి చెందిన నాయిని సందీప్‌రెడ్డి.. కేటీఆర్‌కు ట్వీట్‌చేశారు. దీనికి ఆయన స్పందించారు. గురువారం తెలంగాణభవన్‌లో సందీప్‌రెడ్డి.. కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ అతన్ని ఆప్యాయంగా పలుకరించారు. దివ్యాంగుడైనప్పటికీ సందీప్‌రెడ్డి కంప్యూటర్ నైపుణ్యాలు కలిగి ఉండటాన్ని అభినందించారు. సందీప్‌కు ఉపాధి చూపించాల్సిందిగా ఆయన తల్లి లక్ష్మి కోరగా.. మైలార్‌దేవ్‌పల్లిలో డాటా ఎంట్రీ ఉద్యోగం ఇప్పిస్తానని కేటీఆర్ భరోసా కల్పించారు.

గురువారం ప్రగతిభవన్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశమైన ఏపీ సీఎం జగన్

సీఎం కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్ భేటీ

- మూడుగంటలపాటు వివిధ అంశాలపై చర్చ!
- అంతకుముందు గవర్నర్‌ను కలిసిన ఏపీ ముఖ్యమంత్రి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఏపీలోని అమరావతి నుంచి జెరూసలెం యాత్రకు వెళ్తున్న జగన్.. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌ను సీఎం కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఇద్దరు సీఎంలు దాదాపు మూడుగంటలపాటు చర్చించినట్టు సమాచారం. ముఖ్యంగా రాష్ట్ర విభజన అంశాలు, గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలపై చర్చ జరిగినట్టు తెలిసింది. చర్చలు ముగిసిన అనంతరం జగన్ విదేశీ పర్యటన విజయవంతం కావాలని సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రుల భేటీలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గవర్నర్‌తో ఏపీ సీఎం జగన్ సమావేశం

తెలంగాణ సీఎం కేసీఆర్‌తో భేటీకి ముందు రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను ఏపీ సీఎం జగన్ గురువారం రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

జెరూసలెం పర్యటనకు జగన్

ఏపీ సీఎం జగన్.. కుటుంబసభ్యులతో కలిసి గురువారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం నుంచి జెరూసలెం పర్యటనకు వెళ్లారు. ఆయన ఈ నెల 5న తిరిగొస్తారు.

పదిదాకా గ్రేటర్ సభ్యత్వాలు

మొదటిపేజీ తరువాయి...

ఉన్నాయని, ఈ మేరకు ప్రతిబస్తీకి ఒక కమిటీ ఏర్పాటుచేయాలని చెప్పారు. కమిటీలో అందరూ క్రియాశీల సభ్యులే ఉండాలని, కనిష్ఠంగా 15 మంది, గరిష్ఠంగా 33 మంది ఉండవచ్చని పేర్కొన్నారు. కనీసం 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందినవారు ఉండాలని కేటీఆర్ స్పష్టంచేశారు. సభ్యత్వ లక్ష్యాలను ఇప్పటికే పూర్తిచేసిన జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో త్వరలోనే కమిటీలు వేయాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు సూచించారు.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లికి గోదావరి నీళ్లు చేరుకున్నాయని.. దీంతో హైదరాబాద్‌లో నీటి అవసరాలకు ఎలాంటి సమస్య తలెత్తదని చెప్పిన కేటీఆర్.. ఈ విషయాన్ని నగర ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు వల్లనే తాగునీరు, విద్యుత్ కొరత తీరిందని తెలిపారు. రాజధానిలో టీఆర్ఎస్‌పై ప్రజల్లో విపరీతమైన అభిమానం ఉన్నదని.. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ టీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నదని, బుధవారం బీమాకు సంబంధించిన మొత్తాన్ని చెల్లించామని వివరించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, సీహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సభ్యత్వ నమోదు ఇంచార్జీలు పాల్గొన్నారు.

గురువారం తెలంగాణ భవన్‌లో వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీంకు టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని అందజేస్తున్న కేటీఆర్

నేను కేటీఆర్‌ను మాట్లాడుతున్నా..

గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష సందర్భంగా.. కొత్తగా సభ్యత్వం తీసుకున్నవారిలో కొందరికి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రాంతానికి చెందిన వెంకటరమణతో మాట్లాడారు.

కేటీఆర్: వెంకటరమణగారు.. బాగున్నారా..? మీది క్రియాశీల సభ్యత్వమా? సాధారణ సభ్యత్వమా?

వెంకటరమణ: 30 రూపాయల సభ్యత్వం తీసుకున్న

కేటీఆర్: మీరు ఏం చేస్తారు..?

వెంకటరమణ: సినిమాలో పనిచేస్తా...

కేటీఆర్: యాక్టింగ్ చేస్తారా (నవ్వుతూ).. ఎక్కడ ఉంటారు?

వెంకటరమణ: అంజయ్యనగర్, కొండాపూర్

కేటీఆర్: మీ కార్పొరేటర్ ఎవరు?

వెంకటరమణ: హమీద్ పటేల్

కేటీఆర్: టీఆర్ఎస్‌లో చేరినందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి మీకు రెండు లక్షల ప్రమాద బీమా కూడా మొదలైంది. మీకు ఏ సమస్య ఉన్నా.. ఏ ఇబ్బంది ఉన్నా.. మీ ఎమ్మెల్యే, కార్పొరేటర్ దృష్టికి తీసుకురండి. వారు అండగా ఉంటారు. పార్టీ అన్నిరకాలుగా మీకు అండగా ఉంటది.

గడువు పెంచాలని అడిగాం: మంత్రి తలసాని

ఒక రాజకీయ పార్టీకి ఇంత ఎత్తున సభ్యత్వాలు నమోదు కావడం దేశ రాజకీయాల్లోనే కొత్తచరిత్ర అని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సీఎం కేసీఆర్ పరిపాలన, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే ప్రజలు పెద్దఎత్తున టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ సభ్యత్వ నమోదుపై సమీక్ష అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బోనాలు, మహంకాళి జాతర నేపథ్యంలో హైదరాబాద్‌లో సభ్యత్వ నమోదుకు ఆటంకం కలిగిందని, కొన్ని నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో జరిగినా.. మరికొన్నింటిలో ఇంకా జరుగాల్సి ఉన్నదన్నారు. దీంతో సభ్యత్వ నమోదు గడువును 10వ తేదీ వరకు పొడిగించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరామని.. అందుకు ఆయన సమ్మతించారని వివరించారు. నగరంలోని నియోజకవర్గాల్లో పర్యటించాలని కోరామని, కేటీఆర్ అంగీకరించారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 6న పర్యటిస్తారని అన్నారు. 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బస్తీ, ఏరియా, డివిజన్ కమిటీలను వేసుకుంటామన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విజయవంతంగా సభ్యత్వ నమోదు పూర్తయిందని, అక్కడ కమిటీలు వేసుకుంటున్నారని చెప్పారు.

నాకు మద్యం అలవాటు లేదు

తన జీవితంలో ఏనాడూ మద్యం తాగలేదని, అసలు తనకు ఆ అలవాటేలేదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఇటీవల మహంకాళి జాతర సందర్భంగా తానుచేసిన డ్యాన్స్ వీడియోకు.. సంబంధంలేని పాటను మిక్స్‌చేసి కొందరు సోషల్‌మీడియాలో పోస్ట్‌చేస్తున్నారని అన్నారు. మహంకాళి జాతర బ్రహ్మాండంగా జరిగిందని, తన చిన్నప్పట్నుంచీ ఇలాగే జరుగుతున్నదని, ఈ సందర్భంగా ఉల్లాసవంతమైన పండుగ వాతావరణం ఉంటుందని చెప్పారు. సోషల్‌మీడియాలో తనడ్యాన్స్‌కు మరోపాటను మిక్స్‌చేసిన దానిపై సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

మిషన్ భగీరథకు నిధులివ్వండి

- ప్రధాని గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలి
- రాజ్యసభలో ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు విజ్ఞప్తి

రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపీ లక్ష్మీకాంతారావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలోనే ఎక్కడా లేనివిధంగా పట్టణ, మారుమూల గ్రామాలకు సైతం రక్షిత నీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమానికి కేంద్రం నిధులివ్వాలని రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు కోరారు. మిషన్ భగీరథకు కేంద్ర నుంచి సాయం చేస్తామని గతంలోనూ ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారని, నీతి ఆయోగ్ కూడా రూ.19,205 కోట్లు మిషన్ భగీరథకు ఇవ్వాలని ప్రతిపాదించిందని గుర్తుచేశారు. ఎన్నోసార్లు విన్నవించినా నిధులివ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన గురువారం రాజ్యసభలో జీరోఅవర్‌లో మిషన్ భగీరథ గురించి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో తీవ్ర వర్షభావ పరిస్థితులు ఉన్నాయని, మెజార్టీ ప్రజలకు, గ్రామాలకు శుద్ధజలాలు అందడంలేదని గుర్తించి.. ప్రభుత్వం మిషన్ భగీరథను చేపట్టిందని తెలిపారు. రూ.48 వేల కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారని, ఇందులో 20 శాతం వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా, మిగతా 80 శాతాన్ని నాబార్డు , హడ్కో, బ్యాంకు లు, ఇతర సంస్థల ద్వారా రుణంగా పొందినట్టు లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని 2016 ఆగస్టు 7న ప్రధాని మోదీ గజ్వేల్‌లో ప్రారంభించి, మిషన్ భగీరథను, సీఎం కేసీఆర్‌ను అభినందించారని, భగీరథకు కేంద్ర సాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దండి

- లోక్‌సభలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్

లోక్‌సభలో మాట్లాడుతున్న జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్ జిల్లాలను ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించిందని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఆయన గురువారం లోక్‌సభలో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో స్వదేశ్ దర్శన్ స్కీం కింద కేంద్ర పర్యాటకశాఖ మంత్రికి తానే స్వయంగా ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. కానీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలుతీ సుకోలేదనిపేర్కొన్నారు.

విద్యుత్ బకాయిలన్నీ చెల్లించాలి

అన్ని ప్రభుత్వ శాఖలకు సీఎస్ జోషి ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్ బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి అన్ని ప్రభుత్వశాఖలను ఆదేశించారు. ప్రభుత్వ శాఖలన్నీ విధిగా పూర్తి విద్యుత్ బిల్లులు చెల్లించాలని, లేకుంటే సరఫరా నిలిపివేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశించిన నేపథ్యంలో సీఎస్ గురువారం సచివాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా అధికారుల పరిధిలోని కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ బిల్లులన్నీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుతోపాటు విద్యుత్ పొదుపునకు ప్రాధాన్యమివ్వాలని, కార్యాలయాల్లో నాన్‌కన్వెన్షన్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌మిశ్రా, శాంతికుమారి, అధర్ సిన్హా, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, ముఖ్యకార్యదర్శులు రామకృష్ణారావు, రాజీవ్ త్రివేది, జగదీశ్వర్, కార్యదర్శులు బీ వెంకటేశం, జనార్దన్‌రెడ్డి, మహేశ్‌దత్ ఎక్కా, ప్రొటోకాల్ డైరెక్టర్ అర్వింద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగప్రదేశాల్లో 'నోస్మోకింగ్' బోర్డులు..

బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని నిరోధించేందుకు 'నోస్మోకింగ్' సైన్‌బోర్డులను ఏర్పాటుచేయాలని సీఎస్ ఎస్కే జోషి అధికారులను ఆదేశించారు. సిగరెట్స్ అండ్ అదర్ టుబాకో యాక్ట్-2003 అమలుపై గురువారం సచివాలయంలో సీఎస్ అధ్యక్షతన జరిగిన ఉన్నతాధికార కమిటీ సమావేశంలో జోషి మాట్లాడుతూ.. బహిరంగప్రదేశాల్లో 'నోస్మోకింగ్' సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిరోధించేందుకు జిల్లాస్థాయిలో సమన్వయ కమిటీలను, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటుచేయాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వినియోగంపై నిఘా పెంచాలని, వీటి వినియోగం వల్ల తలెత్తే అనర్థాలను పాఠశాల స్థాయి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలని సీఎస్ జోషి సూచించారు. వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ యోగితారాణా, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్, రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, పోలీస్ అధికారులు డీఎస్ చౌహాన్, డాక్టర్ గోవిందుకుమార్‌త్రిపాఠి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హాఫ్ వే హోమ్ నిర్మాణ డిజైన్లను వెంటనే సమర్పించాలి

మానసిక వ్యాధుల నుంచి కోలుకున్నవారి కోసం ఏర్పాటుచేయనున్న హాఫ్ వే హోమ్స్ నిర్మాణ డిజైన్లను వెంటనే సమర్పించాలని సీఎస్ జోషి అధికారులను ఆదేశించారు. మానసిక వ్యాధిగ్రస్థులకు సేవలందించేందుకు రూపొందించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై గురువారం ఆయన సంబంధిత శాఖాధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి స్క్రీనింగ్ నిర్వహించేందుకు గ్రామస్థాయిలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, పీహెచ్‌సీ స్థాయిలో డాక్టర్లు, జిల్లాస్థాయిలో మెడికల్ ఆఫీసర్ల సేవలను వినియోగించుకొనేందుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని, ప్రైవేట్ రంగంలోని సైక్రియాటిస్టుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, స్త్రీశిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జగదీశ్వర్, విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ యోగితారాణా, వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ పాల్గొన్నారు.

గురువారం సచివాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి

విదేశీ విద్యకు 47 మంది ఎంపిక

- అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ అభివృద్ధిశాఖ ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద 47 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. సంక్షేమభవన్‌లో గురువారం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో ఎస్సీ అభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా, డైరెక్టర్ పీ కరుణాకర్, డిప్యూటీ డైరెక్టర్ బీ శ్రీనివాస్‌రెడ్డి, జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం, స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ స్టడీస్, టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన 47 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు ఎస్సీ అభివృద్ధిశాఖ డైరెక్టర్ పీ కరుణాకర్ తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాల్లో ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్ సైన్స్, మెడిసిన్, నర్సింగ్, హ్యూమానిటీ అంశాల్లో పీజీ ఆపై కోర్సులు చదివేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు డైరెక్టర్ వివరించారు.

త్వరలో ఇంజినీరింగ్ స్పాట్ కౌన్సెలింగ్

- ఇప్పటివరకు రద్దుచేసుకున్న సీట్లు వెయ్యి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొంది, తిరిగి రద్దు చేసుకున్న విద్యార్థులు వెయ్యిమందికిపైగా ఉన్నారని ఎంసెట్ కౌన్సెలింగ్ క్యాంపు ఆఫీసర్ బీ శ్రీనివాస్ తెలిపారు. తొలుత ఎంసెట్ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందారని.. తర్వాత ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు రావడంతో రద్దు చేసుకున్నారని చెప్పారు. కన్వీనర్‌కోటాలో నచ్చిన కాలేజీ, బ్రాంచిలో సీట్లురాని విద్యార్థులు యాజమాన్యకోటాలో చేరారని, దీంతో ఆ సీట్లు రద్దయ్యాయన్నారు. మిగిలిన సీట్ల భర్తీకి త్వరలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. తుది విడుత కౌన్సెలింగ్‌లో సీట్లుపొందిన విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయడానికి శుక్రవారం వరకు గడువు ఉందని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 95 వేల ప్రవేశాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని 404 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూలై 31 నాటికి అడ్మిషన్ల సంఖ్య 95 వేలకు చేరింది. గతేడాది ఇదే సమయానికి 89 వేల అడ్మిషన్లు కాగా.. ఇప్పుడు అదనంగా ఆరు వేలమంది విద్యార్థులు చేరినట్టు ఇంటర్మీడియట్ విద్యాకమిషనరేట్ అధికారులు ధ్రువీకరించారు. కాలేజీల్లో ప్రవేశాలకు ఆగస్టు 31 వరకు గడువు ఉన్నందున అడ్మిషన్ల సంఖ్యను 1.2 లక్షలకు పెంచే ప్రయత్నం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో వసతి ప్రమాణాలు సమృద్ధిగా ఉన్నాయి.

అప్పుంటే సంక్షేమం వద్దా?

మొదటిపేజీ తరువాయి...

లేకపోవడంతోపాటు ప్రమాదకరంగా ఉన్నాయని ప్రభుత్వం చెప్తున్నదని ధర్మాసనం పేర్కొన్నది. ఎక్కడ ఏ భవనం నిర్మిస్తారనే ప్లాన్ లేకుండానే ఎర్రమంజిల్‌ను ఎలా ఎంపికచేశారని పిటిషనర్ల తరపు న్యాయవాదులు ప్రశ్నించారు. మేం కూడా జ్యుడీషియల్ అకాడమీ కోసం ప్రభుత్వాన్ని 20 ఎకరాల స్థలం అడిగాం.. స్థలం కేటాయించాకే ఎక్కడ ఏ భవనాలు నిర్మించాలనే నిర్ణయం జరుగుతుందని ఓ ఉదాహరణగా హైకోర్టు పేర్కొన్నది. ప్రస్తుతం అసెంబ్లీ ఉన్న స్థలంతోపాటు అందులోని నర్సరీని కలుపుకొన్నా 18 ఎకరాలకు మించిలేదని, నూతన అసెంబ్లీ నిర్మాణానికి 25 ఎకరాలు కావాలని కోర్టు ఎదుట హాజరైన ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ గణపతిరెడ్డి ఇప్పటికే ప్రాథమిక సమాచారమే అందజేశారని ధర్మాసనం గుర్తుచేసింది.

నిర్ణయాల్లో లోపాలనే పరిశీలిస్తాం

ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను కోర్టులు నిలిపేయవచ్చనే పిటిషనర్ల వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ..'ప్రభుత్వాలు తీసుకొనే విధాన నిర్ణయాల్లో తప్పులు నిర్ణయించడానికి కోర్టులు అప్పిలేట్ అథారిటీలు కావని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. నిర్ణయ ప్రక్రియ చట్టబద్ధమా? కాదా? నిర్ణయం తీసుకున్న విధానంలో చట్టబద్ధమైన లేదా రాజ్యాంగబద్ధమైన లోపాలు ఉన్నాయా? అని మాత్రమే పరిశీలించగలం' అని స్పష్టం చేసింది. పిటిషనర్ల వాదనలపై అభ్యంతర వ్యక్తంచేసిన హైకోర్టు.. తమకుతాము నిజాం రాజులా, భవనం యజమానుల్లా పిటిషనర్లు భావించవద్దని చురకలు అంటించింది. ప్రజాప్రయోజనం దృష్టిలోనే వాదనలు చేయాలని సూచించింది. ప్రభుత్వ వాదనలకు సవరణగా రెండోసారి వాదిస్తున్నప్పుడు సూటిగా, స్పష్టంగా ఉండాలని.. మొదటసారి వాదనలను పునరావృతం చేస్తే సమయం వృథా అవుతున్నదని పేర్కొన్నది. విషయానికి సంబంధం లేని అంశాలపై వాదనలు చేస్తున్న న్యాయవాదిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మేం పదివేల సైటేషన్స్ (సుప్రీంకోర్టు తీర్పులు)ను చూపించగలమని వ్యాఖ్యానించింది.

ఇతర రాష్ట్రాల తీర్పులు ప్రభావం చూపలేవు

న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపిస్తున్న తీరుపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. రాజకీయనాయకులు బహిరంగసభల్లో ప్రసంగించినట్టుగా కోర్టులో మాట్లాడవద్దని, కోర్టులో ప్రవర్తించాల్సిన తీరు ఇదికాదని గట్టిగా హెచ్చరించింది. పద్ధతిఇలాగే ఉంటే, ప్రస్తుతం కాకపోయినా భవిష్యత్‌లో మెమో జారీచేయాల్సి వస్తుందని తెలిపింది. న్యాయస్థానాన్ని ఒప్పించాలంటే ప్రసంగాలు చేయడంకాదని, నిజాలు, రుజువులు, ఆధారాలు కావాలని పేర్కొన్నది. వాదనలు వినిపించేటప్పుడు ఉపయోగించే పదాలను ఎన్నుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇప్పటికే హెచ్చరించామని గుర్తుచేసింది. ఒక అంశంపై న్యాయస్థానాన్ని ఒప్పించే పద్ధతి ఇదికాదని చురకలంటించింది. వాదనలు వినిపించే క్రమంలో అత్యుత్సాహం పనికి రాదని, ఎప్పుడు వాదనలను ఆపివేయాలో తెలుసుకోవడం ఓ కళ అని పేర్కొన్నది. ఈ విషయం న్యాయవాదులకు తెలిసిఉండాలని సూచించింది. ఇది రాజుల కాలం కాకపోయినా.. న్యాయవాదులకు, ధర్మ

టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్. చిత్రంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్ కూడా ఉన్నారు.

బొందపెట్టినా బీజేపీకి బుద్ధిరాలేదు

- వాపును బలుపనుకుంటున్నారు: ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఎద్దేవా
- తెలంగాణలో బీజేపీ ఉనికి లేదు: ఎమ్మెల్యే వెంకటేశ్
- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా: ఎమ్మెల్యే గోపీనాథ్ సవాల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అంతకుముందున్న ఐదు సీట్లలో నాలుగు కోల్పోయింది. 103 స్థానాల్లో డిపాజిట్లు రాలేదు. నాలుగు ఎంపీ సీట్లు గెలువడంతో వాపును బలుపనుకున్నారు.కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని ప్రజలు బొందపెట్టారు. కేవలం ఎనిమిది జెడ్పీటీసీ స్థానాలే వచ్చాయి. ఈ తీర్పుతో రాష్ట్రంలో ఆ పార్టీకి స్థానం లేదని స్పష్టమైంది. అయినప్పటికీ జ్ఞానోదయం కాని, నాయకులు కమల వికాసమని, అధికారంలోకి వస్తామని కలగంటున్నారు'అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఎద్దేవాచేశారు. టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై, సీం కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో బీజేపీకి, మతరాజకీయాలకు స్థానం లేదని స్పష్టంచేశారు. బీజేపీ అధికారంలోకి రావడం పగటి కలేనని అన్నారు. సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శిస్తే సహించేదిలేదని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వంపై, సీఎం కుటుంబంపై విషం కక్కడాన్నే లక్ష్మణ్ పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ పాలనాదక్షతను కేంద్ర మంత్రులు ప్రశంసిస్తున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌తోపాటు బీజేపీ కూడా ఐసీయూలోనే ఉన్నదని గ్రహించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ నాయకులు ఏనాడైనా తెలంగాణ ప్రయోజనాలను కాపాడటానికి ఢిల్లీలో ప్రయత్నం చేశారా అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రశ్నించారు.అసెంబ్లీ, స్థానిక ఎన్నికల్లో మట్టికరిచిన బీజేపీకి రాష్ట్రంలో ఉనికి లేదని ఎద్దేవాచేశారు.

అభివృద్ధిపై బీజేపీ మాట్లాడటం హాస్యాస్పదం

'అనేకరాష్ట్రాలు నీటిఎద్దడితో అల్లాడుతుంటే తెలంగాణలో కొరతేలేదు.. సీఎం కేసీఆర్ పనితీరుకు ఇదే నిదర్శనం'అని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. అభివృద్ధి గురించి బీజేపీ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నదని విమర్శించారు. దేశంలో కేసీఆర్‌లాంటి ముందుచూపున్న నేత మరొకరు లేరన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమపథకాలపై చర్చకు సిద్ధమేనా అని లక్ష్మణ్‌కు సవాల్ విసిరారు.

'మహాజల'మేడిగడ్డ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నిండుకుండలా గోదావరి నది

మంథని మండలం సిరిపురంలోని సుందిల్ల బరాజ్‌లో జలకళ



కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద నిండుగా పారుతున్న గోదావరి

మూడోపేజీ తరువాయి...

ఉండటంతో ఇన్‌టేక్‌వెల్ వద్ద ఒక మోటర్‌తోనే పంపింగ్ నిర్వహిస్తున్నారు. తుపాకులగూడెం బరాజ్ వద్ద గోదావరి వరద ఇప్పట్లో తగ్గే అవకాశాలు లేకపోవడంతో పనులు సాగే పరిస్థితి కనిపించటం లేదు. కనిపించటం లేదు. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద నీటిమట్టం 7.40 మీటర్లకు చేరుకున్నది. పేరూరు వద్ద గురువారం 8,12,199 క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉప్పొంగుతున్నది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం 6 గంటలకు 36 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 2 గంటలకు ఒక అడుగు తగ్గినా.. అనంతరం అనూహ్యంగా పెరుగుతూ సాయంత్రం 6 గంటలకు 35.7 అడుగులకు చేరుకున్నది. ఎగువన నీటి ప్రవాహం అధికంగా ఉన్న నేపథ్యంలో భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. దిగువన ఏపీలోని ధవళేశ్వరం బరాజ్‌కు 4,74,649 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 4,69,675 క్యూసెక్కులను విడుదలచేస్తున్నారు. శుక్రవారానికి ధవళేశ్వరం దగ్గర ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉన్నది. కాగా ఈ నీటిసంవత్సరంలో ఇప్పటివరకు 145 టీఎంసీల గోదావరిజలాలు సముద్రంలో కలిశాయి.

గురువారం వివిధ ప్రాజెక్టుల్లో నీటిమట్టాల వివరాలు

రిజర్వాయర్	ఎఫ్ఆర్ఎల్ అడుగుల్లో	ప్రస్తుత మట్టం అడుగుల్లో	పూర్తిస్థాయి నిల్వ టీఎంసీల్లో	ప్రస్తుత నిల్వ టీఎంసీల్లో	ఇన్‌ఫ్లో క్యూసెక్కుల్లో	అవుట్‌ఫ్లో క్యూసెక్కుల్లో
ఆల్మట్టి	1705.00	1701.05	129.72	109.02	1,60,409	1,76,297
నారాయణపుర	1615.00	1610.86	37.64	32.06	2,38,500	2,15,800
జూరాల	1045.00	1044.23	9.66	9.17	1,95,000	1,95,399
తుంగభద్ర	1633.00	1606.62	100.86	29.20	25,766	1,169
శ్రీశైలం	885.00	821.50	215.81	41.96	1,83,489	2,400
నాగార్జునసాగర్	590.00	506.80	312.05	126.30	--	1,001
సింగూరు	1717.93	1670.28	29.91	0.44	15	15
నిజాంసాగర్	1405.00	1367.82	17.80	0.11	--	11
శ్రీరాంసాగర్	1091.00	1049.00	90.31	5.66	338	232
లోయర్‌మానేర్	920.00	881.10	24.07	3.33	--	204
కడెం	700.00	693.80	7.60	6.08	4,746	3,851
ఎల్లంపల్లి	485.56	468.67	20.18	8.72	13,101	584

బరాజ్‌లలో నీటి నిల్వ

మేడిగడ్డ	4.72 టీఎంసీలు
అన్నారం	9 టీఎంసీలు
సుందిల్ల	6 టీఎంసీలు

కన్నెపల్లిలో మూడోరోజూ మోటర్లు బంద్

అన్నారం, సుందిల్ల బరాజ్‌లకు వర్షాల కారణంగా ఇన్‌ఫ్లోలు వస్తుండటంతో కన్నెపల్లి, అన్నారం పంప్‌హౌస్‌ల వద్ద మోటర్లకు గురువారం కూడా ఇంజినీర్లు విరామం ప్రకటించారు. వర్షాలు తగ్గితే ఏడోనంబర్ మోటర్ ద్వారా అన్నారం బరాజ్‌కు నీటిని ఎత్తిపోయనున్నారు. అన్నారం బరాజ్‌లో 9 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. దీనికి మానేరు నుంచి 2,900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. సుందిల్ల బరాజ్‌లో 6 టీఎంసీల నీరున్నది. గోలివాడ పంప్‌హౌస్‌లో తొమ్మిది మోటర్లు ఉండగా.. ఆరు మోటర్లను వెట్‌రన్‌కు సిద్ధంగా ఉంచారు. బుధవారం రాత్రి ఒకటో నంబర్ మోటర్ వెట్‌రన్ నిర్వహించగా.. గురువారం రెండో నంబర్ మోటర్ వెట్‌రన్ ప్రక్రియను ప్రారంభించారు. శుక్రవారం రెండు మోటర్ల ద్వారా నీటిని ఎల్లంపల్లి జలాశయంలోకి ఎత్తిపోయనున్నారు. అన్నారం, సుందిల్ల బరాజ్‌లకు వర్షపు నీటి ఇన్‌ఫ్లో తగ్గుతుండటంతో రెండు చోట్ల మోటర్లను శుక్రవారం లేదా శనివారం తిరిగి ప్రారంభించనున్నారు.

ధర్మపురి వద్ద పెరిగిన ప్రవాహం

ధర్మపురి వద్ద కూడా గోదావరి ప్రవాహం పెరిగింది. ధర్మపురి సరిహద్దులోని రాయపట్నం దగ్గర పుష్కరఘాట్లను ఆనుకొని, పాతవంతెన కింద 4 అడుగుల మేర గోదావరి ప్రవహిస్తున్నది. ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరదనీటి ప్రవాహం కొనసాగుతున్నది. గురువారం ఉదయం 8 గంటలకు 4,222 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో రాగా, సాయంత్రం వరకు అదే స్థాయిలో కొనసాగింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.7918 టీఎంసీలకు చేరింది. కడెం జలాశయాన్ని ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ సందర్శించారు.

బెల్లకొండ సురేశ్ అరెస్టుకు వారెంట్!

'జబర్దస్త్' సినిమా ప్రసార హక్కుల వివాదంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశం?

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రముఖ నిర్మాత బెల్లకొండ సురేశ్ అరెస్టుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. శాటిలైట్ ప్రసార హక్కులకు సంబంధించి తమకు డబ్బు ఇవ్వడం లేదని ఓ చానల్ కోర్టును ఆశ్రయించింది. దీంతో బుధవారం ఢిల్లీ హైకోర్టు వారెంట్ జారీచేసినట్టు తెలిసింది. 2010లో యష్ రాజ్ ఫిలింస్ హిందీలో 'బ్యాండ్ బాజా బారాత్' సినిమాను నిర్మించింది. 2013లో బెల్లంకొండ సురేశ్.. సిద్ధార్థ్ హీరో, సమంత హీరోయిన్‌గా 'జబర్దస్త్' సినిమా నిర్మించారు. ఈ సినిమాపై యష్‌రాజ్ ఫిలింస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ సినిమాలోని 19 సీన్లు కాపీచేశారని ఆరోపిస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. సినిమాను ప్రదర్శించవద్దని, టెలివిజన్‌లోనూ ప్రసారం చేయవద్దని కోర్టు సూచించింది. జబర్దస్త్ సినిమా షూటింగ్ దశలో ఉండగానే.. టెలివిజన్ శాటిలైట్ ప్రసార హక్కులను రూ.3.5 కోట్లకు ఓ ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ చానల్‌కు నిర్మాత బెల్లంకొండ సురేశ్ విక్రయించారు. కోర్టు తీర్పుతో టెలివిజన్‌లో సినిమా ప్రసారానికి అవకాశం లేకపోవడంతో సదరు చానల్ తమవద్ద తీసుకున్న రూ.3.5 కోట్లు తిరిగివ్వాలని బెల్లంకొండను కోరింది. రేపు మాపు అంటూ బెల్లంకొండ సురేశ్ వాయిదావేస్తూ వస్తున్నారు. దీనిపై ఆ చానల్ తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించినట్టు తెలిసింది. బెల్లంకొండ తీసుకున్న రూ.3.5 కోట్లు, ఇప్పుడు వడ్డీతో కలిపి రూ.11.75 కోట్లకు చేరుకున్నది. ఈ మొత్తాన్ని చెల్లించకపోవడంతో అరెస్టుకు కోర్టు వారెంట్ జారీచేసినట్టు సమాచారం.

కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప గురువారం శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని చినజీయర్‌స్వామి ఆశ్రమాన్ని సందర్శించారు. సీఎంగా ప్రమాణం చేశాక తొలిసారి ఆశ్రమానికి వచ్చిన ఆయనకు అహోబిల రామానుజన్ సూర్యనారాయణ, వికాస తరంగిణి అధ్యక్షుడు రమేశ్ గుప్తా, జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తర్వాత చినజీయర్ స్వామి ఆయనకు పూలమాల వేసి ఆశీర్వదించారు. గురువారం రాత్రి ఆశ్రమంలోనే ఉండి, శుక్రవారం శ్రీయాగంలో యెడియూరప్ప పాల్గొంటారు. అనంతరం తిరిగి బెంగళూరుకు పయనమవుతారని తెలిసింది. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

శ్రీశైలంలో కృష్ణమ్మ పరవళ్లు

1.83 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

గంటగంటకూ పెరుగుతున్న ప్రవాహం

- 42.54 టీఎంసీలకు జలాశయం నీటిమట్టం..
- జూరాలలో 23 గేట్లు ఎత్తి నీటి విడుదల.. పలు లిఫ్టుల ప్రారంభం
- నారాయణపుర నుంచి 2.15 లక్షల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ మహబూబ్‌నగర్ ప్రధాన ప్రతినిధి:

ఎగువన వరద ప్రవాహాలతో కృష్ణమ్మ ఉరకలేస్తున్నది. ఆల్మట్టి, నారాయణపుర, జూరాల ప్రాజెక్టులను నింపి, గురువారం ఉదయం ఆరుగంటల సమయానికి మల్లన్న చెంతకు చేరింది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఉదయం 37,148 క్యూసెక్కులతో ప్రారంభమైన వరద నీటి ప్రవాహం మధ్యాహ్నానికి లక్ష క్యూసెక్కులకు, సాయంత్రానికి 1.93 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. మరో రెండ్రోజులపాటు లక్షన్నర క్యూసెక్కులకుపైగా జలాలు శ్రీశైలానికి రానున్నాయి. ఎగువన వరద కొనసాగుతుండటంతో.. మొత్తం దిగువకే రానున్నది. ఇప్పటికే ఎగువన ఉన్న ప్రాజెక్టులన్నీ నిండటంతోపాటు.. మరికొన్ని రోజులు వరద కొనసాగుతుందని సీడబ్ల్యూసీ అంచనావేసి ఆదేశాలివ్వడంతో వచ్చిన వరదనీటిని వచ్చినట్టే దిగువకు వదులుతున్నారు. శ్రీశైలంలో ప్రస్తుతం 42.53 టీఎంసీల నీటినిల్వ ఉన్నది. వరద ఇలాగే కొనసాగితే నాలుగైదురోజుల్లో కృష్ణమ్మ నాగార్జునసాగర్‌కు పరుగులు తీయనున్నది. ప్రస్తుతం శ్రీశైలానికి వస్తున్న వరదనుబట్టి.. ఆదివారం రాత్రి లేదా సోమవారం ఉదయం జలవిద్యుత్ ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు అధికారులు వెల్లడించారు.



ఎగువ నుంచి వస్తున్న భారీ ఇన్‌ఫ్లోలతో శ్రీశైలంలో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

జూరాలలో 23 గేట్లు ఎత్తివేయడంతో విడుదలవుతున్న నీరు

గంటగంటకూ పెరిగిన ప్రవాహం

అనుకున్నట్టుగానే.. గురువారం ఉదయమే కృష్ణమ్మ వరద శ్రీశైలానికి చేరింది. ముందుగా 37 వేల క్యూసెక్కులతో మొదలైన వరద.. సాయంత్రానికి 1,93,165 క్యూసెక్కులకు పెరిగింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో 1,83,489 క్యూసెక్కులుగా ఉన్నది. ఉదయం 809 ఫీట్ల తో, 34.24 టీఎంసీల నీటినిల్వతో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులో గురువారం రాత్రికి నీటిమట్టం 42 టీఎంసీలకు పెరిగినట్టు అధికారులు తెలిపారు. మరోవైపు ఎగువన ఆల్మట్టికి వరద మరింత పెరిగింది. దీంతో దిగువకు కూడా రెండు లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రి పదిగంటల సమయానికి ఆల్మట్టి నుంచి 2,13, 453 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉండటంతో నారాయణపుర డ్యాం నుంచి అవుట్‌ఫ్లో 2,15,800 క్యూసెక్కులకు పెంచారు. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు రాత్రి తొమ్మిది గంటల సమయానికి 1.90 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి వేశారు. స్పిల్‌వే ద్వారా 1,63,509 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 26,090 క్యూసెక్కులు సహా మొత్తం 1,95,399 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జూరాలలో 7 మి.యూ విద్యుదుత్పత్తి

భారీ వరద వస్తుండటంతో జూరాల విద్యుత్ కేంద్రాల నుంచి 7 మిలియన్ యూనిట్ల కరంటు ఉత్పత్తి చేసినట్టు జెన్ కో డైరెక్టర్ వెంకటరాజం వెల్లడించారు. త్వరలో శ్రీశైలం నుంచి కరంటు ఉత్పత్తి చేస్తామన్నారు.

ఉజ్జయినికి పెరిగిన వరద

భీమా నదిపై ఉన్న ఉజ్జయిని ప్రాజెక్టుకు వరద మళ్లీ పెరిగింది. బుధవారం 50 వేల క్యూసెక్కులు ఉండగా.. గురువారం ఉదయానికి 79,861 క్యూసెక్కులతో ప్రవహిస్తున్నది. 117 టీఎంసీల నిల్వ సామర్థ్యమున్న ఉజ్జయినిలో గురువారం వరకు 74.64 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. మరోవైపు తుంగభద్రకు కూడా వరద పెరిగింది. బుధవారం రాత్రి వరకు 14 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. గురువారం వరకు 21,272 క్యూసెక్కులకు చేరింది. ప్రస్తుతం తుంగభద్రలో 28.40 టీఎంసీలు నిల్వ ఉంది.

జూరాల దిగువన జలకళ

జూరాల దిగువ ప్రాంతం జలకళ సంతరించుకున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతోపాటు లక్షల క్యూసెక్కుల్లో వరద వస్తుండటంతో 23 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాలపై ఆధారపడిన రిజర్వాయర్లకు సైతం నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, భీమా-2, సమాంతర కాల్వ, జూరాల కుడి, ఎడమ కాల్వలకు దాదాపు 10 వేల క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. జూరాల తోపాటు భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు కూడా కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగటంతో.. నాగర్‌కర్నూలు జిల్లా ఎల్లూరు దగ్గర కల్వకుర్తి మొదటి లిఫ్ట్‌ను గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. సోమశిల దగ్గర కృష్ణాజలాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. జూరాల జలాశయం దిగువన ఎడమకాల్వ కింద వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని సరళాసాగర్ లిఫ్టు నుంచి నీటిపంపింగ్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఇదే కాల్వ కింద ఉన్న భీమా ఫేజ్-2, స్టేజ్-2 ద్వారా ఇరిగేషన్ అధికారులు నీటి పంపింగ్‌ను ప్రారంభించారు. కుడి కాల్వ (నల్ల సోమనాద్రి కాల్వ) ద్వారా గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు లిఫ్టు వద్ద నీటిని ఎత్తిపోస్తున్నారు. కురుమూర్తిరాయ, నెలివిడి లిఫ్టులను కూడా ప్రారంభించారు. శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో పెరుగుతుండటంతో సోమశిల పర్యాటక కేంద్రం వద్ద జలకళ సంతరించుకున్నది.

పెంబర్తి రెండోవార్డులో నాటిన మొక్కలు.. ప్రస్తుతం చెట్లుగా మారిన దృశ్యం

పెంబర్తికి పచ్చతోరణం

హస్తకళలకు కాణాచి.. హరితహారానికి దిక్సూచి..

- పదివేల చెట్లతో గ్రామమంతా హరితమయం
- నాటిన ప్రతీ మొక్కను కాపాడుకున్న ప్రజలు
- జనగామ జిల్లాలో 'సీడ్‌బాల్స్' సత్ఫలితాలు

జనగామ, నమస్తే తెలంగాణ: అమ్మ జన్మనిస్తే, చెట్టు ప్రాణవాయువును అందించి పునర్జన్మనిస్తుంది! సకాలంలో వానలు కురిపించి కరువు తీరుస్తుంది! సమస్త మానవాళికి మనుగడనిచ్చే మొక్కలను పెంచితేనే భవిష్యత్‌తరాలకు భరోసా. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం జనగామ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు నాలుగు విడుతలుగా నిర్వహించిన హరితహారంలో ఐదుకోట్లకు పైగా మొక్కలు జిల్లా యంత్రాంగం, ఐదోవిడుతలో 1.68 కోట్లకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నది. జిల్లాలో మూడేండ్ల కిందట చంపక్‌హిల్స్‌పై విసిరిన కోటి విత్తన బంతులు (సీడ్‌బాల్స్) మొక్కదశ దాటి ఏపుగా పెరిగి చెట్లుగా మారుతున్నాయి.

పెంబర్తికి ఆకుపచ్చ హరం

జిల్లాలో చేపట్టిన హరితహారం విజయవంతానికి పెంబర్తి దిక్సూచిగా నిలుస్తున్నది.హస్తకళల కాణాచిగా గుర్తింపు పొందిన పెంబర్తి హరితహారంలోనూ ఆదర్శంగా నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో 2016 జూలై 8న రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా మొదలుపెట్టిన హరితహారంలో భాగంగా జనగామ జిల్లా పెంబర్తిలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారాయి. అప్పటి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, పోలీసుశాఖ పెంబర్తిని దత్తత తీసుకొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వాడవాడలా, ఖాళీస్థలాల్లో నాలుగు విడుతల్లో సుమారు 20 వేల కానుగ, వేప తదితర మొక్కలునాటారు. ప్రస్తుతం వీటిలో దాదాపు పదివేలకుపైగా మొక్కలన్నీ వృక్షాలు ఎదుగుతున్నాయి.

కోటి సీడ్‌బాల్స్‌తో రికార్డు

గుజరాత్ రాష్ట్రంలో మంచి ఫలితాలను ఇచ్చిన సీడ్‌బాల్స్ విధానాన్ని జనగామ జిల్లాలోని అప్పటి 210 పంచాతీయల్లో ఒకేరోజు అమలుచేశారు. 2017 జూలై 24న ఒకేరోజు కోటి విత్తన బంతులు తయారీచేసి జనగామ జిల్లా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నది. ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, ఉపాధిహామీ కూలీలు, మహిళా స్వయంసహాయక సంఘాల సభ్యులు మూకుమ్మడిగా విత్తన బంతులను తయారుచేశారు. ఎర్రమట్టి, గో మూత్రం, బెల్లం, శనగపిండి మిశ్రమంతో సీడ్‌బాల్స్ రూపొందించి ప్రభుత్వ భూములు, కాంటూరు కందకాలు, చంపక్ హిల్స్ ప్రదేశాల్లో జారవిడిచారు. వర్షాలకు విత్తన బంతులు కరిగి విత్తనాలు నేలపై పడి మొలకెత్తాయి.

మొక్కలకు పుట్టినరోజు

గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి లోపలికి వెళ్లే ప్రధాన దారితోపాటు బీసీ కాలనీ, మిగిలిన వాడల్లో నాటిన మొక్కలు ఎదిగి గ్రామానికి ఆకుపచ్చని తోరణంలా కనువిందు చేస్తున్నాయి. గ్రామస్థులు ఇండ్లలో పండ్ల మొక్కలు కూడా నాటుకున్నారు. గ్రామ ప్రధానరహదారి సహా ఊరి చివర, చెరువుగట్టు, పొలం గట్ల వెంట టేకు మొక్కలు నాటారు. రియల్ ఎస్టేట్ వెంచర్లలో, రోడ్లపై వివిధ రకాలుగా నాటిన మొక్కలకు రక్షణగా ముండ్ల పొదలను కంచెగా ఏర్పాటుచేశారు. మొక్కలకు నీళ్లు పోసేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేకంగా ట్యాంకర్, ఇద్దరు సిబ్బందిని కేటాయించింది. మొక్కలకు నీళ్లు పోయించి చంటి పిల్లలా కాపాడింది. కాలనీల్లో ఇండ్ల ముందు నాటిన మొక్కలకు యజమానులే రక్షణగా ముళ్ల కంచె నాటుకున్నారు. ఇంటి ముందు నాటిన మొక్క చెట్టుగా ఎదిగేవరకు కాపాడుకొనే యజమానికి పోలీసుశాఖ రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల నగదు బహుమతి అందజేసింది. నాటిన మొక్క కు ఏటా పోలీసుశాఖ, గ్రామపంచాయతీ కలిసి మొదటి, రెండో, మూడో పుట్టినరోజు వేడుక జరిపించాయి.

సీఎం నాటిన మొక్కకు నాలుగేండ్లు

మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇంటి ఎదుట ఏపుగా పెరిగిన చెట్టు

నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో 2015లో అప్పటి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఇంటి ఎదుట మొక్క నాటుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో అప్పటి కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్

నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇంటిఎదుట సీఎం కేసీఆర్ నాటిన మొక్క ఏపుగా పెరిగిన దృశ్యం

వేల్పూర్: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ నాటిన మొక్క ఏపుగా పెరిగి చెట్టయ్యింది. 2015 జూన్ 6న హరితహారం కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లాలోని మంత్రి స్వగ్రామమైన వేల్పూర్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆయన తండ్రి వేముల సురేందర్ రెడ్డితో కలిసి సన్నజాజి మొక్క నాటారు. ఆ మొక్కనుమంత్రి ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అపురూపంగా చూసుకుంటున్నారు. నాలుగేండ్లలో మొక్కాస్తా చెట్టుగా ఎదిగింది.

తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి కల్పన మరియు శిక్షణ డైరెక్టరేట్
స్కిల్స్ స్ట్రెంగ్తెనింగ్ ఫర్ ఇండస్ట్రియల్ వ్యాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్ (STRIVE)
ఉపాధి కల్పన మరియు శిక్షణ డైరెక్టరేట్ కార్యాలయం,
ప్రభుత్వ ఐ.టి.ఐ. క్యాంపస్, మల్లేపల్లి, హైదరాబాద్-500057. ఫోన్ నం. 9959500342

No. STRIVE/NOTIFICATION/2019 E.O.I జారీ కొరకు ప్రకటన తేది: 30-07-2019

STRIVE (స్కిల్స్ స్ట్రెంగ్తెనింగ్ ఫర్ ఇండస్ట్రియల్ వ్యాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్) క్రింద PB మంజూరు కొరకు అర్హత గల ప్రైవేటు ఐటిఐల నుండి ప్రతిపాదనలకు అభ్యర్థన కోరబడినది. డి) STRIVE (స్కిల్స్ స్ట్రెంగ్తెనింగ్ ఫర్ ఇండస్ట్రియల్ వ్యాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్) RA-I కాంపోనెంట్ క్రింద మంజూరు కొరకు 2.5 మరియు అంతకు పై గ్రేడు కలిగిన ప్రైవేట్ ఐటిఐలు అర్హులు. ఇ) అర్హత గల ప్రైవేట్ ఐటిఐలు నిర్దిష్ట నమూనాలో ఇనిస్టిట్యూట్ స్ట్రాటజిక్ ప్లాన్‌ని దాఖలు చేయవలెను. ఎఫ్) ISP యొక్క నిర్దిష్ట నమూనా, శాఖ వెబ్‌సైట్: www.iti.telangana.gov.inలో లభించును.

DIPR RO. No. 783-DP/CL/Advt/1/2019-20, Dt: 01/08/2019 సం/- డైరెక్టర్

PGEC/PGECET-2019 ADMISSIONS
TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION
HYDERABAD

NOTIFICATION
Certificate Verification & Option Exercising for Web Based Counseling

The GATE / GPAT qualified and eligible candidates of 2017, 2018 and 2019 and TS PGECET qualified and eligible candidates of 2019 are informed that certificate verification and option entry for admission into M.E./ M.Tech./ M.Arch./ M.Pharmacy/Pharm.D (P.B.) courses for the academic year 2019-2020 will commence from 07-08-2019 onwards. For more information refer the detailed notification available on the website: http://pgecet.tsche.ac.in or http://pgecetadm.tsche.ac.in.

Date: 02-08-2019
Place: Hyderabad
Convener
TS PGEC / TS PGECET-2019 Admn.

పార్టీలో ఉండి మరో ఆలోచన చేస్తున్న వారికి నా అభినందనలు. ఇలాంటి పరిస్థితులు కొన్నిసార్లు రాజకీయాల్లో ఎదురవుతాయి. ఇలాంటివాటిని ఎదురొన్న అనుభవం నాకు ఉన్నది..

శరద్‌పవార్, ఎన్సీపీ అధినేత

మేము ప్రధానితో రెండు అంశాలపై చర్చించాం. కశ్మీర్ లోయలో పరిస్థితులు దిగజారిపోయేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పాము. ఈ ఏడాది చివరిలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరాము.

ఒమర్ అబ్దుల్లా, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి

చరిత్రలో నేడు

1922

చైనాలో తుఫాను బీభత్సానికి దాదాపు అరువై వేల మంది మృతి.

1928

అబిస్సీనియా (ఇథియోపియా)తో శాంతి ఒప్పందంపై సంతకం చేసిన ముస్సోలిని.

2018

అమెరికాలో లక్ష కోట్ల డాలర్ల విలువను చేరుకున్న మొదటి కంపెనీ ఆపిల్.

భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకరిగా పేరుగాంచిన వీజీ సిద్ధార్థ అకాల మరణం అనేక జవాబులేని ప్రశ్నలకు తావిస్తున్నది. ఐదు లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యా నికి అధినేత అయిన సిద్ధార్థ, ఆర్థికపరమైన ఒత్తిడిల కారణంగా అర్థాంతరంగా కన్నుమూయాల్సిన దుస్థితి ఏర్పడింది. కాఫీ డే లకు మూలపురుషుడైన ఆయన ప్రభుత్వం, ఆర్థిక సంస్థల వేధింపు కారణంగానే చనిపోయాడన్న ఆరోపణలున్నాయి. పారిశ్రామిక అంకురాలకు, ఉద్యోగ కల్పన పరిశ్రమలకు పెద్ద పీట వేస్తున్నామన్న ప్రభుత్వ హయాంలో సిద్ధార్థ మరణం ప్రతికూల పరిణా మంగానే చెప్పవచ్చు.

బి టైమ్స్ ఆఫ్ ఇండియా

లక్షలాది ఎకరల్లో అనేక దేశాల్లో విస్తరించి ఉన్న అమెజాన్ అటవీ ప్రాంతం శరవేగంగా తరిగిపోతున్న తీరుపట్ల సర్వత్రా ఆందోళ న వ్యక్తం అవుతున్నది. బ్రెజిల్ పాలనాధ్యక్షుడిగా జైర్ బోల్సొనారో పగ్గాలు చేపట్టిన తర్వాత 4,200 చ.కి.మీ. పరిధిలోని అడవి తరిగిపోయినట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసింది. అమెజాన్ అడవి మూలంగా అనేక దేశాల్లో పర్యావరణం,వాతావరణ పరిస్థితులు సమతూకంగా ఉన్నాయి. ఇప్పడవన్నీ తారుమారయ్యే పరిస్థితులు ఎదురవుతు న్నాయి. వైవిధ్య జీవ జంతుజాలం, వృక్ష సంపద కనుమరుగు కావటం మానవాళికే తీరని నష్టం.

బి హిందూ

పులులకు అభయం!

ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్ పెద్ద పులుల సంరక్షణలో కూడా ముందుండి ఐక్యరాజ్య సమితి ప్రశంసలను అందుకోవడం అభినందనీయం. దేశంలో పెద్దపులుల అంచనా నివేదికను ప్రధాని మోదీ ఇటీవల విడుదల చేస్తూ– ఒకప్పుడు 'ఏక్ టైగర్ థా' అన్నట్టు ఉండేది. ఇప్పుడు 'టైగర్ జిందా హై'అన్నట్టుగా ఉన్నదని, ఇక్కడితో ఆగకూడదనీ, 'బాగోంమే బహార్ హై' అన్నట్టుగా మారాలని చమత్కరించారు. మన దేశంలో 2006లో ఉన్న పులుల సంఖ్య 1,411 కాగా, ఇప్పుడు 2,967కు పెరిగాయి. పులుల సంఖ్య పెంపులో 2022 వరకు సాధించవలసిన లక్ష్యాన్ని భారత్ ఇంకా ముందే సాధించింది. ప్రపంచంలోని 75 శాతం పెద్ద పులులు ఉండేది మన దేశంలోనే. అందువల్ల మన దేశంలో సంరక్షణ పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొనడం సహజం. పులులను గుర్తించడానికి పాద ముద్రలను గుర్తించడం మొదలుకొని అనేక విధానాలున్నాయి. కానీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వీలైనంత కచ్చితత్వాన్ని సాధించడం ఈ గణనలోని ప్రత్యేకత. పులులు సంచరించే 3,81,400 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో కొంత దుర్భేద్యమైన అడవులు కూడా ఉన్నాయి. ఈ విస్తృత ప్రాంతంలో 26,838 కెమెరాలను అమర్చి లెక్కించారు. 2,461 పులులను ఫొటోలు తీయగలిగారు. కొన్నేండ్లుగా భారత్ పులుల సంరక్షణకు విశేష కృషిచేస్తుండటం ఫలితాలనిచ్చింది. వేటగాళ్ళ ముఠాలను కట్టడి చేయడం చాలావరకు సాధ్యమైంది. పులులు పెరిగేందుకు అవసరమైన అటవీ పరిస్థితులను కల్పించడం వల్ల కూడా ఈ పెంపుదల సాధ్యమైంది. పూర్తి ఏకాంత పరిస్థితులుఉంటే తప్ప పులులు జతకట్టవు. 2006లో అభయారణ్యాల సంఖ్య 28 కాగా ఇప్పుడు యాభై వరకు పెంచడం ఫలితాలనిచ్చింది.

అంతరిస్తున్న జీవులను, అడవులను సంరక్షించుకోవాలె. ఐక్యరాజ్య సమితి సంక్షేమ సమాజం, నివాసయోగ్యమైన భూగోళం కోసం నిర్దేశిస్తున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వ పరిపాలన ఉండటం గమనార్హం. ఈ లక్ష్యాలను విడిగా సాధించడం సాధ్యం కాదు. పారిశ్రామికాభివృద్ధి సాధించే క్రమంలో సహజ వనరులపై ఒత్తిడి పడటం సాధారణం. ఈ క్రమంలో రెండింటి మధ్య సమతుల్యతను ఎంతో బాధ్యతగా, జాగరూకతతో సాధించాలె. అన్ని లక్ష్యాలకు అనుగుణమైన ఉత్తమ పరిపాలనా వ్యూహంతోనే సాధ్యం.

ఈ భూగోళంపై ఎన్నో సమస్యలుండగా పెద్ద పులుల సంరక్షణకు ఇంత ప్రాధాన్యం ఇవ్వడం అవసరమా అనే ప్రశ్న కొందరికి తలెత్తవచ్చు. కానీ భూగోళంపైన ఆధిపత్యం సాధించిన మానవులకు రెండురకాల బాధ్యతలు ఉంటాయి. ఒకటి– తమ కార్యకలాపాల ద్వారా మిగతా జీవరాశులకు ముప్పు ఏర్పడకుండా కాపాడవలసిన నైతిక బాధ్యత. రెండవది– మానవుల మనుగడకు పులుల సంరక్షణ కూడా అవసరం. ప్రకృతిలో సమతుల్యత దెబ్బతినకూడదు. భూగోళంపైన చెట్లు, ఇతర జీవులు నశించిపోతే మానవాళి కూడా అంతరిస్తుంది. పులులు లేకుండాపోతే మిగతా జంతువుల సంఖ్య పెరిగి చెట్లు అంతరిస్తాయి. అడవులు లేకపోతే వానలు పడవు. స్వచ్ఛమైన నదీ ప్రవాహాలూ ఉండవు. క్రిమి కీటకాలు నశించిపోతే పరాగసంపర్కం జరుగక మన ఆహార పంటలు కూడా పండవు. అందువల్ల భూగోళంపైన పెద్ద పులులు మొదలుకొని చెట్లు చేమలు, క్రిమి కీటకాదులు ఉంటేనే మనిషికి మనుగడ. వాతావరణ మార్పును అరికట్టాలని విజ్ఞులు చెబుతున్నది అందమైన ఈ భూగోళా న్ని నివాసయోగ్యంగా కాపాడుకోవడానికే. అందుకే మన అభివృద్ధి విధానాలు ప్రకృతిని నాశనం చేసేవిగా ఉండకూడదు. మానవులు నిరాడంబరమైన జీవనసరళిని మార్చుకోవాలె. భవిష్యత్ తరాలకు నివాస యోగ్యమైన భూగోళాన్ని, భద్రమైన, నాగరికమైన సమాజాన్ని అందించాలె.

దేశవ్యాప్తంగా పెద్దపులుల సంఖ్య పెరుగుదలలో తెలంగాణ పాత్ర కూడా ఉండటం గర్వదాయకం. ఉమ్మడి రాష్ట్రంలో పులుల సంఖ్య తగ్గుతూపోయింది. తెలంగాణ అవతరించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో, అడవుల సంరక్షణలో, పెద్ద పులులకు అనువైన వాతావరణాన్ని కల్పించడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రం ఏర్పడినప్పుడు పులుల సంఖ్య 20 లోపు ఉంటే ఇప్పుడు వాటిసంఖ్య 26 ఉండవచ్చునని 30కి పెరుగవచ్చని వెల్లడైంది. రాష్ట్రంలో ఉన్న అమ్రాబాద్, కవ్వాల్– రెండు అభయారణ్యాల నిర్వహణకు ప్రశంసలు లభించాయి. అవిభక్త అదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులులు అంతరించిన పరిస్థితి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు పులుల గాండ్రింపులు వినిపిస్తున్నాయి, పులి కూనలు గంతులేస్తున్నాయి. అమ్రాబాద్ అభయారణ్యంలోనూ పులుల సంతతి పెరిగిపోతున్నది. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ప్రకారం– జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలె. అంతరిస్తున్న జీవులను, అడవులను సంరక్షించుకోవాలె. ఐక్యరాజ్య సమితి సంక్షేమ సమాజం, నివాసయోగ్యమైన భూగోళం కోసం నిర్దేశిస్తున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వ పరిపాలన ఉండటం గమనార్హం. ఈ లక్ష్యాలను విడిగా సాధించడం సాధ్యం కాదు. పారిశ్రామికాభివృద్ధి సాధించే క్రమంలో సహజ వనరులపై ఒత్తిడి పడటం సాధారణం. ఈ క్రమంలో రెండింటి మధ్య సమతుల్యతను ఎంతో బాధ్యతగా, జాగరూకతతో సాధించాలె. అన్ని లక్ష్యాలకు అనుగుణమైన ఉత్తమ పరిపాలనా వ్యూహంతోనే సాధ్యం. పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, విద్య, స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, స్త్రీ సమానత్వం, పారిశ్రామిక నూతనావిష్కరణలు, మౌలికవసతులు మొదలైన సామాజిక, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనవైపుగా తెలంగాణ సమాజం ముందడుగు వేస్తున్నది.

జనగళం

అవగాహన కల్పించాలె

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంత గొప్పదో శరీరంలోని అవయవ దానం అంతకన్నా గొప్పది. ఎంతో మంది తమకు అవసరమైన అవయవాలు అందుబాటులో లేక అకాల మరణం చెందుతున్న దుస్థితి ఉన్నది. ప్రజల్లో చైతనం ఉంటే ఇలాంటి సమస్యను అధిగమించటం సులభమే. అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటం ద్వారా ఎంతో మందికి పునర్జీవితం కల్పించవచ్చు. వాస్తవానికి అవయవ దానం చేయాలంటే బతికి ఉండగానే చేయాల్సిన పనిలేదు. ఏదైనా ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కొంతమంది చనిపోతూ ఉంటారు. ఇలాంటివారి అవయవాలు ఆరోగ్యంగా, సజీవంగా ఉండి అవయవాల కొరతతో ఏండ్లకేండ్లుగా బాధపడుతున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతాయి. బ్రెయిన్‌డెడ్ అయినవారి అవయవాలు మరికొందరికి జీవం పోస్తాయి. సాధారణ మరణం చెందినవారి అవయవాలు కూడా ఒక్కో సందర్భంలో ఉపయోగపడుతాయనే విషయం కొందరికి తెలియక అవయవ దానం చేసేందుకు వెనుకడుగు వేస్తారు. ఇదిలా ఉంటే కిడ్నీలు ఫెయిల్ అయి డయాబెటీస్‌తో జీవిస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి కిడ్నీ బాధితులకు అవసరమైన కిడ్నీలు అందుబాటులో ఉండకపోవడంతో ఏండ్లకేండ్లుగా డయాలిసిస్‌పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. దీంతోపాటు ఒక్కో సందర్భంలో కనీసం కుటుంబ సభ్యులు కూడా ఒక కిడ్నీ ఇచ్చేందుకు ముందుకురాకపోవటం శోచనీయం. ఇదిలా ఉంటే శరీరదానంపై కూడా ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం బాధాకరం. మరణానంతర సంప్రదాయాల పేరుతో కొందరు శరీరదానానికి వెనుకడుగు వేస్తారు. శరీరదానం వైద్య విద్యార్థులు పాఠాలు నేర్చుకునేందుకు ఉపయోగపడుతుంది. మూఢనమ్మకాలతో అవయవ, శరీరదానాల వెనుకడుగు వేయకుండా ఉంటే మరెందరికో జీవనం ఇచ్చిన వారమవుతామన్న ఆలోచన గొప్పది. ఒకరు చనిపోతూ మరి కొందరికి ప్రాణదానం చేయటం ఎంతో ఉదాత్తమైనది.

కాబట్టి శరీర, అవయవ దానాలపై అవగాహన పెంచుకోవాలె. ప్రభుత్వాలు కూడా దీనికోసం ప్రచార, ప్రసార మాధ్యమాలను వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గ్రామాల నుంచి పట్టణాల దాకా విరివిగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలి. దీంట్లో సామాజిక కార్యకర్తలు ముందుండాలి. ఒక జీవితం ముగిసినా మరికొన్ని జీవితాలను నిలుపడం ద్వారా పునర్జీవితం పొందటం అనుసరణీయం,ఆదర్శం.

- నర్మాల కృష్ణతేజ, లక్ష్మీనగర్, కరీంనగర్

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7.8.9. కృష్ణాపురం. రోడ్‌నంబర్.10. బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

ఉన్నావ్

మోనోబిన గుప్త

పతన రాజకీయాలకు ప్రతీక

2017లో అప్పటికి మైనర్ బాలికగా ఉన్న బాధితురాలిపై లైంగిక దాడి చేసిన కుల్‌దీప్‌సింగ్ సెంగర్ ఏడాదికాలంగా జైలులో ఉన్నాడు. అయినా అతన్ని ఆరోపణలు వచ్చిన వెంటనే బీజేపీ వారు అతన్ని పార్టీ నుంచి బహిష్కరించలేదు. కనీసం సస్పెండ్ కూడా చేయలేదు. నేరం జరిగి ఏడాది గడిచి, కుట్రపూరితంగా యాక్సిడెంట్ రూపంలో బాధితులను, సాక్షులను హత్యచేయటానికి ప్రయత్నించిన తర్వాత అతన్ని బహిష్కరిస్తున్నట్లు బీజేపీ ఈ మధ్యనే ప్రకటించటం గమనార్హం.

ఉన్నావ్ ఉదంతం నేరమయ రాజకీయాలు ఎంత భయంకరంగా ఉంటాయో చెబుతున్నది. అధికారబలంతో నేతలు ఎంతటి దుర్మార్గాలకు తెగబడుతారో చూపుతున్నది. మొత్తంగా చూస్తే ఇవ్వాళ దేశంలో రాజకీయాలు ఎంత పతనావస్థకు చేరుకున్నాయో చాటుతున్నది. అలాగే బాధితురాలిని, ప్రత్యక్ష సాక్షులను హత్యచేసి కేసు నుంచి తప్పించుకోవటం కోసం బీజేపీ ఎమ్మెల్యే చేసిన దుర్మార్గం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అవుతున్నది.

ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీకి చెందిన ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ తనపై లైంగికదాడి చేశాడని పదిహేడేండ్ల అమ్మాయి తనకు రక్షణ కల్పించాలని, దోషులను శిక్షించాలని పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగింది. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఫిర్యాదు స్వీకరించటానికి కూడా పోలీసులు నిరాకరించారు. 2017లో జరిగి న ఈ ఘటనపై తనకు న్యాయం కావాలని బాధితురాలు అలుపెరుగని పోరాటం చేసింది. ఈ క్రమంలోనే తనకు తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నివాసం ఎదుట ఆత్మహత్యాయత్నం చేసింది. మరుసటిరోజే బాధితురాలి తండ్రిపై ఎమ్మెల్యే అనుయాయులు దాడిచేసి తీవ్రంగా కొట్టడంతో అతను పోలీస్‌కస్టడీలోనే చనిపోయాడు. ఈ రెండు ఘటనల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రజాందోళనలు చెలరేగటంతో సీఎం ఆదిత్యనాథ్ కేసులను సీబీఐకి బదిలీ చేశాడు. దీంతో కదిలిన యంత్రాంగం ఫిర్యాదును స్వీకరించి లైంగికదాడి ఆరోపణలతో ఎమ్మెల్యే సెంగర్‌ను అరెస్టు చేశారు. ఎమ్మెల్యేపై మైనర్ బాలికపై లైంగికదాడి చేసిన కేసుతో పాటు, బాధితురాలి తండ్రిపై తప్పుడు కేసు పెట్టినందుకు ఓ కేసు, బాధితురాలి తండ్రిపై హత్యాయత్నం కేసు మూడు కేసులు పెట్టారు. దీంతో లైంగిక దాడి బాధితురాలుకు మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. ఎమ్మెల్యే అనుచరులు, బంధువులు ఫిర్యాదుదారైన బాలిక కుటుంబాన్ని ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని బెదిరింపులకు దిగారు. కేసును వెనక్కితీసుకోకపోతే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు తనకు ప్రాణాపాయం ఉన్నదని, రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసింది. ఈ నేపథ్యంలోనే.. బాధితురాలు, తన తరపున వాదిస్తున్న లాయరుతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన లారి ఒకటి ఢీ కొట్టింది. ఈ కారు యాక్సిడెంట్‌లో బాధితురాలి బంధువులు, ప్రత్యక్ష సాక్షులైన ఇద్దరు మహిళలు అక్కడికక్కడే చనిపోయారు. లాయరు, బాధితురాలు తీవ్రగాయాలతో దవాఖానలో మృత్యువుతో పోరాడుతున్నారు.

యాక్సిడెంట్ జరిగిన తీరు, లారికి ఉన్న నెంబర్ ప్లేట్ కనిపించకుండా నల్లటి రంగు పూసి ఉండటం, రాంగ్‌రూట్‌లో వచ్చి కావాలని కారును గుద్దినట్లుగా స్పష్టంగా కనిపిస్తుండటంతో ప్రమాదం కూడా ఎమ్మెల్యేనే కుట్రపూరితంగా చేసిన యాక్సిడెంట్‌గా అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలు, పోకడలు మరింత వికృతంగా తయారయ్యాయి. సమస్త ప్రభుత్వం అంతా సెంగర్‌కు మద్దతుగా ఉన్నది, మీరేం చేయలేరని బాధితురాలి కుటుంబాన్ని బెదిరిస్తున్నారు. నరేంద్ర మోదీ, ఆదిత్యానాథ్ కూడా ఎమ్మెల్యే సెంగర్‌ను రక్షించటానికే ఉన్నారని కూడా ఎమ్మెల్యే అనుచరులు చెప్పుకుంటున్నారు. జరుగుతున్న పరిస్థితులను చూస్తే ఎమ్మెల్యే అనుయాయులు చెబుతున్నది నిజమేనని అనిపించకమానదు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు సింగర్ పట్ల అనుసరిస్తున్న వైఖరి అతన్ని రక్షించే విధంగానే ఉండటం విస్మయం కలిగిస్తున్నది. అవినీతిరహిత, స్వేచ్ఛ రాజకీయాలను నెలకొల్పుతామని బీజేపీ నేతలు అంటుంటారు. అవినీతి అంటే ధనరూపంలో చేసే లంచాల అక్రమాలు మాత్రమే కాదు. రాజకీయాలను అడ్డుపెట్టుకొని అధికారాన్ని దుర్వినియోగం చేయటం కూడా అతిపెద్ద అవినీతి అని బీజేపీ నేతలకు తెలియకపోవటం విషాదం. విలువలతో కూడిన రాజకీయాలను పాదుకొల్పుతామని చెప్పిన బీజేపీ పెద్దలు, సెంగర్‌ను వెనుకేసుకురావటం విడ్డూరంగా ఉన్నది.

లేదని ముఖ్యమంత్రి ఇంటి ఎదుటనే ఆత్మహత్యాయత్నం చేసింది. మరుసటి రోజు బాధితురాలి తండ్రి పోలీస్ లాకప్‌లో తీవ్ర గాయాలతో చనిపోయాడు. అతన్ని గాయపర్చిన కేసులో ఎమ్మెల్యే సోదరుడు అతుల్‌సింగ్ సెంగర్‌ను అరెస్టు చేశారు.

ఇంత జరిగినా ఉన్నావ్‌లో లైంగికదాడి నిందితుడు ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ అత్యంత ప్రభావితమైన వ్యక్తిగానే చెలామణి అవుతున్నాడు. అతని మనుషులు బాధితులను బెదిరిస్తూ బాహాటంగా తిరుగుతున్నారు. పోలీసులు కూడా బాధితులను పిలిచి కేసు విషయంలో రాజీ చేసుకోవాలని చెబుతున్నారు. లేనట్లయితే అందరినీ అంతమొందిస్తామని ఎమ్మెల్యే అనుయాయులు బెదిరింపులకు దిగుతున్నారని బాధితురాలి చిన్నాన్న వాపోతున్నాడు. అయినా ఎమ్మెల్యే అనుచరులపై ఎలాంటి చర్యలు ఉండటం లేదు. పోలీసులు, చట్టాలు అధికారబలం ముందు ఏమీ చేయలేకపోతున్నాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే ఠాకూర్ సామాజి

ఇంతజరిగినా ఉన్నావ్‌లో లైంగికదాడి నిందితుడు ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ అత్యంత ప్రభావితమైన వ్యక్తిగానే చెలామణి అవుతున్నాడు. అతని మనుషులు బాధితులను బెదిరిస్తూ బాహాటంగా తిరుగుతున్నారు. పోలీసులు కూడా బాధితులను పిలిచి కేసు విషయంలో రాజీ చేసుకోవాలని చెబుతున్నారు. లేనట్లయితే అందరినీ అంతమొందిస్తామని ఎమ్మెల్యే అనుయాయులు బెదిరింపులకు దిగుతున్నారని బాధితురాలి చిన్నాన్న వాపోతున్నాడు. అయినా ఎమ్మెల్యే అనుచరులపై ఎలాంటి చర్యలు ఉండటం లేదు.

2017లో అప్పటికి మైనర్ బాలికగా ఉన్న బాధితురాలిపై లైంగిక దాడి చేసిన కుల్‌దీప్‌సింగ్ సెంగర్ ఏడాదికాలంగా జైలులో ఉన్నాడు. అయినా అతన్ని ఆరోపణలు వచ్చిన వెంటనే బీజేపీ వారు అతన్ని పార్టీ నుంచి బహిష్కరించలేదు. కనీసం సస్పెండ్ కూడా చేయలేదు. నేరం జరిగి ఏడాది గడిచి, కుట్రపూరితంగా యాక్సిడెంట్ రూపంలో బాధితులను, సాక్షులను హత్యచేయటానికి ప్రయత్నించిన తర్వాత అతన్ని బహిష్కరిస్తున్న ట్లు బీజేపీ ఈ మధ్యనే ప్రకటించటం గమనార్హం. ఇంత జరిగినా ఎమ్మెల్యేపై మైనర్ బాలికపై లైంగికదాడి చేసిన కారణంగా పెట్టే కఠినమైన 'పోస్కో' అతనిపై పెట్టలేదు. మైనర్ బాలికలపై లైంగికదాడులు పెరిగిపోతున్నాయని, కఠినచట్టాలు తేవాలని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఈ ఎమ్మె ల్యే విషయంలో మాత్రం లైంగికదాడికి మరణశిక్ష విధించే పోస్కో చట్టం ప్రయోగించలేదు. చట్టాల్లో సవరణలు తెచ్చి మాత్రం ఏం లాభం. సాధారణ పౌరుల విషయంలో పోస్కో పెడుతున్న ప్రభుత్వం తమ పార్టీ నేత విషయంలో మరోలా ప్రవర్తిస్తున్నది.

ఇక ఈ మధ్య లారితో యాక్సిడెంట్ రూపంలో బాధితురాలిని, సాక్షులను హత్య చేయటానికి చేసిన ప్రయత్నం మరింత వికృతమైనది. నిజానికి 2017లో జరిగిన ఈ లైంగికదాడి కేసు మొదటినుంచీ అనేక మలుపులు తిరుగుతున్నది. బాధితురాలు తన గోడు ఎవరూ పట్టించుకోవటం కవర్గానికి చెందిన వ్యక్తి. అతనిపై కఠినంగా వ్యవహరిస్తే ఠాకూర్ల ఓటు బ్యాంకు దెబ్బతింటుందన్న భయం బీజేపీకి పట్టుకున్నది. బీజేపీలో చేరకముందు కుల్‌దీప్‌సింగ్ సెంగర్ బీఎస్పీలో ఉన్నాడు. ఆ తర్వాత ఎస్పీలో చేరాడు. తనకున్న ధన, కండ బలంతో ఉన్నావ్ ప్రాంతాన్ని మొత్తంగా ప్రభావితం చేయగల శక్తి ఉన్న సెంగర్‌ను ఏ చట్టం, ఏ పార్టీ కూడా కట్టడి చేయటానికి జంకుతున్న స్థితి ఉన్నది.

నిజానికి మైనర్లపై లైంగికదాడి కేసుల విషయంలో రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేసి దోషులను శిక్షించాలి. కానీ ఉన్నావ్ ఘటన జరిగి రెండేండ్లు కావస్తున్నది. ఇంకా విచారణ కొనసాగుతున్నది. మరోవైపు నిందితుల ఆగడాలు మితిమీరి సాక్షులను, బాధితులను అంతం చేసే దిశగా సాగుతున్నాయి.

మరికొన్ని రోజుల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనేందుకు సన్నద్ధమవుతున్నాం. మువ్వన్నెల జెండాను సగర్వంగా రెపరెపలాడించేందుకు ఉత్సాహపడుతున్నాం. కానీ సామాన్యులకు చట్టాల పరిధిలో రక్షణ కరువైన దుస్థితి నెలకొన్నది. మనం దేన్ని చూసి గర్వపడుదాం. పతనమైన రాజకీయ విలువల నేపథ్యంలో ప్రజలకు భద్రత కరువైన స్థితిని ఎవరికి చెప్పుకుందాం.

('బి వైర్' సౌజన్యంతో..)

పోలీసు వ్యవస్థలోనూ మనమే భేష్

తెలంగాణం

కోలేటి దామోదర్

రాష్ట్రాభివృద్ధి సక్రమంగా జరుగాలంటే పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలని కేసీఆర్ ఎంతో దూరదృష్టితో చూశారు. అందుకే సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తమ మొదటి అధికారిక సమావేశాన్ని రాష్ట్ర డీజీపీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థకు కూకటివేళ్ల నుంచి జవజీవాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఉన్నదని భావించి, తుప్పు పట్టిపోయిన తుపాకులు, పాతబడిపోయిన జీపుల స్థానంలో ఆధునిక ఆయుధాలను, వాహనాలను సమకూర్చాలని నిర్ణయించారు. ఇందుకోసం పోలీస్ శాఖకు వెంటనే రూ. 575.00 కోట్లు మంజూరు చేశారు. పోలీస్‌స్టేషన్ల నిర్వహణకు ఒక్కొక్క పోలీస్ స్టేషన్‌కు నెలకు 75 వేల రూపాయలు ఖర్చుల కింద ఇస్తున్నారు. ఈ విధానం దేశంలో మరే రాష్ట్రంలోనూ లేదు. మహిళల రక్షణను దృష్టి లో ఉంచుకొని 'షీ టీమ్స్'ను ఏర్పాటు చేయడమైంది. తెలంగాణలో మాదిరి మరే రాష్ట్రంలోనూ శాంతిభద్రతలు ఇంత మెరుగుగా లేని విషయాన్ని మనం గ్రహించాలి.

పోలీస్ కానిస్టేబుళ్ల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. వారిలో పని ఒత్తిడిని తగ్గించేందుకు 25 వేల మంది కొత్త కానిస్టేబుళ్లను నియమించారు. ట్రాఫిక్ పోలీసులకు పొల్యూషన్ అలవెన్స్ కింద వేతనంపై 30 శాతం అధికంగా మంజూరు చేస్తున్నారు. పోలీస్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులకు 30 శాతం అదనపు జీతం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే. సెలవుల్లేకుండా నిర్విరామంగా పనిచేస్తున్న పోలీసులకు వారానికి ఒకరోజు సెలవు మంజూరు చేశారు. రాష్ట్రంలో 19,638 మంది హోంగార్డులు పనిచేస్తున్నారు. వీరు చాలా కాలంగా చాలీచాలని జీతాలతో, నిరాశా నిస్పృహల మధ్య తమ బతుకు లీడుస్తున్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.9 వేలు ఉన్న హోంగార్డుల వేతనాలను రూ.23 వేలకు పెంచారు. మరణించిన హోంగార్డు కుటుంబానికి సోషల్ సెక్యూరిటీ పథకం కింద 5 లక్షల రూపాయలు అందజేస్తున్నారు.

రాష్ట్రమంతటా పోలీస్‌స్టేషన్లు, ఇతర పోలీస్ భవనాలు నిజాంకాలంలో నిర్మించినవే ఎక్కువగా ఉన్నాయి. అవి ఇప్పటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి ఏ మాత్రం అనుకూలంగా లేవు సరికదా, చాలా భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ క్రమంలో పంజాగుట్ట, గచ్చిబౌలి, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ల లాంటి కొన్ని ఠాణాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించారు. పోలీసు వ్యవస్థ పటిష్ఠతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం అవసరమని భావించిన సీఎం కేసీఆర్ ఆధునిక హంగులతో పోలీస్ భవనాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్‌కు అవసరమైన నిధులు కూడా మంజూరు చేసింది.

రాష్ట్ర విభజనానంతరం 2015 ఆగస్టు 11న తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నేను 2017 ఏప్రిల్ 8న బాధ్యతలు చేపట్టిన వెంటనే పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ పనితీరును సమీక్షించాను. కార్పొరేషన్ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సహకారంతో పోలీస్‌శాఖలో భవన నిర్మాణ కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టాం. 2015 ఆగస్టు 11వ తేదీ నుంచి మొత్తంగా రూ.524.19 కోట్ల కు నిర్మాణ పథకాలను తయారుచేశాం. గత రెండేండ్లుగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ అభివృద్ధి పథకాలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ రోడ్ నెం.12లో అత్యాధునిక హంగులతో రూ.400 కోట్ల వ్యయంతో ట్విన్ టవర్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం జరుగుతున్నది. 20 అంతస్తుల ఈ

దశలవారీగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు
- వీటీడీఏ వైస్‌చైర్మన్‌తో కలిసి పనుల పరిశీలన

వేములవాడ, నమస్తేతెలంగాణ: వేములవాడ క్షేత్రంలో దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. గురువారం వీటీడీఏ వైస్‌చైర్మన్ ముద్దసాని పురుషోత్తంరెడ్డి, అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. మరో వందేండ్ల వరకు భక్తులకు ఇబ్బందుల్లేకుండా సీఎం కేసీఆర్ ఆలోచనతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. బస్టాండ్ కోసం స్థల సేకరణ చేపడుతామన్నారు.

వేములవాడలోని గుడిచెరువు వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, వీటీడీఏ వైస్‌చైర్మన్ పురుషోత్తంరెడ్డి

మధ్యమానేరులోకి గోదావరి జలాలు రాబోతున్నాయని, గుడిచెరువులోకి 15 రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తరలిస్తామన్నారు.

నేటినుంచి శ్రావణమాస ఉత్సవాలు

వేములవాడ కల్చరల్ : నేటి నుంచి రాజన్న ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఈవో కృష్ణవేణి తెలిపారు. 5, 12, 19, 26 తేదీల్లోని సోమవారాల్లో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం 6.30కు ఆలయ అద్దాల మండపంలో మహాలింగార్చన ఉంటుందన్నారు. 2, 9, 16, 23, 30వ తేదీల్లో శుక్రవారాల్లో అమ్మవారికి చతుషష్ట్యోపచారపూజలతో విశేషపూజలు నిర్వహిస్తామని తెలిపారు.

కాగితపురి కళకళ

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ : కాగజ్‌నగర్‌లోని సిర్పూరు పేపరు పరిశ్రమ పూర్వపు కాంతులు వెదజల్లుతున్నది. సమైక్యపాలకుల నిర్లక్ష్యంతో మూతదశకు చేరుకొన్న ఈ పరిశ్రమ సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషితో తెరుచుకొని నేటితో ఏడాది పూర్తికానున్నది. 2018 సెప్టెంబర్ 2న అప్పటి మంత్రి కేటీఆర్ మిల్లును ప్రారంభించి, వేలాది మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారు. రోజుకు 25 నుంచి 30 టన్నుల వరకు కాగితం ఉత్పత్తి చేస్తున్న ఈ పరిశ్రమలో రాబోయే రోజుల్లో రోజుకు 300 టన్నుల వరకు ఉత్పత్తి చేసే లక్ష్యంతో యాజమాన్యం వేగంగా చర్యలు చేపడుతోంది.

భద్రాద్రి జిల్లాలో భారీ వర్షం

మహబూబాబాద్, వరంగల్ రూరల్‌లోనూ..

గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండలో ఓ మోస్తరు వాన
ముల్కలపల్లిలో 9.1 సెం.మీ. వర్షపాతం నమోదు
చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు
రాష్ట్రంలో రాగల మూడ్రోజులు ఓ మోస్తరు వర్షాలు
హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కురిసిన వర్షానికి జలమయమైన ప్రధాన రోడ్డు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గురువారం దాదాపు 17 జిల్లాల్లో వర్షం పడింది. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాల్లో భారీగా, గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్ అర్బన్ జిల్లాల్లో ఓ మోస్తరు వాన పడింది. మహబూబ్‌నగర్, నారాయణపేట, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల తదితర జిల్లాల్లో జల్లులు పడ్డాయి. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లిలో 9.1 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వర్షాలు పడుతుండటంతో రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు. రుతుపవనాలు చురుకుగా కదులుతున్నందున రాగల మూడ్రోజులు రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

వరంగల్‌రూరల్ జిల్లాలో భారీ వర్షం

వరంగల్ రూరల్ జిల్లా పరకాల డివిజన్‌లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరింది. సుమారు రాత్రి 9.30గంటలకు ప్రారంభమైన చిరు వర్షం కాస్త పెద్దదిగా మారింది. పరకాల, శాయంపేట, నడికూడ, గీసుకొండ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పరకాల మండలంలో 38.8మి.మీ., నడికూడలో 33.3 మి.మీ., శాయంపేటలో 19.3మి.మీ., గీసుకొండలో 16 మి.మీ.వర్షపాతం నమోదైంది. నెక్కొండలో మూడు గంటలపాటు కుండపోతగా కురిసింది. 51.1మి.మీ వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఖమ్మం నగరంలో గురువారం ఓ మోస్తరు వర్షం కురవడంతో పలు ప్రధాన ప్రాంతాలతోపాటు, శివారు కాలనీలు జలమయమయ్యాయి. ముదిగొండ, వేంసూరు, కల్లూరు, ఏన్కూర్, వైరా, కామెపల్లి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లిలోనూ ఓ మోస్తరు వర్షం పడటంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు.

కౌటాలలో కూలిన ఇంటి గోడ..

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వారం రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న ముసురు.. బుధవారం రాత్రి నుంచి తగ్గుముఖం పట్టినప్పటికీ తిరిగి గురువారం సాయంత్రం సుమారు గంటపాటు పడింది. కౌటాల, జైనూర్, సర్పూర్-యు, తిర్యాణి, రెబ్బెన, ఆసిఫాబాద్, కెరమెరి, వాంకిడి, కాగజ్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. కాగా కౌటాల మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాకు చెందిన శంకర్ ఇంటి గోడ కూలింది. కరీంనగర్ జిల్లాలోని వీణవంక, జమ్మికుంట, మానకొండూర్, సైదాపూర్, చిగురుమామిడి, తిమ్మాపూర్ తదితర మండలాల్లో చిరుజల్లులు కురిశాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటతోపాటు పలు గ్రామాల్లో సాయం త్రం తేలికపాటి వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లాలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు పలుమార్లు తేలికపాటి వర్షం కురిసింది. నిజామాబాద్ నగరంతోపాటు డిచ్‌పల్లి, ఇందల్వాయి, మెండోరా మండలాల్లో వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. నల్లగొండ జిల్లా లో గురువారం జల్లులు మొదలై ఓ మోస్తరు వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లాలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. మర్పల్లి, మోమిన్‌పేట, నవాబుపేట, వికారాబాద్, పూడూరు, పరిగి, కులకచర్ల, దోమ, బొంరాస్‌పేట, ధారూర్, కోట్‌పల్లి, బంట్వారం, పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్, యాలాల, కొడంగల్, దౌల్తాబాద్ తదితర ప్రాంతాల్లో గురువారం వర్షం కురిసింది.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ముసురు నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంతోపాటు రాజాపూర్ మండలంలోని పలుచోట్ల ఓ మోస్తరు వర్షం పడింది. నారాయణపేట జిల్లాలో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కురిసింది. వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాల్లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది.

నమోదైన వర్షపాతం వివరాలు ఇలా..

గురువారం పలు జిల్లాల్లో భారీ వర్షం కురవగా నమోదైన వర్షపాతం వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లిలో 9.1 సెం.మీ., భద్రాచలంలో 7.4 సెం.మీ., మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో 7.0 సెం.మీ., ఖమ్మం జిల్లా సదాశివునిపాలెంలో 5.8 సెం.మీ., వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండలో 5.8 సెం.మీ., నారాయణపేట జిల్లా బిజ్వార్‌లో 5.7 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లిలో 4.9 సెం.మీ., వనపర్తి జిల్లా ఘన్‌పూర్‌లో 4.7 సెం.మీ., ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో 4.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో వర్షానికి కూలిన ఇంటి గోడ

హైదరాబాద్ అఫ్జల్‌గంజ్‌లోని పండ్ల మార్కెట్ వద్ద నిలిచిన వరద నీరు

రెండునెలలు వానలే వానలు

- ఆగస్టులో 99 శాతం వర్షాలు
- సెప్టెంబర్‌లోనూ మంచి వానలు
- మరో రెండ్రోజుల్లో అల్పపీడనం!

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: రాష్ట్రంలో రెండు నెలలు విస్తారంగా వానలు కురవనున్నాయి. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గత 50 ఏండ్ల సరాసరి లెక్కల ప్రకారం ఆగస్టులో తెలంగాణలో 220మి.మీ. వర్షపాతం, సెప్టెంబర్‌లో 161 మి.మీ. వర్షపాతం నమోదువుతున్నదని పేర్కొన్నది. ఈ లెక్కన ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో వానలు ఆశాజనకంగా ఉంటాయని తెలిపింది. ఈ నెలలో 99శాతం వర్షపాతం నమోదుకావొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వైకే రెడ్డి వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని తెలిపారు. ఈశాన్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో మరో రెండ్రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని, ఈ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి మూడ్రోజులపాటు చాలా ప్రాంతాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురువొచ్చని చెప్పారు.

గ్రేటర్ హైదరాబాద్‌లోనూ..

నమస్తే తెలంగాణ-హైదరాబాద్ సిటీబ్యూరో: గ్రేటర్ హైదరాబాద్‌లో గురువారం ఓ మోస్తరు వర్షం పడింది. పలుచోట్ల రోడ్లు జలమయమయ్యాయి. నగరం మొత్తం ఆకాశం మేఘావృతమై ఉన్నది. అఫ్జల్‌గంజ్, ఉస్మానియా దవాఖాన, అబిడ్స్, నాంపల్లి, మాసబ్‌ట్యాంక్, సోమాజిగూడ, అమీర్‌పేట, రామంతాపూర్, ముషీరాబాద్, కార్వాన్, రాజేంద్రనగర్, పాతబస్తీ, ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి, నాగోల్, హయత్‌నగర్, మహేశ్వరం, సరూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 1.1 సెం.మీటర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రుతుపవనాలు చురుకుగా కదులుతున్న దృష్ట్యా మరో రెండు రోజులపాటు గ్రేటర్‌లో వానలు విస్తారంగా కురిసే అవకాశమున్నట్టు తెలిపారు.

మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం, తదితరులు

అభివృద్ధిలో భాగస్వాముల్ని చేస్తాం

- జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తాం
- సర్పంచులకు ఇబ్బంది లేకుండా భగీరథతో తాగునీరు
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : అభివృద్ధిలో అందర్నీ భాగస్వాముల్ని చేస్తూ ముందుకువెళ్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జెడ్పీ సమావేశ మందిరంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్ మాట్లాడుతూ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీల సూచనలు, సలహాల మేరకు గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తొలుత జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణా తరగతులను, గ్రంథాలయంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణలత పాల్గొన్నారు.

మహిళలతో ఉమ్మడి వ్యవసాయం

- రాష్ట్రంలో గ్రామాలవారీగా మహిళా సంఘాలను ఎంపికచేయాలి
- గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలి
- సెర్ప్ సమీక్షలో అధికారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

వ్యవసాయరంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నందున వారితోనే ఉమ్మడి వ్యవసాయం నిర్వహించాలని, ఇందుకు ప్రణాళికలు రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. గ్రామాలవారీగా మహిళాసంఘాలను ఎంపికచేయాలని సూచించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన (సెర్ప్) కార్యక్రమాలు, ప్రగతిపై సచివాలయంలో మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర 85 శాతం పెరిగిందని, ప్రతిపనిలో భాగస్వాములవుతున్నారని మంత్రి అన్నారు. ఉమ్మడి వ్యవసాయంతోపాటు కూరగాయల ఉత్పత్తులు, మాంసం విక్రయాల వంటివి మహిళా సంఘాలు నిర్వహించేలా చేయాలని, సేంద్రియ సాగును కూడా వారితోనే పెంచాలని సూచించారు. ఈ ఏడాది 1,680 గ్రామాల్లో న్యూట్రీ విలేజ్ కార్యక్రమం ప్రారంభించినట్టు మంత్రి ప్రకటించారు. గ్రామాల్లో అన్ని అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. ప్రజల అవసరాలను స్థానికంగానే తీర్చేలా గ్రామాలు పరిపుష్టం కావాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు కొత్త కార్యక్రమాలను అమలుచేస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. కారం, పసుపు వంటి వ్యవసాయరంగ ఉత్పత్తులను ఎగుమతి చేసే కార్యక్రమాలను మహిళాసంఘాలతో ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని మహిళాగ్రూపులు ఆయారంగాల్లో కచ్చితంగా క్రియాశీలకంగా ఉండాలని, ఇప్పటివరకు క్రియాశీలకంగాలేని గ్రూపుల వివరాలను జిల్లాలు, మండలాలవారీగా సేకరించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, సెర్ప్ సీఈవో పౌసుమిబసు, స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్‌రెడ్డి, సెర్ప్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్త్రీ నిధితో ప్రతి మహిళకు రుణం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు.

సచివాలయంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. చిత్రంలో పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, సెర్ప్ సీఈవో పౌసుమిబసు, స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్‌రెడ్డి

ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడమే స్త్రీ నిధి ఉద్దేశమని, స్త్రీ నిధి నుంచి ఒక్కో సభ్యురాలు రూ.3 లక్షల వరకు రుణం పొందవచ్చని చెప్పారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి సొంతకాళ్లపై నిలబడేలా చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, స్త్రీ నిధి 2018-19 వార్షిక నివేదికను విడుదల చేసి, లోన్ సురక్షా పథకం విస్తరణ సేవలను మంత్రి ప్రారంభించారు. స్త్రీ నిధి సంఘసభ్యుల కరదీపిక, వార్షిక రుణ ప్రగతి, లక్ష్యాల నివేదికను విడుదలచేశారు. స్త్రీ నిధి నుంచి సభ్యులు తీసుకున్న మొత్తానికి సమానంగా లోన్ సురక్షా కింద బీమా వర్తింపు ఉంటుందన్నారు. ఏదైనా కారణంతో రుణం పొందిన సభ్యురాలు చనిపోతే బాకీ మొత్తాన్ని బీమా నిధి నుంచి చెల్లిస్తామనీ, మిగతా డబ్బులను కుటుంబసభ్యులకు ఇస్తామని వెల్లడించారు. సభ్యురాలి అంత్యక్రియలకు గరిష్ఠంగా రూ.5 వేలు అందిస్తామన్నారు. ఇది గురువారం నుంచి మొదలవుతుందన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్, సెర్ప్ సీఈవో పౌసుమిబసు, స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

4న ఎల్లంపల్లి వద్ద

జల జాతర

మంచిర్యాల రూరల్ : కాళేశ్వరం నీళ్లు ఎల్లంపల్లికి చేరిన సందర్భంగా ఈ నెల 4న ప్రాజెక్టు వద్ద 'జల జాతర' నిర్వహించనున్నట్టు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తెలిపారు. గురువారం సాయంత్రం మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును నాయకులతో కలిసి సందర్శించారు. జల జాతరకు మంత్రులు, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఎమ్మెల్యే తెలిపారు.

కల్వకుర్తి డిప్యూటీ జైలర్‌పై

సస్పెన్షన్ వేటు

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సబ్‌జైల్‌లో డిప్యూటీ జైలర్‌గా పనిచేస్తున్న ఎస్ సుధాకర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేస్తూ జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ గురువారం ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, కింది స్థాయి ఉద్యోగి పట్ల అమర్యాదగా ప్రవర్తించడంతో పాటు ఇసుక ట్రాక్టర్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదులతో సుధాకర్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సఖి కేంద్రం అండగా ఉంటుందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ కాలనీలో రూ.48 లక్షలతో నిర్మించనున్న సఖి కేంద్ర భవన నిర్మాణానికి మంత్రి గురువారం భూమి పూజ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ వద్ద ఉన్న బాల రక్ష భవన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. - నిర్మల్ అర్బన్,నమస్తే తెలంగాణ

మిడ్‌మానేరు నిర్వాసితులకు న్యాయం

- టీఆర్ఎస్ హయాంలోనే వందశాతం లబ్ధి
- ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు
- టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గూడురు ప్రవీణ్

సిరిసిల్లలో మాట్లాడుతున్న గూడురు ప్రవీణ్. చిత్రంలో తోట ఆగయ్య తదితరులు

సిరిసిల్ల, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్‌తోనే మిడ్‌మానేరు నిర్వాసితులకు వందశాతం న్యాయం జరిగిందనీ, ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలని టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గూడూరు ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం సిరిసిల్లలో మీడియాతో మాట్లాడారు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మిడ్‌మానేర్ నిర్మాణానికి భూమి పూజ చేయగా, పనులు నత్తనడకలా నడిచాయన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే యుద్ధప్రాతిపదికన మిడ్‌మానేర్‌ను 2015లో పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను జీర్ణించుకోలేకనే ప్రజలను, నిర్వాసితులను రెచ్చగొట్టేలా భూసేకరణ సమస్యను తెరపైకి తెచ్చి ప్రతిపక్షాలు ఆందోళనలకు ఆజ్యం పోస్తున్నాయన్నారు. కాంగ్రెస్ కారణంగానే గతంలో ప్రాజెక్టు నిర్వాసితులు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 15,256 ఎకరాల భూసేకరణ చేసి 10,683 కుటుంబాలను గుర్తించి 10,031 కుటుంబాలకు రూ.196 కోట్లను ప్రభుత్వం అందించిదన్నారు. నిర్వాసితుల్లో 18 ఏళ్లు నిండిన 1,476 మంది యువకులను గుర్తించి 1400 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున రూ.29.52 కోట్లు చెల్లించిందని గుర్తుచేశారు. 18 ఏండ్లు నిండిన యువతులకు సైతం రూ.2లక్షల పరిహారం చెల్లించడానికి రూ.40 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. టీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తోట ఆగయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

టీసీ కోసం రూ.2వేలు లంచం

- ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు

ఏసీబీకి పట్టుబడిన హెచ్ఎం లలిత

రామగిరి: పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థికి టీసీ ఇచ్చేందుకు రూ.2 వేలు లంచం తీసుకొంటూ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు ఏసీబీకి చిక్కింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటకు చెందిన సుద్దాల ఓదెలు కొడుకు రఘు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదిచదివాడు. సప్లమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఈ క్రమంలో మెమో,టీసీ కోసం ప్రధానోపాధ్యాయురాలు దండుగు లలితకు దరఖాస్తు చేసుకున్నాడు. టీసీ కోసం రూ.3500 ఇవ్వాలని హెచ్ఎం విద్యార్థిని డిమాండ్ చేశారు. దీంతో ఇంటికొచ్చి తల్లికి విషయం చెప్పాడు. తల్లితో కలిసి పాఠశాలకు వెళ్లి రూ.1500 ఇచ్చాడు. మిగతా రూ.2 వేలు ఇస్తేనే టీసీ ఇస్తానని హెచ్ఎం తేల్చిచెప్పడంతో తన తండ్రితో కలిసి ఏసీబీని ఆశ్రయించారు. పథకం ప్రకారం విద్యార్థి ఆమెకు రూ.2వేలు ఇవ్వగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపారు.

కశ్మీర్‌లో సూర్యాపేట జిల్లావాసి మృతి

మహేశ్ (ఫైల్)

అనంతగిరి : కశ్మీర్‌లోని చంద్రకోట్ వద్ద వాహనం లోయలో పడిన ఘటనలో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గోండ్రియాలకు చెందిన ఏటుకూరి మహేశ్(25)మృతి చెందాడు. సీఏ ఫైనలియర్ చదువుతున్న మహేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆడిట్ కంపెనీలో ఆర్టికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా వారంరోజుల క్రితం శ్రీనగర్ వెళ్లిన అతను అక్కడి నుంచి వ్యక్తిగత పని నిమిత్తం జూలై 28న ఢిల్లీకి వచ్చాడు. తిరిగి బుధవారం ఉదయం శ్రీనగర్ వెళ్తుండగా రాంబన్ జిల్లా చంద్రకోట్ వద్ద మహేశ్ ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడింది. ప్రమాదంలో మహేశ్‌తోపాటు మరో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఐడీ కార్డు ఆధారంగా కంపెనీ ప్రతినిధులు మహేష్ మరణ వార్తను గురువారం అతని తల్లిదండ్రులకు తెలిపారు. ఉన్నత స్థాయికి చేరుతాడనుకున్న తమ కొడుకు ప్రమాదంలో మృతి చెందితమకు తీరని శోకాన్ని మిగి ల్చాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు.

పులిని చంపిన ముగ్గురికి జైలు

చెన్నూర్, నమస్తే తెలంగాణ: మంచిర్యాల జిల్లా చెన్నూర్ అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులిని చంపిన కేసులో ముగ్గురికి ఏడాది జైలుతో పాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సాయికుమార్ తీర్పునిచ్చినట్టు చెన్నూర్ ఎఫ్‌డీఓ రాజారావు తెలిపారు. కోటపల్లి మండలం పిన్నారానికి చెందిన ఆత్రం ఎర్రయ్య, ఆత్రం లస్మయ్య, ఆత్రం రాజన్నతో పాటు ఓ బాలుడు విద్యుత్ తీగలు అమర్చి పులిని చంపారన్నారు. నిందితులకు జడ్జి శిక్ష ఖరారు చేసినట్లు ఎఫ్‌డీఓ వివరించారు.

నేడు లింగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఎదురుకాల్పుల్లో చనిపోయిన ఎన్డీ దళ నేత పూనెం లింగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం చేయనున్నారు. గురువారం ఉదయం కొత్తగూడెం దవాఖానలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించగా, రీపోస్టుమార్టం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ హైకోర్టులో లంచ్‌మోషన్‌లో పిటిషన్‌ను దాఖలు చేశారు. వాదనలు విన్న ధర్మాసనం శుక్రవారం ఉదయం ఆరులోపు సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించి ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి, సాయంత్రం 6 గంటల్లోపు కుటుంబ సభ్యులకు అప్పగించాలనీ, పోస్టుమార్టం రిపోర్టును ఆగష్టు 5 లోగా సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేయాలని ఆదేశించింది. హైకోర్టు ఆ

మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిన చిరునామాలు

ధర్మగంట
నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9
రోడ్డు నంబర్ 10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
పై అడ్రస్‌కు పోస్టుద్వారా పంపించండి.

Whatsapp No.
9346979997

dharmaganta@ntnews.com
అడ్రస్‌కు ఈ-మెయిల్ చేయండి.

స్థానిక నమస్తే తెలంగాణ కార్యాలయంలో వివరాలు అందించండి.

/NTDAILYONLINE

కనికరంలేని రెవెన్యూ

చెప్పులరిగేలా తిరిగినా పరిష్కారం కాని భూసమస్యలు

గురువారం నెల్లికుదురు తాసిల్‌లో విచారణ చేపడుతున్న తొర్రూరు ఆర్డీవో ఈశ్వరయ్య

నెల్లికుదురు తాసిల్‌లో ఆర్డీవో విచారణ

- 'భూమి లేనోళ్లకు నాలుగెకరాలు రాసేశారు' కథనానికి స్పందన
- తప్పుచేస్తే చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరిక

నెల్లికుదురు: గత నెల 26న 'భూమి లేనోళ్లకు నాలుగెకరాలు రాసేశారు' శీర్షికతో 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మదనతుర్తికి చెందిన యర్రంశెట్టి పద్మావతి, సీతారాములు పేరిట గుంట భూమి లేకున్నా రెవెన్యూ అధికారులు 692/1, 692/2 సర్వే నంబర్లలో నాలుగెకరాల భూమి ఉన్నట్టు 1-బీ ఇప్పించి పాస్‌పుస్తకాలు కూడా జారీచేశారు. దీనిపై కథనం ప్రచురితమవడంతో స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో గురువారం తొర్రూరు ఆర్డీవో ఈశ్వరయ్య నెల్లికుదురు తాసిల్ కార్యాలయంలో విచారణచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత సర్వే నంబర్‌లో మొత్తం భూమి ఎంత ఉన్నది? ఏఏ సర్వే నంబర్‌లో ఎంతెంత భూమి ఉన్నది? వారిద్దరికీ వాస్తవానికి భూమి ఉన్నదా? లేదా? తదితర అంశాలపై రికార్డులు పరిశీలించినట్టు చెప్పారు. సదరు సర్వే నంబర్‌లో సాగుదారులను, ఫిర్యాదు దారులను విచారిస్తున్నామని వివరించారు. బాధ్యులపై చర్యలు తీసుకొనేందుకు కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్టు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి తప్పుచేసేవారిపై చర్యలు తప్పవని రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు.

గురువారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం కొత్తచెల్కతండా శివారులో భూసర్వే నిర్వహించి బాధిత రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

త్వరలో పట్టాలు అందజేస్తాం

- 'లావుణి పట్టాలు లాక్కున్నారు' కథనానికి స్పందన
- పాలమూరు జిల్లా కొత్తచెల్కతండాలో రెవెన్యూ సర్వే

నవాబ్‌పేట: 'నమస్తే తెలంగాణ'లో బుధవారం 'లావుణి పట్టాలు లాక్కున్నారు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట తాసిల్దార్ రాజునాయక్ ఆదేశాల మేరకు గురువారం గిర్దావర్ గోవర్ధన్, సర్వేయర్ రవీందర్‌రెడ్డి తీగలప్‌పల్లి రెవెన్యూ పరిధిలోని కొత్తచెల్కతండా శివారులోని గిరిజన రైతులతో మాట్లాడారు. అనంతరం తండా శివారులోని సర్వే నంబర్ 135 లో గల భూమిని పరిశీలించి సర్వే చేశారు. 50 ఏండ్ల కింద ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను రద్దుచేశారని బాధిత రైతులు నర్సింగ్‌నాయక్, లాలి, లాల్య తదితరులు అధికారుల ముందు తమ గోడును వెల్లబోసుకొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజునాయక్ మాట్లాడుతూ.. త్వరలోనే బాధిత రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందేలా చర్యలు తీసుకొంటామని తెలిపారు.

గురువారం వీఆర్వో రాజేశంను విచారిస్తున్న కరీంనగర్ జేసీ శ్యాంప్రసాద్ లాల్

చిన్నాయనకు భూమి వచ్చింది!

- 'చిన్నాయన భూమి కాజేసిన వీఆర్వో' కథనానికి స్పందన
- విచారించిన కరీంనగర్ జేసీ శ్యాంప్రసాద్ లాల్
- బాధితుడి పేరిట పట్టామార్పిడిచేయాలని ఆదేశం

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: 'చిన్నాయన భూమి కాజేసిన వీఆర్వో' శీర్షికన గత నెల 29న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి కరీంనగర్ జేసీ శ్యాంప్రసాద్ లాల్ స్పందించారు. తండ్రి, చిన్నాన్న మధ్య జరిగిన ఒప్పందాన్ని మరిచి తాత పేరిట ఉన్న భూమిలోనుంచి ఏడు గుంటలను పట్టా చేసుకొన్న రామగుడు మండలం దేశ్‌రాజ్‌పల్లికి చెందిన వీఆర్వో కంకణాల రాజేశంను జేసీ విచారించారు. ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. కంకణాల రాజయ్యకు ఇదే గ్రామంలోని సర్వే నంబర్ 39లో 14.50 గుంటల భూమి ఉన్నది. అలాగే నీరడి (వీఆర్ఏ) ఉద్యోగం ఉన్నది. ఇతనికి కుమారులు ఎల్లయ్య, లచ్చయ్య ఉన్నారు. రాజయ్య మరణానంతరం పెద్ద కొడుకు ఎల్లయ్య కుమారుడైన రాజేశంకు వీఆర్ఏ ఉద్యోగం, చిన్న కొడుకు లచ్చయ్యకు 14.50 గుంటల భూమి ఇవ్వాలని ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం రాజేశంకు వీఆర్ఏ ఉద్యోగం వచ్చింది. పదోన్నతిపై వీఆర్వో కూడా అయ్యాడు. కానీ, భూమి మాత్రం చనిపోయిన రాజయ్య పేరిటే పహాణీలో వస్తున్నది. ఈ అవకాశాన్ని అదునుగా చేసుకొన్న రాజేశం తన వీఆర్వో హోదాను అడ్డంపెట్టుకొని సగం వాటా ఏడు గుంటల భూమికి తన తండ్రి ఎల్లయ్య పేరిట పాస్‌పుస్తకం తీసుకొన్నారు. ఇందుకు అప్పటి అధికారులు కూడా సహకరించారు. దీనిపై కథనం ప్రచురితమవడంతో స్పందించిన జేసీ శ్యాంప్రసాద్‌లాల్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించగా మోఖాపై లచ్చయ్య ఉన్నట్టు, ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన ఒప్పందం ఉల్లంఘించినట్టు నిర్ధారణ జరిగింది. దీంతో వీఆర్వో రాజేశంను తన చాంబర్‌కు పిలుచుకొన్న జేసీ గట్టిగా మందలించారు. లచ్చయ్యకు పట్టా మార్పు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని రామడుగు తాసిల్దార్‌ను జేసీ ఆదేశించారు. తాసిల్దార్ కూడా వెంటనే స్పందించి ప్రతిపాదనలు ఆర్డీవోకు పంపించారు. ఈ సందర్భంగా కంకణాల లచ్చయ్య 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా గార్ల రెవెన్యూలో బాధితుల ఆవేదన

- కొందరు రైతులకు పట్టాలివ్వలేదు
- మరికొందరికి తక్కువ భూమి నమోదుచేశారు
- మహబూబాబాద్ జిల్లా గార్ల రెవెన్యూలో బాధితుల ఆవేదన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని ముల్కనూరు రెవెన్యూ గుంపెళ్లగూడెంలో సుమారు 300 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 100 వర కు ఆదివాసీ కుటుంబాలే.. అయితే వారికి తాతముత్తాతల నుంచి వారసత్వంగా భూములు ఉన్నప్పటికీ వాటికి పూర్తిస్థాయిలో పట్టాలు రాలేదు. గుంపెళ్లగూడేనికి చెందిన సుమారు 20 మంది రైతుల్లో కొందరికి తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పటికీ అందలేదు. మరొకొందరికి పాస్‌పుస్తకాలు వచ్చినప్పటికీ రికార్డుల్లో తక్కువభూమి నమోదు కావడంతో ఆందోళన చెందుతున్నారు. తమకు పాస్‌పుస్తకాలు ఇప్పించాలని.. రికార్డుల్లో తప్పులను సవరించాలని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ నిత్యం తిరుగుతున్నా వాళ్ల గోడును పట్టించుకొనేవారే లేకుండాపోయారు. ఎన్నిసార్లు వెళ్లినా.. రేపు, మాపంటూ తిప్పుకొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ప్రభుత్వ పథకాలను నష్టపోతున్నారు.

రైతుబంధు సాయం నష్టపోతున్నాం

పాస్‌పుస్తకాల్లో భూమి తక్కువగా నమోదుకావడంతో రైతుబంధు రావడం లేదు. ముల్కనూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 107/2,107/4లో మా తండ్రి కన్నయ్య పేరిట 3.10 ఎకరాలు, అమ్మ మంగమ్మ పేరిట 4.10 ఎకరాల భూమి ఉన్నది. వారి తదనంతరం వారసులమైన మేమిద్దరం చెరి 3.30 ఎకరాలను పంచుకొన్నాం. కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల్లో అంజయ్య పేరిత ఖాతా నంబర్ 825తో సర్వే నంబర్లు 45/1అ/1లోని 17.5 గుంటలు, 99/3లోని 16 గుంటలు, 107/4/2లోని 1.06 ఎకరాలు, 143 /1లోని నాలుగు గుంటల భూమి చొప్పున మొత్తం 2.03 ఎకరాలు నమోదైంది. ఇంకా 1.27 ఎకరాలు నమోదు కావాల్సి ఉన్నది. అదేవిధంగా భిక్షం పేరిట సర్వే నంబర్లు 45/1అ/2లోని 17.5 గుంటలు, 107/4/3లోని 1.06 ఎకరాలు, 108/2లోని 11 గుంటలు, 143/2లోని ఏడు గుంటల భూమి నమోదైంది. ఇంకా 1.29 29 గుంటల భూమి నమోదు కావాల్సి ఉన్నది. భూమి తక్కువ నమోదుకావడంతో రైతుబంధు డబ్బులు నష్టపోతున్నాం.

- సూర్నపాక అంజయ్య, భిక్షం, గుంపెళ్లగూడెం

వారసత్వ భూమిలోనే కోత పెట్టారు

మా నాన్న ఇర్సా భిక్షంకు ముల్కనూరు రెవెన్యూలోని సర్వే నంబర్ 7,107/2లో ఐదెకరాల భూమి ఉన్నది. మా నాన్న అనంతరం వారసులమైన మేమిద్దరం అన్నదమ్ములం చెరి 2.20 ఎకరాల చొప్పున పంచుకొన్నాం. కొత్త పాస్‌పుస్తకాల్లో వెంకన్న పేరిట సర్వే నంబర్లు 7/2లోని 25 గుంటలు, 107/2/1లోని 1.19 ఎకరాలు నమోదు చేశారు. పాపారావు పేరిట సర్వే నంబర్లు 7/3లోని 25 గుంటలు, 107/2/2లోని 1.19 ఎకరాలను ఎక్కించారు. ఇద్దరి పేరిట 16 గుంటల చొప్పున తక్కువగా నమోదుచేశారు. మొత్తం భూమిని పాస్‌బుక్‌లో ఎక్కించాలని అధికారులను వేడుకొన్నా పట్టించుకోవట్లేదు.

- ఇర్సా వెంకన్న, పాపారావు, గుంపెళ్లగూడెం

38 గుంటల భూమి పట్టాలో రాలేదు

ముల్కనూరు రెవెన్యూ సర్వే నంబర్ 196/2/1లో 1.02 ఎకరాలు నాకు వారసత్వంగా వచ్చింది. 2002లో సర్వే నంబర్ 196/1లో 38 గుంటలు కొన్నాం. కొత్త పాస్‌పుస్తకంలో వారసత్వంగా వచ్చిన భూమి నమోదుకాగా మిగతా 38 గుంటలు ఎక్కలేదు. మొత్తం భూమిని ఎక్కించాలని రెవెన్యూ అధికారులను వేడుకొన్నా సమస్య పరిష్కారం కాలేదు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయాను.

- చుంచు లక్ష్మీనర్సు, గుంపెళ్లగూడెం

పట్టా చేయలేదు.. బీమా రాలేదు

వారసత్వం భూమికి అధికారులు పాస్‌పుస్తకం ఇవ్వలేదు. మా మామ సిద్దబోయిన నర్సయ్య పేరిట సర్వే నంబర్ 91,141,147/1,147/2లో 1.23 ఎకరాలు ఉన్నది. ఆ భూమి మా ఆయన వెంకన్నకు వారసత్వంగా లభించింది. పాస్‌పుస్తకం కోసం తాసిల్ చుట్టూ తిరుగుతున్నా పట్టా కాలేదు. గత జూన్ 2న మా ఆయన చనిపోయారు. పట్టా లేకపోవడంతో రైతుబీమా రూ.5 లక్షలు రాలేదు. ఇప్పటికీ రెవెన్యూ అధికారులు పాస్‌పుస్తకం ఇవ్వడం లేదు.

- సిద్దబోయిన కమలమ్మ, మహిళా రైతు, గుంపెళ్లగూడెం

మా భూమిని ఆన్‌లైన్ చేయండి

- ఖమ్మం జిల్లా కల్లూరు తాసిల్ ఎదుట రైతు కుటుంబం దీక్ష
- విచారణచేస్తామన్న తాసిల్దార్ యోగేశ్వరరావు

గురువారం ఖమ్మం జిల్లా కల్లూరు తాసిల్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న రైతు కుటుంబం

కల్లూరు: తన భూమిని పూర్తిస్థాయిలో పాస్‌పుస్తకంలో ఎక్కించి, ఆన్‌లైన్‌చేసి తనకు న్యాయంచేయాలని మూడేండ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని గురువారం ఓ రైతు కుటుంబం ఖమ్మం జిల్లా కల్లూరు తాసిల్ కార్యాలయం ఎదుట బైఠాయించింది. మండలంలోని రఘునాథగూడేనికి చెందిన కుక్కా మోహన్‌రావుకు సర్వే నంబర్ 3/1,3/ఆలో 27 గుంటల భూమి ఉండగా, దానిని ఆన్‌లైన్‌చేసి కొత్త పాస్‌పుస్తకం ఇవ్వాలని మూడేండ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో కలెక్టర్, కల్లూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. తనతోపాటు అదే మండలంలోని చెన్నూరులో నివసిస్తున్న తన కుమారుడు, కోడలు కుక్కా వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మికి సర్వే నంబర్ 336/అ/2లో 37 గుంటల భూమి ఉండగా, 32 గుంటలు మాత్రమే ఆన్‌లైన్‌చేసిన అధికారులు, మరో ఐదు గుంటలను ఆన్‌లైన్‌లో ఎక్కించలేదని బాధితుడు మోహన్‌రావు వాపోయారు. ఈ విషయం ఉన్నతాధికారులకు మొరపెట్టుకోగా విచారణ చేయాలని తాసిల్దార్‌ను ఆదేశించారన్నారు. అయిన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా, తన 27 గుంటల భూమికి ఆన్‌లైన్ చేసేందుకు రఘునాథగూడెం వీఆర్వో సామ్యేల్ రూ.20 వేలు, తన కుమారుడు, కోడలు భూమి ఐదు గుంటలు ఆన్‌లైన్ చేసేందుకు రూ.10 వేలు లంచం డిమాండ్ చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితిలో కుటుంబసభ్యులతో కలిసి కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టామని వాపోయారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేసేవరకు దీక్షను కొనసాగిస్తామన్నారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ' తాసిల్దార్ యోగేశ్వరరావును వివరణ కోరగా.. ఇప్పటివరకు ఆ రైతులు తనను సంప్రదించలేదని, మూడేండ్ల క్రితమే ఆ రైతు భూమి.. మరో వ్యక్తి పేరిట ఆన్‌లైన్ అయిందని, పూర్తిస్థాయి విచారణ చేపట్టి, ఆ రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అచ్చంపేటపట్టి అక్రమాలపై కొరడా

- చందంపేట ఇంచార్జి తాసిల్దార్, వీఆర్వో సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీచేసిన నల్లగొండ జిల్లా కలెక్టర్
- 'ఎకరా రూ.20 వేలే!' కథనానికి స్పందన

దేవరకొండ, నమస్తే తెలంగాణ: గత నెల 30న 'నమస్తే తెలంగాణ'లో 'ఎకరా రూ.20 వేలే!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించారు. చందంపేట మండలం అచ్చంపేట పట్టి గ్రామంలో జరిగిన అక్రమ భూపట్టాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. దేవరకొండ ఆర్డీవో గుగులోతు లింగ్యానాయక్ క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సర్వే నంబర్ 50లో చోటుచేసుకొన్న అక్రమాలపై ప్రాథమిక నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. వీటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అక్రమాలకు బాధ్యులైన చందంపేట ఇంచార్జి తాసిల్దార్ రవీందర్ రాజు, వీఆర్వో యాదయ్యను సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. జూనియర్ అసిస్టెంట్ భూక్యా శ్రీనివాస్‌ను పక్క మండలమైన నేరెడుగొమ్ముకు బదిలీ చేశారు. ఈ అక్రమాలను నిగ్గు తేల్చేందుకు విచారణ అధికారిగా జెడ్పీ సీఈవో వీరబ్రహ్మచారిని నియమించారు.

మా మాట!

రెవెన్యూశాఖలో మార్పు అవసరం

రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిందే. అందుకు కొత్త చట్టం రావాలనే వారిలో నేనూ ఒకడిని. రైతుల ఇబ్బందులు 'ధర్మగంట'.. కండ్లకు కట్టినట్టు ప్రచురిస్తున్నది. ఎంతో మంది పేద రైతులు ఏండ్ల నాటి ఇబ్బందుల నుంచి విముక్తి పొందుతున్నారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా సాహసోపేతంగానే ఉంటుంది. అక్రమార్కుల భరతం పట్టడానికి ఇలాంటి చర్యలు అన్ని శాఖల్లో చేపట్టాలి. 'ధర్మగంట' రెవెన్యూశాఖకే పరిమితం కాకుండా అన్ని శాఖల్లోని అవినీతిని వెలికితీయాలని కోరుకుంటున్నా.

- గరిసె జంగయ్య, ఇంద్రియాల, భూదాన్‌పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా

రైతుల సమస్యలు తీరుతున్నాయి

భూసమస్యలపై ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి 'ధర్మగంట' ఓ వరంగా మారింది. రెవెన్యూ అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తూ రైతుల కష్టాలను తీరుస్తున్న 'నమస్తే తెలంగాణ'కు హ్యాట్సాప్. రెవెన్యూశాఖలో అవినీతిని బయటకు తీయడంతో రైతుల కష్టాలు తీరుతున్నాయి. రెవెన్యూశాఖలో మార్పుల కోసం చేపట్టిన ఈ ఉద్యమం మరింత ముందుకు వెళ్లాలి.

- సుకరి రవికుమార్, కప్రాయిపల్లి, భూదాన్‌పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా

అన్నదాతలకు న్యాయం

'ధర్మగంట'లో ప్రచురితమవుతున్న కథనాలతో రైతులకు న్యాయం జరుగుతున్నది. గతంలో రైతుల సమస్యలపై రెవెన్యూ అధికారులు అంతగా స్పందించలేదు. ఏండ్లతరబడి కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రస్తుతం ధర్మగంట ద్వారా రైతుల భూసమస్యలు వెలుగులోకి వస్తుండటంతో అధికారులు కూడా స్పందించి వెంటనే వాటిని పరిష్కరిస్తున్నారు. వరుస కథనాలు వస్తుండటంతో రెవెన్యూ అధికారులు పెడింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. మాలాంటి పేద రైతులకు సాయపడుతున్న పత్రిక యాజమాన్యానికి ధన్యవాదాలు.

- రమావత్ భాస్కర్‌నాయక్, బల్లింగ్‌తండా, చందంపేట, నల్లగొండ జిల్లా

రెవెన్యూ ప్రక్షాళన అవసరం

రైతుల భూసమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చేస్తున్న జాప్యం కారణంగా చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. ఏండ్లతరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా పనికాని పరిస్థితి. దీనికి పరిష్కారం చూపేలా రెవెన్యూ చట్టం మార్పునకు సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి అభినందనీయం. కాలానుగుణంగా చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. కొత్తగా తీసుకొచ్చే చట్టాలు రైతులు, ప్రజలకు సత్వరమే సేవలందించడంతోపాటు అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకునేలా ఉండాలి.

- కొత్తపెల్లి అంజమ్మ, కన్నెకల్, మాడ్గులపల్లి మండలం, నల్లగొండ జిల్లా

తెలంగాణ ప్రభుత్వం
కమిషనర్ కార్యాలయం, దేవాదాయ శాఖ, హైదరాబాద్

1) NIT No. EE/22/2019, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 31-07-2019 (3వ పిలుపు)
పని పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నిర్మల్ జిల్లాలో రూ. 290 లక్షలతో 29 దేవాలయాల అభివృద్ధి కొరకు టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ & ముగింపు తేది (దాఖలు): 07-08-2019 నుండి 14-08-2019 వరకు. 2) NIT No. EE/29/Tender Notice/2019, తేది: 16-07-2019, పని పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నల్గొండ జిల్లాలో రూ. 142.50 లక్షలతో 7 దేవాలయాల అభివృద్ధి కొరకు టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ & ముగింపు తేది (దాఖలు): 05-08-2019 నుండి 19-08-2019 వరకు. మరింత సమాచారం కొరకు https://tender.telangana.gov.in దర్శించండి.
DIPR RO.No. 788-DP/CL/ADVT/1/2019-20, Dt: 01-08-2019 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, దేవాదాయ శాఖ, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
e-Proc. ప్రకటన నం. 51/SE/TS/TUFIDC/మహబూబాబాద్ & నర్సంపేట్/జనరల్/2019-20/80, తేది: 01.08.2019 పని పేరు: మహబూబాబాద్ మున్సిపాలిటీలో కోర్ట్ జంక్షన్ నుండి ముదుకొట్ల జంక్షన్ వరకు మెయిన్ రోడ్డు అభివృద్ధి మరియు నర్సంపేట్ మున్సిపాలిటీలో CHEలో ప్రస్తుతం గల CEMONC సెంటర్ వద్ద పల్లియెటివ్ కేర్ సెంటర్ నిర్మాణం మరియు RDO ఆఫీస్ రోడ్డులో RDO నివాసానికి ఆనుకుని ప్రహరీగోడ తో సహా కమ్యూనిటీ హాల్ నిర్మాణం. మొత్తం ECV: రూ. 219-00 లక్షలు. బిడ్ల డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేది: 05.08.2019 నుండి 14.08.2019 వరకు. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (PH), TUFIDC, యూనిట్-I, వరంగల్
DIPR R.O.No.786 DP/CL/Advt/1/2019-20 Dt: 01.08.2019

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం & మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
e-proc. Notice No. 51/SE/TS/TUFIDC/Wardhanapet/General/2019-20/79, తేది: 31-07-2019
పని పేరు: వరంగల్ రూరల్ జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాల వద్ద CC రోడ్లు, CC డ్రెయిన్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, మినీ కమ్యూనిటీ హాల్, ఆడిటోరియం, మున్సిపల్ కార్యాలయ భవనం ఏర్పాటుచేయుట మరియు స్మశాన వాటిక మరియు మురుగునీటి డ్రెయిన్లు అభివృద్ధి చేయుట. మొత్తం ECV: రూ.1801.00 లక్షలు. బిడ్లు డౌన్‌లోడ్ ప్రారంభ & ముగింపు తేది: 06-08-2019 నుండి 26-08-2019 వరకు. తదుపరి వివరాల కొరకు www.tender.telangana.gov.in దర్శించండి.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (PH), TUFIDC, యూనిట్-I, వరంగల్
DIPR RO.No. 782-DP/CL/ADVT/1/2019-20, Dt: 01-08-2019

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
"టూరిజం హౌస్" # 3-5-891, హిమయాత్‌నగర్, హైదరాబాద్-500029.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నెం. 5/SE/TSTDC/2019-20, తేది: 01.08.2019
పనిపేరు: నాగర్ కర్నూలు (జిల్లా) ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇకో-టూరిజం ఈగలపెంట (శ్రీశైలం) టెర్మినల్ భవనము వద్ద 10 ప్యాసింజర్ల లిఫ్టులు-2 నెం.లు ఏర్పాటు చేయుట.
అంచనా వ్యయము: రూ.34.82 లక్షలు.
అర్హతగల బిడ్డర్ల నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారంపై బిడ్లు కోరబడినవి. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 05.08.2019. పూర్తి వివరములు చూచుటకు www.tender.telangana.gov.inకి లాగాన్ చేయగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీరు, TSTDC లిమిటెడ్, హైదరాబాద్

RAMAGUNDAM FERTILIZERS AND CHEMICALS LIMITED
(A Joint Venture Company)
Fertilizer City, Ramagundam, Dist.: Peddapalli, TELANGANA-505210
NOTICE INVITING TENDER
Sealed Tenders are invited from eligible parties, in TWO Part Bid System for the following Annual Rate of contracts (ARC) at RFCL, Ramagundam.
(1) ARC for Supply of Manpower for Miscellaneous jobs of Urea & Off-Site Plants, tender Cost is Rs. 750/-, EMD amount Rs. 50,000/- & The Estimated Value of contract is Rs. 45.33 Lakhs.,
(2) ARC for Supply of Manpower for Miscellaneous Jobs of Ammonia & CPP Plants, tender Cost is Rs. 750/-, EMD amount is Rs. 50,000/- & The Estimated Value of contract is Rs. 36.26 Lakhs.
(3) ARC for Instrument Control Valve Maintenance & Pressure Testing, tender Cost Rs. 750/-, EMD amount Rs. 50,000/- & The Estimated Value of contract is Rs. 45.91 Lakhs.
Interested parties can obtain tender documents from the office of Sh. S.K. Jha, DGM (Prod.), Mob. 9780088318 RFCL site Ramagundam by 02/09/2019 up to 12.30 PM by paying tender cost in the form of Demand Draft. The DD shall be in favor of Ramagundam Fertilizers And Chemicals Limited payable at New Delhi. Alternatively, parties may also download the tender documents from website: http://www.rfcl.co.in. in tender section.The last date for submission of tender offer is 02/09/2019 up to 3.00 PM in office of DGM (Prod.). Any amendment to the above tenders shall be displayed on the above website only.

ఈ రెండు నెలలు సాధారణ వర్షపాతం!

భారత వాతావరణ విభాగం అంచనా

న్యూఢిల్లీ, ఆగస్టు 1: రానున్న రెండు నెలల కాలంలో (ఆగస్టు, సెప్టెంబరులలో) సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. రుతుపవనాల విస్తరణలో మలిభాగంగా భావించే ఈ రెండు నెలల్లో వర్షపాతం 8శాతానికి అటు ఇటుగా 100శాతం(దీర్ఘ కాలం సగటు) నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ తన అంచనాల్లో వెల్లడించింది. ఆగస్టులో 9శాతం అటు ఇటుగా 99శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. కాగా ఈ రెండు నెలల కాలం నైరుతి రుతుపవనాలకు చాలా ముఖ్యమని, ఈ కాలంలో సాధారణ వర్షపాతం (94-106శాతం-దీర్ఘ కాలం సగటు) నమోదయ్యే అవకాశం ఉందని, దీని సంభావ్యత 45శాతమని ఐఎండీ తెలిపింది. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మూలంగా రానున్న రెండు వారాలు తగినన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని ఐఎండీ డైరెక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. దేశంలో జూన్-సెప్టెంబర్ కాలాన్ని వర్షా కాలంగా పరిగణిస్తారు. ఈ ఏడాది జూన్ 30నాటికి 33శాతం లోటువర్షపాతం నమోదు కాగా, జూలై 31నాటికి లోటు వర్షపాతం 9శాతానికి తగ్గింది. ఎల్‌నినో తటస్థ స్థితికి చేరుకోవడం, హిందూ మహా సముద్ర పవనాల దిశ సానుకూలంగా ఉండటంతో రానున్న రెండు నెలలు సాధారణ వర్షాలు కురుస్తాయని మృత్యుంజయ్ తెలిపారు.

రావణుడే తొలి విమాన పైలట్!

- కొత్త వాదనను తెరపైకి తీసుకొచ్చిన శ్రీలంక
- రానున్న ఐదేండ్లలో నిరూపిస్తామని వెల్లడి

బెంగుళూరు, ఆగస్టు 1: విమానాన్ని ఉపయోగించిన తొలి విమాన ఇంజినీర్ రావణుడేనని, ఐదు వేల ఏండ్ల కిందటే ఆయన ఈ పని చేశాడని పేర్కొంటూ శ్రీలంక ప్రభుత్వం కొత్త వాదనను తెరపైకి తీసుకొచ్చింది. పురాతన కాలంలో గాలిలో ఎగరడానికి రావణుడు వాడిన సాంకేతికతపై పరిశోధనలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆ దేశ విమానయాన శాఖ ప్రకటించింది. ఆ దేశ పౌర విమానయాన శాఖ వైస్ ఛైర్మన్ శశి ధనతుంగే మాట్లాడుతూ.. వైమానిక రంగానికి రావణుడు మార్గదర్శకుడని, విమానంలో ప్రయాణించిన మొదటి వ్యక్తి ఆయనేనని అన్నారు. 'రావణుడు చాలా తెలివైనవాడు. మొదటిసారి గాలిలో ప్రయాణించిన మానవుడు ఆయనే. రావణుడు ఓ పైలట్! ఇది కల్పితం కాదు. నిజం. వచ్చే ఐదేండ్లలో మేం దీన్ని నిరూపిస్తాం. దీనిపై సమగ్ర పరిశోధన జరగాల్సి ఉన్నది' అని అన్నారు. శ్రీలంకలోని కటునాయకేలో నిర్వహించిన ఓ సమావేశంలో పౌర విమానయాన శాఖ నిపుణులు, చరిత్రకారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఐదు వేల ఏండ్ల కిందట రావణుడు వాయు మార్గంలో శ్రీలంక నుంచి భారత్‌కు వెళ్లి వచ్చాడని ఈ సమావేశంలో సదరు నిపుణులు తేల్చారు. అయితే, రాముడి భార్య సీతని రావణుడు అపహరించాడన్న వాదనను వీళ్లు ఖండించారు. ఇటీవల శ్రీలంక ప్రభుత్వం 'రావణ' పేరుతో ఓ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి కూడా పంపింది.

అమల్లోకి ట్రిపుల్ తలాక్

నిషేధ చట్టం!

- బిల్లును ఆమోదించిన రాష్ట్రపతి.. గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- ఇకపై, మూడుసార్లు తలాక్ చెబితే నేరమే
- మూడేండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం



న్యూఢిల్లీ, ఆగస్టు 1: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రిపుల్ తలాక్ బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేసినట్టు ప్రభుత్వం బుధవారం ఓ గెజిట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీచేసిన ట్రిపుల్ తలాక్ ఆర్డినెన్స్ స్థానంలో ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణ చట్టం-2019 అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం.. తలాక్-ఏ-బిదత్(సత్వర ట్రిపుల్ తలాక్)తోపాటు ఇతర రూపాల్లో ఉన్న తలాఖ్ విధానాలు ఇకపై చెల్లబోవు. మౌఖికంగాగానీ, లిఖితపూర్వకంగాగానీ, లేదా ఎలక్ట్రానిక్ రూపంలో(ఎస్ఎంఎస్, వాట్సాప్)గానీ ఇచ్చే సత్వర తలాక్ విధానం ఇకపై చెల్లబోదని.. అలాగే, ఇది చట్ట విరుద్ధమని ఈ చట్టం చెబుతున్నది. 'ముస్లిం భార్యకు భర్త మౌఖికంగా, రాతపూర్వకంగా, ఎలక్ట్రానిక్ విధానంలో తలాక్ చెప్పినట్టయితే అది చట్టవిరుద్ధం. ఆ విడాకులు ఇకపై చెల్లబోవు' అని కొత్త చట్టం పేర్కొంది. ఈ చట్టం ప్రకారం మూడుసార్లు తలాక్ అని పేర్కొంటూ ముస్లిం భర్త తన భార్యకు విడాకులు ఇస్తే.. దానిని నేరంగా పరిగణిస్తారు. ఇందుకు మూడేండ్ల వరకు జైలుశిక్షతోపాటు జరిమానా కూడా విధించే అవకాశమున్నది.

ఉన్నావ్ కేసులన్నీ ఢిల్లీకి!

ట్రయల్ కోర్టుకు బదిలీ చేయండి ■ రోజువారీ విచారణ జరిపి.. 45 రోజుల్లో పూర్తి చేయాలి

- హత్నాయత్నంపై దర్యాప్తునకు సీబీఐకి ఏడు రోజులే గడువు
- బాధితురాలికి సీఆర్పీఎఫ్ జవాన్లతో రక్షణ కల్పించాలి
- ఆమె కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం
- ఉన్నావ్ ఘటనపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన బీజేపీ

ఉన్నావ్ బాధితురాలికి లక్నోలో సంఘీభావం తెలుపుతున్న సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1:

'ఉన్నావ్ లైంగికదాడి' కేసులో సుప్రీంకోర్టు గురువారం పలు కీలక ఆదేశాలు జారీచేసింది. మైనర్ బాలికపై లైంగికదాడి, తదనంతర పరిణామాలపై నమోదైన ఐదు కేసుల విచారణను ఉత్తర్‌ప్రదేశ్ హైకోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని ఆదేశించింది. లైంగికదాడి కేసు విచారణను 45 రోజుల్లో పూర్తిచేయాలని స్పష్టం చేసింది. మరోవైపు దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం పెరుగుతుండటంతో ఈ కేసుల్లో ప్రధాన నిందితుడు, ఉన్నావ్ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెన్‌గర్‌పై బీజేపీ బహిష్కరణ వేటు వేసింది. ఉన్నావ్ బాధితురాలి కుటుంబం సుప్రీంకోర్టుకు రాసిన లేఖపై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) రంజన్ గొగోయ్, జస్టిస్‌లు దీపక్ గుప్తా, అనిరుద్ధ బోస్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఉన్నావ్ ఘటనకు సంబంధించి నమోదైన ఐదు కేసులను ఢిల్లీ ట్రయల్‌కోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది. పశ్చిమ ఢిల్లీలోని 'టిస్ హజారీ' జిల్లా కోర్టు న్యాయమూర్తి ధర్మేశ్ శర్మ వీటిని విచారిస్తారని ప్రకటించింది. ప్రధానమైన 'లైంగిక దాడి' కేసుపై రోజువారీ విచారణ చేపట్టి, 45 రోజుల్లో పూర్తిచేయాలని స్పష్టం చేసింది. మరోవైపు ఉన్నావ్ బాధితురాలు, ఆమె బంధువులు, న్యాయవాది ప్రయాణించిన కారును లారీ ఢీకొట్టిన కేసుపై సీబీఐ అధికారులు ఏడురోజుల్లోగా దర్యాప్తు పూర్తిచేసి నివేదిక అందించాలని ధర్మాసనం ఆదేశించింది. 'ఈ ఐదు కేసులకు సంబంధించిన విస్తుగొలిపే వాస్తవాలు, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన దర్యాప్తు, విచారణ పూర్తిచేసేలా ఈ ప్రత్యేక ఆదేశాలు ఇస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. ఈ ఆదేశాల నిలుపుదల లేదా మార్పులు, చేర్పులు కోరుతూ నిందితుల తరఫున వేసే ఎలాంటి వ్యాజ్యాలను స్వీకరించబోమని స్పష్టంచేసింది. బాధిత కుటుంబం రాసిన లేఖ ప్రధాన న్యాయమూర్తి వద్దకు ఎందుకు ఆలస్యంగా వచ్చింది? అనే అంశంపై కూడా సిట్టింగ్ జడ్జి విచారణకు ఆదేశించింది.

బాధితురాలికి రక్షణ.. పరిహారం

బాధితురాలి కుటుంబానికి మధ్యంతర పరిహారంగా వెంటనే రూ.25 లక్షలు అందజేయాలని ధర్మాసనం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించింది. బాధితురాలితోపాటు ఆమె తల్లి, ఇతర కుటుంబ సభ్యులను రాయ్‌బరేలీ సమీపంలోని ఒక సురక్షిత ప్రాంతానికి తరలించాలని, సీఆర్పీఎఫ్ యూనిట్‌తో వారికి రక్షణ కల్పించాలని ఆదేశించింది. కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లాయర్ కుటుంబానికి సైతం అదే స్థాయిలో భద్రత కల్పించాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం లక్నోలోని దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితురాలు, ఆమె న్యాయవాది పరిస్థితి మెరుగుపడుతున్నదని వైద్యులు తెలిపారు. తదుపరి చికిత్స కోసం వారిని విమానం ద్వారా ఢిల్లీలోని ఎయిమ్స్ దవాఖానకు తరలించవచ్చని సూచించారు. సీబీఐ అధికారులు ఈ విషయాన్ని ధర్మాసనానికి వివరించగా.. బాధిత కుటుంబంతో సంప్రదించి తరలించాలని ఆదేశాలు జారీచేసింది. కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. మరోవైపు బాధితురాలి కుటుంబానికి యూపీ ప్రభుత్వం రూ.25 లక్షల చెక్కును అందజేసింది.

బాధితురాలి చెల్లిని, తల్లినీ వేధించారు

ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్, అతడి అనుచరులు బాధితురాలి తల్లిని, చెల్లిని కూడా లైంగికంగా వేధించినట్టు తెలుస్తున్నది. బాధితురాలి తల్లి ఇటీవల మహిళా హక్కుల కమిటీతో మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించినట్టు సమాచారం.

సర్.. ఫిర్యాదు చేస్తే మమ్మల్నీ చంపేస్తారా?

ఉన్నావ్ బాధితురాలిపై ఆదివారం జరిగిన హత్యాయత్నం మహిళలు, బాలికల్లో ఎంత భయాన్ని సృష్టించిందో తెలిపే ఉదాహరణ ఇది. ఉన్నావ్ అదనపు ఎస్పీ ఆర్ ఎస్ గౌతమ్ బుధవారం బారబంకీలోని ఓ పాఠశాలలో బాలికలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. 'మీ పట్ల ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి' అంటూ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ బాలిక లేచి 'సర్.. మేము ఒక వ్యక్తిపై ఫిర్యాదుచేస్తే, అతడు మా గురించి తెలుసుకొని యాక్సిడెంట్ చేస్తే ఎవరు బాధ్యులు?' అని ప్రశ్నించింది. 'ఉన్నావ్ లైంగికదాడి బాధితురాలిని ఆ ఎమ్మెల్యే చంపేందుకు ప్రయత్నించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మేము ఫిర్యాదుచేసినంత మాత్రాన న్యాయం దక్కుతుందా?' అని సూటిగా అడిగింది. దీంతో ఏఎస్పీకి ఏం చెప్పాలో అర్థం కాలేదు. 'ఫిర్యాదు చేసిన బాధితులందరికీ రక్షణ కల్పిస్తాం' అంటూ ముక్తసరిగా సమాధానం ఇచ్చారు.

కుల్దీప్‌సింగ్‌పై బహిష్కరణ వేటు

కుల్దీప్‌సింగ్

ఉన్నావ్ కేసుల్లో ప్రధాన నిందితుడు, ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్‌పై దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం వెల్లువెత్తుతుండటం, అన్నివర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తుండటంతో బీజేపీ ఎట్టకేలకు అతడిపై బహిష్కరణ వేటు వేసింది. దీనిపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ స్పందిస్తూ.. మొత్తానికి బీజేపీ తమ పార్టీలో ఒక కరుడుగట్టిన నేరస్థుడు ఉన్నాడని ఒప్పుకున్నదని ఎద్దేవా చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేత రామ్‌గోవింద్ చౌదరి డిమాండ్ చేశారు. సీఎం యోగి, ఎమ్మెల్యే సెన్‌గర్, డీజీపీ ఓపీ సింగ్ పదవుల్లో కొనసాగినంతకాలం బాధితులకు న్యాయం జరుగదని సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. కాగా బాధితురాలి రెండో మేనత్త అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా.. బాధితురాలికి రక్షణగా ఉన్న ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేసినట్టు ఉన్నావ్ ఎస్పీ ఎంపీ వర్మ తెలిపారు.

మీకు ఓటు వేయనోళ్లను విస్మరించొద్దు

ప్రభుత్వాలకు మాజీ రాష్ట్రపతి ప్రణబ్ సూచన

జైపూర్: రాజకీయ పార్టీలు భారీగా సీట్లను గెలుచుకొని అధికారంలోకి వచ్చినప్పటికీ తమకు ఓటు వేయని ప్రజలను కూడా గుర్తుంచుకొని, వారి పట్ల తమ బాధ్యతలను నెరవేర్చాలని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సూచించారు. రాజస్థాన్ అసెంబ్లీలో గురువారం సభ్యులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ 'రాజకీయ పార్టీలు భారీ సీట్లను గెలుచుకొని అధికారంలోకి వస్తున్నాయి. అయితే, వాటికి మొత్తం ఓట్లలో కనీసం 50 శాతం ఓట్లు పడటం లేదు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలిగనుక అధిక సీట్లను గెలుచుకోవడానికి ప్రజలు వాళ్లకు ఓట్లు వేస్తున్నారు. ఓటు వేయని వారిని ఆయా ప్రభుత్వాలు విస్మరించకూడదు' అని అన్నారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 303 సీట్లు వచ్చినప్పటికీ, ఓట్ల శాతం మాత్రం 40 శాతం దాటలేదు. ఈ నేపథ్యంలో ప్రణబ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

సుప్రీంకోర్టుకు అయోధ్య మధ్యవర్తిత్వ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ: అయోధ్యలో రామజన్మభూమి-బాబ్రీ మసీదు భూ వివాదంపై సుప్రీంకోర్టు నియమించిన మధ్యవర్తుల కమిటీ గురువారం న్యాయస్థానానికి సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికను చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్‌లు ఎస్ఏ బాబ్డే, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్, ఎస్ఏ నజీర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం పరిశీలించనున్నది. నివేదికను పరిశీలించిన తర్వాత మధ్యవర్తిత్వ ప్రక్రియను కొనసాగించాలా? ఈ అంశంపై విచారణను పునఃప్రారంభించాలా? అన్న దాన్ని ధర్మాసనం నిర్ణయించనున్నది.

జాదవ్‌ను కలిసేందుకు భారత అధికారులకు పాక్ అనుమతి

ఇస్లామాబాద్: అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పునకు పాకిస్థాన్ తలొగ్గింది. భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషన్ జాదవ్(49)ను భారత రాయబార కార్యాలయ అధికారులు శుక్రవారం కలిసేందుకు అనుమతిఇ చ్చింది.

గూఢచర్యం ఆరోపణలపై పాక్‌లో భారతీయుడి అరెస్ట్

లాహోర్: పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం డెరా ఘాజీఖాన్ జిల్లాలోని రాఖీగజ్ ప్రాంతంలో ఒక భారతీయుడిని పాక్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి పేరు రాజు లక్ష్మణ్ అని 'గూఢచర్యం' నిర్వహిసున్నాడన్న ఆరోపణలపై బుధవారం అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. తాను గూఢచర్యానికి పాల్పడేందుకు వచ్చినట్టు అతడే పోలీసులతో చెప్పినట్టు స్థానిక మీడియాలో వార్తలొచ్చాయి. గూఢచర్యానికి పాల్పడిన వారికి పాక్‌లో మరణదండన విధిస్తారు.

కశ్మీర్‌కు మరో 28వేల మంది జవాన్లు

శ్రీనగర్: కేంద్ర ప్రభుత్వం కశ్మీర్ లోయవ్యాప్తంగా దాదాపు 280 కంపెనీల భద్రతా బలగాలను మోహరించింది. వీరిలో అత్యధికశాతం మంది సీఆర్పీఎఫ్ జవాన్లు. బుధవారం సాయంత్రానికి సుమారు 28 వేల మంది బలగాలను శ్రీనగర్‌తోపాటు కశ్మీర్ లోయలోని సున్నిత ప్రాంతాల్లో మోహరించినట్టు అధికారులు తెలిపారు. ఇందుకు గల కారణాలను వెల్లడించలేదు. శ్రీనగర్‌కు సంబంధించి అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో ఉన్న చెక్‌పోస్ట్‌లను సీఆర్పీఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

ప్రాణాలు పోతున్నాయ్!

"ప్రపంచంలో ఎక్కువ మరణాలు ఆత్మహత్యల ద్వారానే సంభవిస్తున్నాయి. అత్యధిక శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. అయినా ఆత్మహత్యల నివారణ గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు..
– ఫోర్టిస్ హెల్త్‌కేర్‌కు చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ సమీర్ పారిక్

దేశంలో ఏటా రెండు లక్షలకుపైగా ఆత్మహత్యలు నమోదు

ప్రాణాలు తీస్తున్న కుంగుబాటు .. సిద్ధార్థ మృతితో బలవన్మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: కేఫ్ కాఫీడే యజమాని వీజీ సిద్ధార్థ ఆత్మహత్య అందరినీ షాక్‌కు గురిచేసింది. గొప్ప స్థాయిలో ఉన్న ఓ వ్యాపారవేత్త ఆర్థిక కారణాల వల్ల బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన మృతి రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్నది. అయితే.. అదే సమయంలో దేశంలో పెరిగిపోతున్న ఆత్మహత్యల సంస్కృతిపై చర్చనూ లేవనెత్తింది.

- బ్రిటన్‌కు చెందిన 'ద లాన్సెట్' అనే వైద్యవిజ్ఞాన పత్రిక నివేదిక ప్రకారం గత ఏడాది మన దేశంలో 2.3 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం 2016లో దేశవ్యాప్తంగా బలవన్మరణాల సంఖ్య 1.3 లక్షలు. ఏటికేడు ఆత్మహత్యల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నది. ఎయిడ్స్ మృతులు (2016లో 62వేలు), మాతృమరణాల (2015లో 45 వేలు) కన్నా రెండు రెట్లు అధికమని నివేదిక పేర్కొన్నది.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం దేశంలో ప్రతి 20 మందిలో ఒకరు మానసిక జబ్బులతో బాధపడుతున్నారు. అయినా జాతీయ స్థాయిలో పెద్దగా చర్చ జరుగడం లేదని, నియంత్రణ చర్యలు కూడా నెమ్మదిగా సాగుతున్నాయని వెల్లడించింది.
- ఒక వ్యక్తి మానసికంగా కుంగిపోతున్నాడన్న సంకేతాలను కుటుంబసభ్యులు, స్నేహితులు గ్రహించకపోవడం వల్లే ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నట్టు చెప్పారు. భారత కార్పొరేట్ రంగం మానసిక ఆరోగ్యంపైనా దృష్టిసారించాలని సూచించారు. ఆత్మహత్యల నివారణ, హెల్ప్‌లైన్ నంబర్ల గురించి ప్రభుత్వం ఎక్కువగా ప్రచారం చేయాలన్నారు.

మీడియాలో ఆత్మహత్యల వార్తలను సవివరంగా రాస్తుండటం, హైలైట్ చేస్తుండటంతో కొందరు వాటిని అనుకరిస్తున్నారని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా మానసిక వైద్యానికి చాలా తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, దీనిని విస్తరించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

నాకూ చావాలనిపించింది: వైతీశ్వరన్

'నేనూ ఒకసారి చచ్చిపోదామనుకున్నాను' అని ఇండియాప్లాజా డాట్‌కామ్ యజమాని వైతీశ్వరన్ చెప్పారు. సిద్ధార్థ మృతి నేపథ్యంలో తన అనుభవాలను వివరించారు. 'నష్టాలు రావడంతో రుణదాతలకి డబ్బులు చెల్లించలేకపోయా. ఉద్యోగులకూ జీతాలివ్వలేని దుస్థితి. '2012 డిసెంబర్ 31 రాత్రి 11:30కు కొందరు ఇంటికి వచ్చి నన్ను, నా భార్య, కొడుకుని దూషించారు. పరువు పోయిందనే బాధతో చచ్చిపోదామని అనుకున్నా. నా భార్య, కొడుకు నన్ను ఒంటరిగా విడువకుండా ఉండటంతో బతికిపోయా. కఠిన రాత్రి గడిచాక సమస్యల్ని జయించగలిగా'అని చెప్పారు.

డీకే శివకుమార్ కేసుతో సిద్ధార్థకు సంబంధం

కర్ణాటక కాంగ్రెస్ నేత డీకే శివకుమార్‌పై ఐటీశాఖ దాడులు చేయడం కూడా సిద్ధార్థ మృతికి ఒక కారణమనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీల విషయం బయటపడటంతో సిద్ధార్థకు 'మైండ్ ట్రీ' సంస్థలో ఉన్న 20.3 శాతం షేర్లను అధికారులు జప్తు చేశారని డీకే సోదరుడు సురేశ్ చెప్పారు. అవి అమ్మి అప్పులు తీర్చాలన్న సిద్ధార్థ ప్రయత్నం ఫలించలేదని, దీంతో ఆయన కుంగిపోయారని అన్నారు.

అమెరికా వైమానిక దాడుల్లో..

లాడెన్ కుమారుడు హమ్జా హతం!

హమ్జా

వాషింగ్టన్: బిన్ లాడెన్ కుమారుడు హమ్జా బిన్ లాడెన్ (30) హతమైనట్లు తెలుస్తున్నది. అమెరికా వైమానిక దాడుల్లో అతడు మృతిచెందినట్లు ఒక వార్తా సంస్థ బుధవారం తెలిపింది. హమ్జాను ఎప్పుడెక్కడ, ఎలా మట్టుబెట్టారన్న సంగతి అమెరికా గోప్యంగా ఉంచింది. హమ్జా రెండేండ్ల కిందటే సైనిక ఆపరేషన్‌లో చనిపోయాడని న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొంది. హమ్జా మృతిపై స్పందించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను మీడియా కోరగా.. 'ఏ వ్యాఖ్య చేయబోను' అని అన్నారు. మరోవైపు హమ్జా మరణాన్ని అల్‌ఖైదా ధృవీకరించలేదు. డబ్ల్యూటీసీపై దాడితో అమెరికాను గడగడలాడించిన లాడెన్ ముగ్గురు భార్యల్లో ఒకరైన ఖైరయా సబర్ సంతానంలో ఒకరు హమ్జా. 2011 మేలో పాక్‌లోని అబ్బోటాబాద్‌లో అమెరికా మెరైన్ కమెండోలు లాడెన్‌ను హతమార్చడానికి ఒకరోజు ముందు హమ్జా తప్పించుకున్నట్లు తెలుస్తున్న ది. తర్వాత అల్‌ఖైదాకు వారసుడిగా చెలామణి అవుతున్న అతడిపై అమెరికా సుమారు రూ.7 కోట్ల రివార్డు ప్రకటించింది. సీనియర్ అల్‌ఖైదా నేత కుమార్తెను పెండ్లాడిన హమ్జా కొంతకాలం ఇరాన్‌లో గృహనిర్బంధంలో ఉన్నట్లు, ఆఫ్ఘాన్-పాక్ సరిహద్దులో ఉన్నట్లు వార్తలొచ్చాయి.

మూడేండ్ల బాలికపై లైంగిక దాడి.. హత్య

ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్.. జార్ఖండ్‌లో ఘటన

జంషెడ్‌పూర్: జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ జిల్లా టాటా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముక్కు పచ్చలారని మూడేండ్ల పసికందుపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడి చేయడంతోపాటు ఆమె తల, మొండెం వేరు చేసి హత్య చేసిన పాశవిక ఘటన వెలుగుచూసింది. పశ్చిమబెంగాల్ నుంచి ఒక మహిళ తన కూతురుతో కలిసి శుక్రవారం జంషెడ్‌పూర్‌కు వచ్చి ఆ రోజు రాత్రి రైల్వే స్టేషన్‌లోనే పడుకున్నారు. తన కూతురు కనిపించకపోవడంతో ఆ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేసి విచారించడంతో నేరం అంగీకరించారు. మరోవైపు తమిళనాడులో 2010లో పదేండ్ల బాలికపై లైంగిక దాడి జరిపి ఆమెతో పాటు ఆమె తమ్మున్ని కూడా హత్య చేసిన కేసులో నిందితుడికి మద్రాస్ హైకోర్టు విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ధ్రువీకరించింది.

నీట మునిగిన వడోదర

- ఐదుగురు మృతి.. 5,700 మంది తరలింపు

నడుములోతు నీళ్లలో సురక్షిత ప్రాంతాలకు తరలుతున్న ప్రజలు

వడోదర: గుజరాత్‌లోని వడోదర నగరంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో సమీపంలోని విశ్వామిత్రి నది ఉప్పొంగింది. వరద నీరు వడోదరతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తింది. గురువారం ఉదయం వరకు24 గంటల్లో వడోదరలో 49.9సెం.మీ. వర్షం కురిసినట్టు అధికారులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల మధ్య 28.6 సెం.మీ. వర్షం కురిసినట్టు చెప్పారు. దీంతో బుధవారం కురిసిన భారీవర్షాలతో వడోదర విమానాశ్రయాన్ని మూసివేశారు. రైళ్లను రద్దుచేశారు. దాదాపు 5,700 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాని ప్రాంతంలో గోడ కూలి ఐదుగురు కార్మికులు మృతిచెందారు.

మాల్దీవుల మాజీ ఉపాధ్యక్షుడికి భారత్‌లోకి నో ఎంట్రీ

న్యూఢిల్లీ: మాల్దీవుల మాజీ ఉపాధ్యక్షుడు అహ్మద్ అదీబ్ అబ్దుల్ గఫూర్ గురువారం సముద్ర మార్గంలో తమిళనాడులోని ట్యూటికోరిన్ పోర్టుకు చేరుకున్నారు. భారత్‌లోకి ప్రవేశానికి సరైన ధృవపత్రాలు లేకపోవడంతో ఆయనకు అనుమతి నిరాకరించినట్లు అధికారులు తెలిపారు. అదీబ్ ప్రయాణించిన బోటులో 9 మంది సిబ్బంది ఉన్నారని, భారత్‌లోకి ప్రవేశానికి నిర్దేశించని చోటుకు సరైన పత్రాలతో రాకపోవడంతో అనుమతించలేదని, దీంతో ఆయన తిరిగి వెళ్లనున్నారని విదేశాంగశాఖ ప్రతినిధి రవీష్ కుమార తెలిపారు.

200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్

ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ వరం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఢిల్లీ ప్రజలకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లు కురిపించారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్‌ను సరఫరా చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. 201-400 యూనిట్ల వినియోగదారులకు 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. గురువారం నుంచే ఇది అమలులోకి వస్తుందని మీడియా సమావేశంలో కేజ్రీవాల్ వెల్లడించారు. 'ఢిల్లీలో 200 యూనిట్లు వినియోగించే విద్యుత్తు వినియోగదారులు ఇకపై ఎలాంటి విద్యుత్తు బిల్లులు చెల్లించనవసరం లేదు. దీని వల్ల చాలా మంది ప్రజలు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగానికి ప్రయత్నించే అవకాశమున్నది. తద్వారా విద్యుత్తు ఆదాను ఇది ప్రోత్సహిస్తుంది' అని కేజ్రీవాల్ తెలిపారు. ఇటీవల ఢిల్లీలో విద్యుత్తులోడు అత్యధికంగా 7,400 మెగావాట్లకు చేరిందని, ఉచిత విద్యుత్, రాయితీ వల్ల లోడ్ తగ్గే అవకాశమున్నదని అన్నారు. తమ నాలుగున్నరేండ్ల పాలనలో విద్యుత్తు చార్జీలు పెంచలేదని గుర్తుచేశారు.

బాలలపై లైంగిక నేరాలకు ఉరి

పోక్సో చట్టం సవరణ బిల్లుకు పార్లమెంట్

నమస్తే తెలంగాణ
ఆట
10
[కరీంనగర్]
శుక్రవారం 2 ఆగస్టు 2019
WWW.NTNEWS.COM

పీకేఎల్‌లో నేడు

తెలుగు టైటాన్స్ X యూపీ -7.30గం.
యూ ముంబా X గుజరాత్ -8.30గం.
స్టార్ స్పోర్ట్స్‌లో

క్రీడాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రోత్సాహం

క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడాభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని పర్యాటక, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గత నెలలో ఆగ్రాలో జరిగిన జాతీయ సబ్ జూనియర్, జూనియర్ టగ్ ఆఫ్ వార్ చాంపియన్ షిప్‌లో రాష్ట్రానికి చెందిన జట్లు అద్భుత ప్రదర్శనతో రెండు కాంస్య పతకాలు సాధించాయి. పతకాలు సాధించిన క్రీడాకారులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం సచివాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 రాష్ట్రాల నుంచి పాల్గొన్న ఈ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించినందుకు టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఇమాన్యుయల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జానకిరామ్, ప్యాట్రన్ భరత్‌కుమార్ రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఈషా సింగ్ స్వర్ణ షూట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న సర్దార్ సజ్జన్ సింగ్ సేథి స్మారక మాస్టర్స్ షూటింగ్ టోర్నీలో ఈషా సింగ్ పసిడి పతకాలతో మెరిసింది. గురువారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటులో రాష్ట్రం తరఫున బరిలోకి దిగిన ఈషా 239.5 పాయింట్లతో స్వర్ణాన్ని ఒడిసిపట్టుకుంది. అదే జోరులో ఎయిర్‌పిస్టల్ జూనియర్ విభాగంలోనూ 580.1 పాయింట్లతో పసిడి పతకాన్ని ఒడిసిపట్టుకుంది. మరోవైపు 10మీటర్ల ఎయిర్ రైఫిల్ జూనియర్ విభాగంలో రాష్ట్ర షూటర్ ధనుష్ శ్రీకాంత్ రజతంతో మెరువగా, 10మీటర్ల ఎయిర్ రైఫిల్ యూత్ కేటగిరీలో కాంస్యం అందుకున్నాడు.

సైనా, శ్రీకాంత్ ఔట్

రెండో రౌండ్‌లోనే పరాజయం
క్వార్టర్స్‌కు రాంకీరెడ్డి-చిరాగ్ జోడీ
థాయ్‌లాండ్ ఓపెన్

బ్యాంకాక్: భారత స్టార్ షట్లర్లు సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్ మరోసారి నిరాశపరిచారు. మహిళల సింగిల్స్‌లో ఏడో సీడ్ సైనా నెహ్వాల్ 20-16, 11-21, 14-21 తేడాతో సయాకా తకహాషి(జపాన్) చేతిలో ఖంగుతింది. 48 నిమిషాల పాటు మ్యాచ్ జరగ్గా.. ఆదిలో కాస్త తడబడ్డ సైనా... ఆ తర్వాత పుంజుకొని తొలి గేమ్‌ను 20-16తో అలవోకగానే చేజిక్కించుకుంది. ఇక రెండో గేమ్‌లో కనీస పోటీని కూడా ఇవ్వలేక ఏకంగా పది పాయింట్ల తేడాతో చేజార్చుకొని తీవ్రంగా నిరాశపరిచింది. నిర్ణయాత్మక తుది గేమ్‌లోనూ అవే తప్పిదాలు చేస్తూ 14-21తో కోల్పోయి.. తన కన్నా తక్కువ ర్యాంకు క్రీడాకారిణి చేతిలో సైనా ఓటమి పాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఐదోసీడ్ కిడాంబి శ్రీకాంత్ 21-11, 16-21, 12-21 తేడాతో కోసిత్ పెట్‌ప్రబాద్ చేతిలో ఓడిపోయాడు. కాగా సాయి ప్రణీత్ 21-18, 21-19తో మన దేశానికే చెందిన శుభాంకర్ డేను ఓడించి క్వార్టర్స్‌కు చేరాడు. కాగా, పారుపల్లి కశ్యప్, హెచ్‌ఎస్ ప్రణయ్ ఓడి నిరాశపరిచారు.

క్వార్టర్స్‌లోకి రెండు జోడీలు

డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి-చిరాగ్ శెట్టి జంట అదరగొట్టింది. ఆరో సీడ్ ఫజర్ అల్‌ఫైన్, అర్‌డియాంటో(ఇండోనేషియా) జోడీపై భారత ద్వయం 21-17, 21-19తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. మిక్స్‌డ్ డబుల్స్ రెండో రౌండ్‌లో రాంకీరెడ్డి-అశ్వినీ పొన్నప్ప ద్వయం 21-18, 21-19తో ఇకో ప్రత్యోయ, గిస్కా ఇస్లామీ(ఇండోనేషియా)పై విజయం సాధించింది. క్వార్టర్స్‌లో ఈ జోడీ మూడో సీడ్ యుట వతానాబే, అరిస హిగాషినో(జపాన్) ద్వయంతో తలపడనుంది. కాగా, ఇదే విభాగంలో ప్రణయ్ జెర్రీ చోప్రా, సిక్కిరెడ్డి ద్వయం ఓడి టోర్నీ నుంచి వైదొలిగింది.

బాక్సింగ్‌లో 4పతకాలు ఖాయం

న్యూఢిల్లీ: మగోమెడ్ సాలమ్ ఉమఖనోవ్ స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నలుగురు భారత బాక్సర్లు సెమీఫైనల్ చేరారు. రష్యా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీ మహిళల విభాగంలో ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత పూజా రాణి (75 కేజీలు), లవ్లీనా బొర్గోహెయిన్ (69 కేజీలు), ఇండియా ఓపెన్ పసిడి విజేత నీరజ్ (57 కేజీలు), జానీ (60 కేజీలు) క్వార్టర్స్‌లో సత్తా చాటి పతకం ఖాయం చేసుకున్నారు. క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా 5-0తో అనస్తాసియా సిగావే (రష్యా)పై.. పూజ 4-1తో లౌరా మమెద్కులోవా (రష్యా)పై విజయం సాధించగా.. అంతకుముందు నీరజ్ 4-1తో సయాన సగటేవ (రష్యా)పై.. జానీ 5-0తో అనస్తసియా ఒబుషెన్కోవా (బెలారస్)పై గెలిచి తుదిపోరుకు అడుగు దూరంలో నిలిచారు.

రేసు రసవత్తరం..

పోటీలో శాస్త్రితో సహా ఆరుగురు.. మొగ్గు ఎవరికనేది ఆసక్తికరం
రవినే కొనసాగిస్తారంటూ వార్తలు.. కపిల్ కమిటీ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం

ప్రపంచ కప్ సెమీఫైనల్లో టీమ్‌ఇండియా నిష్క్రమించిన వెంటనే ధోనీ రిటైర్మెంట్ అంశంతో పాటు తదుపరి ప్రధాన కోచ్ ఎవరు అనే విషయం తీవ్ర ఆసక్తి రేపింది. మహీపై ఇప్పటికే ఓ స్పష్టత రాగా ఇప్పుడు కోచ్ ఎంపికపైనే అందరి దృష్టి పడింది. అందునా ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న రవిశాస్త్రికి పోటీగా హేమాహేమీలు రంగంలోకి దిగడంతో పోరు రసవత్తరంగా మారింది. రాబిన్ సింగ్, లాల్ చంద్ రాజ్‌పుత్, టామ్ మూడీ, మైఖేల్ హెస్సన్ ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నట్టు స్పష్టం కాగా... 2011లో ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు కోచ్‌గా ఉన్న గ్యారీ కిర్‌స్టన్, లంక మాజీ కెప్టెన్ జయవర్ధనే కూడా బరిలో ఉన్నట్టు సమాచారం. కెప్టెన్ కోహ్లీ మొగ్గుచూపుతున్న రవిశాస్త్రినే తిరిగి కొనసాగిస్తారంటూ వార్తలు వస్తుండటంతో కపిల్‌దేవ్ కమిటీ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరి హెడ్‌కోచ్ పదవి ఎవరిని అదృష్టం వరిస్తుందో మరికొన్ని రోజుల్లో తేలనుంది.

శాస్త్రికే అవకాశమెక్కువ..!

టీమ్‌ఇండియా ప్రధాన కోచ్‌గా రవిశాస్త్రినే కొనసాగించవచ్చనే అంచనాలు ఎక్కువగా వినబడుతున్నాయి. రవిశాస్త్రి ఉంటే తమకు సంతోషకరమని కెప్టెన్ విరాట్ కోహ్లీ బాహాటంగా చెప్పగా.. అతడి అభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని సీఏసీ చీఫ్ కపిల్ దేవ్ అనడంతో ఈ వాదనలకు బలం చేకూరింది. అందునా అతడి హయాంలో భారత్ 70శాతం విజయాలను చూసింది. రెండు ఆసియా కప్‌లు సహా ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్ గెలిచి సత్తా చాటడం సహా ఆ ఫార్మాట్‌లో స్థిరంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నది. అయితే ఇటీవల ప్రపంచకప్ సెమీస్‌లో భారత్ ఓడిపోవడం సహా ఆట గాళ్లను అదుపు చేయలేకపోతున్నాడని వస్తున్న విమర్శలు రవిశాస్త్రికి ప్రతికూలంగా మారాయి.

తదుపరి ప్రధాన కోచ్‌గా ఎవరొస్తారనే అంశం అత్యంత ఆసక్తిగా మారింది. ప్రస్తుత కోచ్ రవిశాస్త్రికి పోటీగా మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్, శ్రీలంక మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనేతో పాటు కోచ్‌లుగా సుదీర్ఘ అనుభవమున్న రాబిన్ సింగ్, టామ్ మూడీ, లాల్‌చంద్ రాజ్‌పుత్, మైఖేల్ హెస్సన్ కూడా దరఖాస్తులు చేశారు. కపిల్‌దేవ్ నేతృత్వంలోని క్రికెట్ సలహా కమిటీ(సీఏసీ) ఎవరిని ఎంపిక చేయనుందనేది ఉత్కంఠగా మారింది.

మైఖేల్ హెస్సన్

న్యూజిలాండ్ జట్టుకు ఆరేళ్లకు పైగా కోచ్‌గా హెస్సన్ పని చేశాడు. 2015లో కివీస్ ఆయన నేతృత్వంలోనే ఫైనల్ వరకు చేరుకుంది. కివీస్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కాలంగా ఆయన కోచ్‌గా ఉన్న సమయాన్ని అభివర్ణిస్తారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవెన్ ప్రధానకోచ్‌గా మైఖేల్ ఉన్నాడు. గతంలో అర్జెంటీనా, కెన్యాతో పాటు కివీస్ దేశవాళీ క్రికెట్ జట్లకు కోచ్‌గా పని చేశాడు.

గ్యారీ కిర్‌స్టెన్

2011 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించడంతో పాటు దక్షిణాఫ్రికాకు పని చేసిన అనుభవం గ్యారీ కిర్‌స్టెన్‌కు ఉంది. ఐపీఎల్లోనూ ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు గతంలో ప్రస్తుతం, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హెడ్‌కోచ్‌గా పని చేశాడు. భారత మహిళల జట్టుకు కోచ్‌గా కూడా ఈ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడి పేరును పరిశీలించినా చివరికి డబ్ల్యూవీ రామన్ వైపే కపిల్ కమిటీ మొగ్గు చూపగా... మరి ఈసారి ఏమవుతుందో చూడాలి.

మహేళా జయవర్ధనే

అంతర్జాతీయంగా 20వేలకు పైగా పరుగులు... ఆటగాడిగా కావాల్సినంత అనుభవంతో పాటు 2014 టీ20 విశ్వటోర్నీ గెలిచిన శ్రీలంక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన చరిత్ర మహేళా జయవర్ధనేది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు కోచ్‌గా వ్యహరిస్తున్నాడు. అతడి హయాంలో మూడేళ్లలో ఆ జట్టు రెండు టైటిళ్లను కొట్టింది. దీంతోపాటు ఇంగ్లండ్‌కు కూడా బ్యాటింగ్ సలహాదారుడిగా మహేళా పనిచేశాడు. కోచ్‌గా ఎక్కువ అనుభవం లేకున్నా... జట్టు కూర్పు, కీలక సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటాడని జయవర్ధనేకు పేరుంది. టీమ్‌ఇండియాను ముందుకు నడిపేందుకు కావాల్సిన అన్ని లక్షణాలు అతడిలో పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నా... అంతర్జాతీయ జట్లకు కోచ్‌గా ఎక్కువ కాలం పని చేయకపోవడం అతడికి కాస్త ప్రతికూలాంశం.

రాబిన్ సింగ్

టీమ్‌ఇండియా మాజీ ఆల్ రౌండర్, వివిధ జట్లకు.. విభిన్న విభాగాల్లో కోచ్‌గా 15 ఏండ్ల అనుపమున్న రాబిన్ సింగ్ కూడా ప్రధాన కోచ్ పదవిపై గురిపెట్టాడు. భారత్ అండర్-19, ఇండియా-ఏ సహా హాంకాంగ్ జాతీయజట్టుకు అతడు గతంలో కోచ్‌గా చేశాడు. అలాగే టీమ్‌ఇండియాకు ఫీల్డింగ్ కోచ్‌గానూ ఏడాదికి పైగా వ్యవహరించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు కోచ్‌గా, ప్రస్తుతం బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న రాబిన్‌కు మెరుపు ఫీల్డర్‌గా పేరుండడం కలిసొచ్చే అంశం. ఇతడు కూడా భారత ప్రధాన కోచ్ స్థానంపై గంపెడాశలతో ఉన్నాడు.

టామ్ మూడీ

2005లో భారత ప్రధాన కోచ్ పదవికి ప్రయత్నించి గ్రేగ్ చాపెల్‌తో రేసులో వెనుకబడిన టామ్ మూడీ మరోసారి పోటీకి వచ్చాడు. 2007 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా శ్రీలంక నిలిచినప్పుడు టామ్ మూడీనే ఆ జట్టు ప్రధాన కోచ్. రెండేళ్ల పాటు ఆ జట్టుతో పని చేశాడు. అలాగే ఐపీఎల్‌లో గతంలో కింగ్స్ ఎలెవెన్‌కు... ఈ ఏడాది సీజన్ వరకు సన్‌రైజర్స్‌కు కోచ్‌గా వ్యవరించాడు. బిగ్ బాష్‌లోనూ పని చేశాడు.

లాల్‌చంద్ రాజ్‌పుత్

టీమ్‌ఇండియా మాజీ మేనేజర్ లాల్ చంద్ రాజ్‌పుత్ కూడా ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నాడు. ప్రస్తుతం జింబాబ్వే కోచ్‌గా ఉన్న ఆయన భారత ప్రధాన కోచ్ లేదా బ్యాటింగ్ కోచ్ స్థానంపై కన్నేశారు. ఆఫ్ఘనిస్థాన్‌కు సైతం ఏడాది పాటు కోచ్‌గా చేసిన అనుభవం ఆయన సొంతం. ప్రస్తుతం జరుగుతున్న గ్లోబల్ టీ20 కెనడా టోర్నీలో విన్నిపెగ్ హాక్స్‌కు కోచ్‌గా ఉన్నాడు. బింబాబ్వే జట్టును ఐసీసీ నిషేధించడంతో భారత జట్టు పదవిపై ఆయన గురిపెట్టాడు.

కోహ్లీ అభిప్రాయాన్ని గౌరవించాల్సిందే

కోల్‌కతా: ప్రధాన కోచ్ ఎంపికలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీతో సహా ఎవరి అభిప్రాయాన్ని అయినా గౌరవించాల్సిందేనని క్రికెట్ సలహాదారుల కమిటీ(సీఏసీ) చీఫ్ కపిల్‌దేవ్ అన్నాడు. ఈ విషయంలో సీఏసీ సభ్యురాలు శాంతా రంగస్వామి నిర్ణయంతో తాను ఏకీభవిస్తున్నట్లు కపిల్ చెప్పుకొచ్చాడు. చీఫ్ కోచ్ ఎంపిక విషయంలో ప్యానెల్ శాయశక్తులా కృషి చేస్తుందని అన్నాడు. ప్రస్తుత ప్రధాన కోచ్ రవిశాస్త్రితో సహా సహాయక సిబ్బంది నియామకం కోసం బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అయితే ఈస్ట్ బెంగాల్ క్లబ్ ఏర్పాటై 100 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కపిల్‌ను భారత్ గౌరవ్ పురస్కారంతో ఘనం గా సన్మానించారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గంగూ లీ, బైచుంగ్ భూటియా, సునీల్ ఛెత్రీ పాల్గొన్న ఈ కార్యక్రమం అనంతరం కపిల్ మీడియాతో మాట్లాడాడు. 'కోహ్లీతో సహా ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని మేము గౌరవిస్తాం. ఒక్కొకరికి ఒక్కో అభిప్రాయముంటుంది. వాటిని పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటాం. సామర్థ్యం మేరకు పనిచేస్తే ఇది అంత కఠినమైన పనిఏం కాదు' అని కపిల్ అన్నాడు. ఇదిలా ఉంటే ఈనెల మధ్య నాటికి కోచ్ ఎంపిక విషయంలో ఒక క్లారిటీ వచ్చే అవకాశముంది.

గురువారం కోల్‌కతాలో భారత మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్‌ను సన్మానిస్తున్న పశ్చిమ బెంగాల్ క్రీడా మంత్రి అరూప్ రాయ్

సీఏసీ నిర్ణయమే ఫైనల్

న్యూఢిల్లీ: కోచ్ ఎంపిక విషయంలో టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీకి తన అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు ఉందని ఇప్పటికే మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ పేర్కొనగా.. తాజాగా క్రికెట్ సలహాదారుల కమిటీ (సీఏసీ) సభ్యురాలు శాంతా రంగస్వామి కూడా అదే విషయాన్ని పేర్కొంది. కోహ్లీకి ఆ చాన్స్ ఉందని.. కానీ సీఏసీ నిర్ణయం మేరకే కొత్త కోచ్ నియామకం ఉంటుందని ఆమె స్పష్టం చేసింది. 'కోహ్లీ జట్టు కెప్టెన్. అతడికి తన అభిప్రాయం చెప్పే హక్కు ఉంది. కానీ సీఏసీ సభ్యులు చర్చించాక కొత్త కోచ్ నియామకం జరుగుతుంది'అని శాంతా రంగస్వామి తెలిపింది. 'మీడియా ద్వారా అన్షుమన్ గైక్వాడ్ వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. సీఏసీ సభ్యులం ముగ్గురం కలిసి చర్చించి భిన్న అనుభవం, జట్టు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొనే తుది నిర్ణయం తీసుకుంటాం'అని ఆమె పేర్కొంది.

శాంత

కోహ్లీని తొలగిస్తే మూర్ఖత్వమే : అక్తర్

న్యూఢిల్లీ : పరిమిత ఓవర్ల క్రికెట్‌కు భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మను నియమించాలన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ స్పందించాడు. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని తొలగిస్తే అది మూర్ఖమైన చర్య అవుతుందని అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ చానెల్‌లో గురువారం ఈ అంశంపై మాట్లాడాడు. 'కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ దాదాపు నాలుగేండ్లుగా ఉన్నాడు. అతడికి అత్యుత్తమ కోచ్, సిబ్బంది కావాలి. దాని వల్ల అతడు ఇంకా మెరుగవుతాడు. రోహిత్ మంచి కెప్టెన్ అనడంలో నాకేం సందేహాలు లేవు. ఐపీఎల్‌లోనూ అది రుజువైంది. అయితే ఎక్కువ కాలంగా కెప్టెన్‌గా ఉన్న కోహ్లీని కొనసాగించడమే మంచిది. విరాట్-రోహిత్ మధ్య గొడవలు ఉన్నాయన్న వాదనలు నిజం కాదని అనుకుంటున్నా' అని అక్తర్ అన్నాడు. ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమ్‌ఇండియా ఓడిపోయాక... పరిమిత ఓవర్ల ఫార్మాట్‌కు రోహిత్‌శర్మను సారథిని చేయాలనే డిమాండ్లు వినిపించిన సంగతి తెలిసిందే.



గుజరాత్ హ్యాట్రిక్

ఢిల్లీపై ఘనవిజయం

ముంబై: ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో గుజరాత్ ఫార్చూన్ జెయింట్స్ హ్యాట్రిక్ నమోదు చేసుకుంటే.. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ జయభేరి మోగించిన దబంగ్ ఢిల్లీ సీజన్‌లో తొలి పరాజయం చవిచూసింది. గురువారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఫార్చూన్ జెయింట్స్ 31-26తో దబంగ్ ఢిల్లీపై విజయం సాధించింది. గుజరాత్ తరఫున జీబీ మోరె (9 పాయింట్లు), రోహిత్ గులియా (8 పాయింట్లు) రాణించగా.. దబంగ్ ఢిల్లీ తరఫున నవీన్ కుమార్ సూపర్-10 సాధించాడు. నవీన్‌కు బెస్ట్ రైడర్, జీబీ మోరెకు బెస్ట్ డిఫెండర్ అవార్డులు దక్కాయి. లీగ్‌లో ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లాడిన ఢిల్లీ 16 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి చేరగా.. గుజరాత్ 15 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

సూపర్ స్మిత్

సెంచరీతో ఆదుకున్న మాజీ కెప్టెన్
ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 284
బ్రాడ్‌కు 5 వికెట్లు
యాషెస్ తొలి టెస్టు

స్మిత్ (144)

**పునరాగమనం అంటే ఎలా ఉండాలో..
ప్రతికూల పరిస్థితుల్లో ఎలా పోరాడాలో..
కష్టకాలంలో సహచరుల్లో ఎలా స్ఫూర్తి నింపాలో..
ఛీకొట్టిన నోళ్ల తోటే ఎలా మన్ననలందుకోవాలో..**

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఆచరణలో చేసి చూపించాడు. 17 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ ఆసీస్‌ను అసమాన పోరాటంతో పోటీలోకి తెచ్చాడు. 122/8తో నిలిచిన కంగారూలు తొలి రోజు ఆఖరుకు 284 పరుగులు చేయగలిగారంటే అదంతా స్మిత్ చలువే. సహచరులంతా చేతులెత్తేసిన చోట ఒంటరి పోరాటంతో జట్టు స్కోరులో 50 శాతానికి పైగా పరుగులు చేసిన మాజీ కెప్టెన్ తనపై పడ్డ చీటర్ ముద్రను చెరిపేసుకునే యత్నం చేశాడు.

బర్మింగ్‌హామ్: ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఘనంగా ఆరంభమైంది. 142 ఏండ్ల టెస్టు చరిత్రలో తొలిసారి నంబర్ల జెర్సీలతో బరిలోకి దిగిన ఆటగాళ్లు.. ప్రేక్షకులతో కిక్కిరిసిన మైదానం.. చిక్కినట్టే చిక్కి చేజారిన ఆధిక్యం.. వెరసి అభిమానులకు సంప్రదాయ క్రికెట్‌లోని అసలు సిసలు మజాను అందించాయి. గురువారం ఇక్కడి ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ప్రారంభమైన యాషెస్ తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 284 పరుగులకు ఆలౌటైంది. స్టీవ్ స్మిత్ (144; 16 ఫోర్లు, 2 సిక్సర్లు) అద్భుత శతకంతో ఆకట్టుకోగా.. పీటర్ సిడిల్ (44), హెడ్ (35) రాణించారు. ఇంగ్లండ్ పేసర్లు బ్రాడ్ (5/86), వోక్స్ (3/58) ధాటికి ఒక దశలో 122 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన ఆసీస్‌ను స్మిత్ ఆదుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి 2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది. బర్న్స్ (4 బ్యాటింగ్), రాయ్ (6 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

దెబ్బకొట్టిన బ్రాడ్

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాకు ఆరంభంలో ఏది కలిసిరాలేదు. డేవిడ్ వార్నర్ (2) నాలుగో ఓవర్లో పెవిలియన్ చేరగా.. కాసేపటికే బాన్‌క్రాఫ్ట్ (8) అతడిని అనుసరించాడు. ఈ రెండు వికెట్లు బ్రాడ్ ఖాతాలోకే వెళ్లాయి. వన్‌డౌన్‌లో వచ్చిన ఖవాజా (13)ను వోక్స్ ఔట్ చేయడంతో ఆసీస్ 35 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత భుజానెత్తుకున్న స్మిత్ నాలుగో వికెట్‌కు హెడ్‌తో కలిసి 64 పరుగులు జతచేశాడు. హెడ్‌ను ఔట్ చేసిన వోక్స్ కాసేపటికే వెడ్ (1)ను కూడా వెనక్కి పంపాడు. పైన్ (5), ప్యాటిన్సన్ (0), కమిన్స్ (5) ఇలా వచ్చి అలా వెళ్లడంతో ఆసీస్ 23 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయింది.

గోడకట్టిన స్మిత్

ఇంగ్లిష్ పేసర్ల జోరు చూస్తుంటే.. మరి కాసేపట్లోనే కంగారూల ఇన్నింగ్స్ ముగిసేలా కనిపించినా.. క్రీజులో పాతుకు పోయిన స్మిత్ తలొగ్గలేదు. 119 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్న అతడు.. మరో 65 బంతుల్లోనే రెండో ఫిఫ్టీ కొట్టాడు. తొమ్మిదో వికెట్‌కు 88 పరుగులు జోడించాక సిడిల్ ఔటైనా.. లియాన్ (12) అండగా సెంచరీ పూర్తి చేసుకున్న స్మిత్ ఆ తర్వాత మరింతగా రెచ్చిపోయాడు. చివరి వికెట్‌కు జోడించిన 74 పరుగుల్లో స్మిత్ ఒక్కడే 59 రన్స్ కొట్టడం విశేషం. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ రెండు ఓవర్లు ఆడి వికెట్ కోల్పోకుండా తొలి రోజు ఆట ముగించింది.

సౌండ్‌పేపర్ స్ట్రోక్

బాల్ ట్యాంపరింగ్ ఉదంతం అనంతరం తొలిసారి టెస్టు ఆడిన ఆస్ట్రేలియా ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, బాన్‌క్రాఫ్ట్‌కు బర్మింగ్‌హామ్‌లో చేదు అనుభవం ఎదురైంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సమయంలో పెద్ద ఎత్తున అభిమానులు 'సౌండ్ పేపర్లు'చూపుతూ కంగారూలను గేలి చేసే ప్రయత్నం చేశారు. వార్నర్ ఔటై పెవిలియన్ చేరుతున్న సమయంలో స్టేడియంలోని ఇంగ్లండ్ అభిమానులు బిగ్గరగా అరుస్తూ గోలగోల చేశారు. బాన్‌క్రాఫ్ట్ వెనుదిరుగుతున్నప్పుడూ ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. మ్యాచ్ ఆరంభానికి ముందు ఇరు దేశాల ఆటగాళ్లు జాతీయగీతాలాపనకోసం మైదానంలోకి వచ్చిన సమయంలోనూ అభిమానులు హద్దు మీరి ప్రవర్తించారు. 'ఇంగ్లండ్ చాంప్స్.. ఆసీస్ చీట్స్'అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. అవహేళన చేశారు.

SPDCL JLM-2000 Posts
SPDCL JPO-25 Posts
SPDCL/NPDCL Jr.Asst-500 Posts
Free Demo:4-8-19 @9 A.M.
PRASAD ACADEMY
RTC Cross Road & Dilsukhnagar, Hyd
7674059298/9912682522

S.I & కానిస్టేబుల్స్
S.I.& కానిస్టేబుల్స్ పరీక్షలలో అత్యధిక ర్యాంకులు, ఫలితాలు సాధించింది భాగ్యనగర్ కానిస్టేబుల్స్ మాత్రమే
భాగ్యనగర్ కానిస్టేబుల్స్
చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
040-66338639, 040-24064477

సెన్సెక్స్	నిఫ్టీ
37,018	10,980
463	138

ముడి చమురు (బ్రెంట్) 60.96 డాలర్లు

మార్కెట్లకు ఫెడ్ దెబ్బ

- సెన్సెక్స్ 463, నిఫ్టీ 138 పాయింట్లు పతనం
- 5 నెలల కనిష్ఠ స్థాయికి సూచీలు
- పేలవమైన ఆర్థిక గణాంకాలతోనూ అమ్మకాల ఒత్తిడి

ముంబై, ఆగస్టు 1: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఒకానొక దశలో 750 పాయింట్లకుపైగా దిగజారగా, చివరకు కోలుకుని 462.80 పాయింట్ల పతనంతో 37,018.32 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ సైతం ఇంట్రా-డేలో 223 పాయింట్లు క్షీణించి ఆఖర్లో 138 పాయింట్లు పడిపోయి 11 వేల స్థాయికి దిగువన 10,980 వద్ద నిలిచింది. దీంతో 5 నెలల కనిష్ఠానికి సూచీలు నష్టపోయినట్టైంది. ఈ ఏడాది మార్చి ఆరంభం నుంచి ఈ స్థాయికి రావడం ఇదే తొలిసారి. దేశీయ స్థూల ఆర్థిక గణాంకాలు పేలవంగా నమోదైన నేపథ్యంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతలపై చేసిన వ్యాఖ్యలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దశాబ్దానికిపైగా కాలంలో తొలిసారిగా బుధవారం వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ పావు శాతం తగ్గించినప్పటికీ.. ఇప్పుడప్పుడే ఇక తగ్గించబోమన్న సంకేతాలను ఇచ్చారు. ఇది ప్రపంచ మార్కెట్లను కుంగదీసింది. ఆ ప్రభావం భారతీయ మార్కెట్లపైనా కనిపించింది.

ఆరంభం నుంచీ నష్టాలే

ఉదయం ఆరంభం నుంచే నష్టాల్లో కదలాడిన సూచీలు.. మధ్యాహ్నానికి భీకర నష్టాల్లో కూరుకుపోయాయి. ప్రారంభంలో సెన్సెక్స్ 206 పాయింట్లు, నిఫ్టీ 16 పాయింట్లు పడిపోగా, మధ్యాహ్నం సెన్సెక్స్ 750, నిఫ్టీ 220 పాయింట్లకుపైగా నష్టపోయాయి. అయితే ముగింపు సమయానికి కోలుకోవడంతో సగటు మదుపరి కాస్త తేరుకున్నాడు. కాగా, జూన్‌లో ఎనిమిది కీలక రంగాల ప్రదర్శన మందగించి 0.2 శాతం స్వల్ప వృద్ధికే పరిమితమైంది. ఇది మదుపరులకు ఏమాత్రం రుచించలేదని నిపుణులు మార్కెట్ సరళిని విశ్లేషించారు. దీనికితోడు ప్రభుత్వ ద్రవ్యలోటు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.4.32 లక్షల కోట్లకు చేరడం మదుపరులను ఆందోళనకు గురిచేసింది. ఈ ఆర్థిక సంవత్సరం (2019-20) బడ్జెట్ అంచనాలో ఇది 61.4 శాతానికి సమానం కావడం గమనార్హం. ఇక ఆసియా ప్రధాన మార్కెట్లలో జపాన్ మినహా చైనా, హాంకాంగ్, దక్షిణ కొరియా సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్ల లోనూ మిశ్రమ స్పందన కనిపించింది. అమెరికా స్టాక్ మార్కెట్లూ నష్టాల్లోనే ముగిశాయి. బీఎస్ ఈలో మెటల్, టెలికం, టెక్నాలజీ, ఐటీ, బ్యాంకింగ్, క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రీస్, రియల్టీ, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్, ఎఫ్ఎంసీజీ, పవర్, ఆటో రంగాల షేర్లు 3.37 శాతం వరకు నష్టాలకు లోనయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, యుటిలిటీస్ షేర్లు మాత్రం 0.51 శాతం మేర లాభపడ్డాయి. షేర్ల వారీగా చూస్తే వేదాంత అత్యధికంగా 5.55 శాతం నష్టపోగా, టాటా మోటర్స్, ఎస్బీఐ, యెస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ షేర్లు 4.50 శాతం వరకు కోల్పోయాయి. అయితే మారుతి సుజుకీ, పవర్ గ్రిడ్, రిలయన్స్, బజాజ్ ఆటో, హీరో మోటోకార్ప్, హెచ్‌యూఎల్, ఎన్టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. 1.86 శాతం మేర పుంజుకున్నాయి.

తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు

దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ లేదా ఎఫ్ఐఐ) తమ పెట్టుబడులను వెనుకకు తీసుకుంటూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రకటన నాటి నుంచి ఎఫ్ఐఐలు అమ్మకాల బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.20 వేల కోట్లు) ఉపసంహరించుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెబుతున్నాయి. గత నెల 5న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2019-20)గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సంపన్నులపై పన్నులను పెంచడం.. విదేశీ మదుపరులకు మింగుడు పడలేదు. ఇది వరుస పెట్టుబడుల ఉపసంహరణకు దారితీసింది. ఈ ప్రవాహం ఇలాగే కొనసాగుతుండగా, స్టాక్ మార్కెట్లూ అదే స్థాయిలో నష్టాలకు లోనవుతున్నాయి.

ఐదు వారాల కనిష్ఠానికి రూపాయి

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 వారాల కనిష్ఠాన్ని తాకింది. గురువారం రూపాయి విలువ 27 పైసలు పడిపోయి 69.06 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్ల పతనం నేపథ్యంలో డాలర్‌కు డిమాండ్ పెరిగిందని ఫారెక్స్ ట్రేడింగ్ వర్గాలు మార్కెట్ సరళిని అభివర్ణించాయి. గురువారం ట్రేడింగ్‌లో రూపాయి మారకం విలువ గరిష్ఠ స్థాయి 69.01గా నమోదైతే, కనిష్ఠ విలువ 69.20గా నమోదైంది. చివరకు 69.06 వద్ద నిలిచింది. జూన్ 27 తర్వాత రూపాయి మారకం విలువ ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం.

వన్నె తగ్గని పసిడి

రెండో త్రైమాసికంలో 13 శాతం పెరిగిన డిమాండ్.. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదికలో వెల్లడి

ముంబై, ఆగస్టు 1: భారత్‌లో పసిడి కొనుగోళ్లు మళ్లీ ఊపందుకున్నాయి. ప్రస్తుత సంవత్సరం రెండో త్రైమాసికం(ఏప్రిల్-జూన్ మధ్యకాలం)లో భారత్‌లో 213.2 టన్నులకు డిమాండ్ నెలకొన్నదని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్(డబ్ల్యూజీసీ) వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో ఉన్న 189.2 టన్నులతో పోలిస్తే 13 శాతం అధికమని పసిడి డిమాండ్‌పై విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. విలువ పరంగా చూస్తే 17 శాతం అధికమై రూ.62,422 కోట్లకు చేరుకున్నది. గతేడాది ఇది రూ.53,260 కోట్లుగా ఉన్నది. వరుసగా రెండు నెలలపాటు బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో డిమాండ్ అంతకంతకు పెరిగింది.. ఆభరణాల విక్రయ సంస్థలు భారీగా ప్రకటనలను జారీ చేయడం కూడా పరోక్షంగా దోహదం చేసింది' అని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోమసుందరం తెలిపారు. పసిడి నాణేలు డిమాండ్ ఐదేండ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. పసిడిపై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తారని అనుకున్న అందరికి ఆశలను వమ్ము చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని అమాంతం పెంచడంతో ముందస్తుగా కొనుగోళ్లు జరిపారు.

ప్రపంచవ్యాప్తంగా కొనసాగిన డిమాండ్

ప్రపంచవ్యాప్తంగా పసిడికి డిమాండ్ కొనసాగుతున్నది. గత త్రైమాసికంలో అంతర్జాతీయంగా 1,123 టన్నుల వినిమయం జరిగిందని డబ్ల్యూజీసీ వెల్లడించింది. పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు అత్యధికంగా కొనుగోళ్లు జరుపడం, పసిడిపై పెట్టుబడులు పెట్టేవారు పెరుగడం ఇందుకు కారణమని నివేదిక విశ్లేషించింది. క్రితం ఏడాది 980 టన్నులుగా ఉన్నది.

నివేదికలోని పలు అంశాలు

- ఆభరణాల డిమాండ్ ఏడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగి 168.60 టన్నులకు చేరుకున్నది. విలువ పరంగా చూస్తే 17 శాతం అధికమై రూ.49,380 కోట్లుగా నమోదైంది.
- 44.5 టన్నుల విలువైన పసిడిపై పెట్టుబడులు పెట్టారు. క్రితం ఏడాదితో పోలిస్తే 13 శాతం అధికం. విలువపరంగా చూస్తే రూ.13,040 కోట్లు
- బంగారం రీసైక్లింగ్ 18 శాతం అధికమై 37.9 టన్నులకు చేరింది.
- వీటిలో రిజర్వు బ్యాంకే 17.7 టన్నులను కొనుగోలు చేసింది. గతేడాది ఇది 8.1 టన్నులగా ఉన్నది.
- ప్రస్తుత ఏడాది తొలి ఆరు నెలల్లో పసిడి డిమాండ్ 9 శాతం పెరిగి 372.2 టన్నులకు చేరుకున్నది.
- అక్షయ తృతీయ సందర్భంగా బంగారానికి అనుహ్యంగా డిమాండ్ నెలకొన్నది.
- ప్రస్తుత సంవత్సరంలో పసిడి డిమాండ్ 750 నుంచి 850 టన్నుల మధ్యలో ఉండనున్నదని అంచనా.

హైదరాబాద్‌లో అమెజాన్ అతిపెద్ద గిడ్డంగి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: దేశంలోనే అతిపెద్ద పుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ విస్తరణ కోసం జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికాకు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా ప్రకటించింది. ప్రస్తుత పుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపించి ఉండగా, దీనికి అదనంగా 1.89 లక్షల చదరపు అడుగులమేర విస్తరిస్తున్నారు. దీంతో అమెజాన్‌కు రాష్ట్రంలో 8.50 లక్షల చదరపు అడుగులకుపైగా స్థలంలో మూడు పుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసినట్లు అవుతుంది. ఈ సందర్భంగా అమెజాన్ ఆసియా పుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ ఉపాధ్యక్షులు అఖిల్ సక్సేనా మాట్లాడుతూ.. భారతదేశంలో అమ్మకాలు, కొనుగోళ్ల విధానాన్ని మార్చాలన్న తమ లక్ష్యానికి అనుగుణంగా నిరంతరం మౌలిక సదుపాయాలు, డెలివరీ నెట్‌వర్క్‌లో పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పారు. దీనివల్ల డెలివరీ వేగం పెరగడంతోపాటు వినియోగదారులు, అమ్మకందారులకు మరింత సంతృప్తి లభిస్తుందన్నారు. ఈ అతిపెద్ద సెంటర్‌ను ఏర్పాటు చేయడం వల్ల మరింత మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ సీఈవో అమన్ కపూర్ మాట్లాడుతూ.. అమెజాన్ తమతో భాగస్వామ్యాన్ని విస్తరిస్తున్నందుకు ఆనందంగా ఉన్నట్లు, తాము నాణ్యతకు, ఉన్నత స్థాయి కార్యనిర్వహణకు కట్టుబడి ఉన్నామనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు.

జీఎస్టీ వసూళ్లు రూ.1.02 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) వసూళ్లు స్వల్పం గా పెరిగాయి. గత నెలకుగాను రూ.1.02 లక్షల కోట్ల మేర వసూలైనట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.96,483 కోట్లతో పోలిస్తే 5.8 శాతం అధికమని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా జూన్ నెలలో జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల కంటే తక్కువగా రూ. 99,939 కోట్లు వసూలయ్యాయి. గత నెలలో వసూలైనదాంట్లో సెంట్రల్ జీఎస్టీ కింద రూ.17,912 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ కింద రూ.25,008 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.50,612 కోట్లు(దిగుమతులపై వసూలైన రూ.24,246 కోట్లు కలుపుకొని) వసూలయ్యాయి. అలాగే సెస్ రూపంలో రూ. 8,551 కోట్లు వచ్చాయి. జూన్ నుంచి జూలై చివరినాటికి 75.79 లక్షల జీఎస్టీఆర్ 3బీ రిటర్నులు దాఖలు చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది.



శ్రావణ సంబరాలు! Jul 27 - Aug 31.

బంగారు నగలపై తరుగులో 1% తగ్గింపు

Lalithaa®

100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్

లక్షలాది డిజైన్లు!

ఆగస్టు 31 వరకు. త్వరపడండి! సరికొత్త డిజైన్లు!

ఎన్నో ప్రత్యేకతలు కలిగిన శ్రావణ మాసంలో మీ ఇంట బంగారు సిరులపంట పండాలన్నదే నా ఆశ. అందుకే మా అత్యంత తక్కువ తరుగు నుంచి ఇంకా 1% తరుగు తగ్గించాం. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు ఇంకా ఎక్కువ గ్రాముల బంగారాన్ని పొందవచ్చు. ఇది మా వద్ద ఉన్న విస్తృతశ్రేణి నగలకు వర్తిస్తుంది.

నేను ఎప్పుడూ చెప్పేవిధంగా దయచేసి మా ధరలను నాలుగైదు షోరూంలలో పోల్చిచూడండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే అక్కడే నగలు కొనండి.

చాలా వరకు వెండి వస్తువులకు మజూరి లేదు!

లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

www.lalithaajewellery.com

నగలు కొనడం ఎలా?.. అన్న విషయంపై రూపొందించిన పుస్తకం మా షోరూంలో ఉచితంగా లభ్యమవుతుంది.

హైదరాబాద్ - సోమాజిగూడ: 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా. ఫోన్: 040 - 6748 6677.

కూకట్‌పల్లి : 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.

విజయవాడ : 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, సిద్ధార్థ నగర్, సిద్ధార్థ క్యాటరింగ్ కాలేజ్ ఎదురుగా. ఫోన్: 0866-2481133.

వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.

రాజమహేంద్రవరం : 20-25-3, కోరుకొండ రోడ్, కంబాల చెరువు, మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300.

తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్కోరోడ్, (V.V. మహల్‌రోడ్) ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.

చెన్నై • తిరువళ్లూరు • గుడియాత్తం • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్

నమస్తే తెలంగాణ
జిందగీ
శుక్రవారం 2 ఆగస్టు 2019 WWW. NTNEWS.COM /nt.zindagi

సూపర్.. అనార్కలీస్!

పాత సినిమాల్లో మెరిసిన అనార్కలీస్.. ఇప్పుడు మళ్లీ కొత్త రూపు సంతరించుకుంటున్నాయి.. ఈ అవుట్‌ఫిట్ పాతదే అయినా.. ఫ్యాషన్ ప్రపంచంలో మగువల మనసును దోచేస్తున్నాయి.. ఓ చెలీ.. అనార్కలీ అని పాడుకొనేలా.. యువతుల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయి.. ఎలాంటి అకేషన్లలోనైనా సూపర్‌గా మెరిసే.. అనార్కలీస్ ఫ్యాషన్ ఈ వారం మీకోసం..

సింపుల్ అండ్ స్వీట్‌గా కనిపించేందుకు ఈ డ్రెస్ వేయాల్సిందే! ఎర్రని ఇక్కత్ ఫ్యాబ్రిక్‌ని లాంగ్ గౌన్‌గా కుట్టాం. దీనికి డ్యాన్సింగ్ డాల్స్ వచ్చిన కాటన్ ఫ్యాబ్రిక్‌ని బార్డర్‌గా వేశాం. స్లీవ్స్‌కి కూడా ఇదే మెటీరియల్ వాడడంతో సూపర్ లుక్ సొంతమైంది.

కొన్ని కలర్ కాంబినేషన్స్ చూడగానే ఆకట్టుకునేలా ఉంటాయి. అందులో ఇది ఒకటి. సీ గ్రీన్ కలర్ సెమీ సిల్క్‌మీద గోల్డెన్ జరీ బుటీస్ వచ్చాయి. దీనికి ఎర్రని జరీ బార్డర్‌ని జత చేశాం. పైన కూడా ఎర్రని పట్టు ఫ్యాబ్రిక్‌ని ఎంచుకున్నాం. స్లీవ్స్‌కి బార్డర్ ఫ్యాబ్రిక్‌నే ఉపయోగించాం. మధ్యలో వచ్చిన బటన్స్ డ్రెస్ అందాన్ని రెట్టింపు చేశాయి. ఈ అనార్కలీ లాంగ్ ఫ్రాక్‌లో సూపర్‌గా మెరిసిపోతారు.

గ్రీన్ కలర్ ప్యూర్ పట్టుని అనార్కలీ మోడల్‌లో లాంగ్ గౌన్‌గా డిజైన్ చేశాం. కింద ఎక్కువ కలీస్‌లా కుట్టి.. రెడ్ కలర్ పట్టు పెద్ద బార్డర్‌ని జత చేశాం. డ్రెస్ మొత్తం జరీ బుటీస్ వచ్చాయి. స్లీవ్స్‌కి కూడా బార్డర్ మెటీరియల్‌ని అటాచ్ చేశాం. మధ్యలో పెద్ద బటన్స్ డ్రెస్‌కి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి.

పువ్వుల్లో దాగున్న.. అంటూ ఈ డ్రెస్ వేసుకొని పాడుకోవాల్సిందే! పింక్ కలర్ ఫ్లోరల్ ప్రింట్ వచ్చిన మెటీరియల్‌ని అనార్కలీ మోడల్ లాంగ్ గౌన్‌గా కుట్టాం. దీనికి అక్కడక్కడ చిన్న చిన్న స్టోన్స్ ఇచ్చాం. పైన పర్పుల్ కలర్ పట్టు ఫ్యాబ్రిక్‌ని జత చేశాం. దీని మీద మల్టీ కలర్స్‌తో థ్రెడ్ వర్క్ చేశాం. కాలర్ నెక్ డ్రెస్‌కి హైలైట్‌గా నిలిచింది.

గ్రీన్.. యెల్లో కలర్ ఆర్గంజాని కలీస్‌తో అనార్కలీ లాంగ్ ఫ్రాక్ కుట్టాం. దీనికి యాంటిక్ గోల్డెన్ బార్డర్‌ని జత చేశాం. పైన పింక్ కలర్ పట్టుని ఇచ్చాం. స్లీవ్స్‌కి యాంటిక్ మెటీరియల్‌ని ఉపయోగించాం. నెక్, స్లీవ్స్ దగ్గర సీక్వెన్స్ వర్క్‌తో, స్టోన్స్‌ని జత చేసి కుట్టడంతో సూపర్‌గా కనిపిస్తున్నది.

సుప్రజాదేవి చలసాని
ఫ్యాషన్ డిజైనర్
మధురాస్ డిజైనర్ స్టూడియో
ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్
ఫోన్ : 9052903953
www.facebook.com/madhurasboutique

తలసేమియాకు పరిష్కారమేంటి?

అడుగండి చెబుతా

మాకు తొమ్మిదేళ్ల బాబు ఉన్నాడు. వాడికి చురుకుదనం తక్కువ. వయసుకు తగ్గ ఎదుగుదల కూడా లేదు. ఎప్పుడూ అలసిపోయినట్టు కనిపిస్తాడు. చిన్న విషయానికే కోప్పడతాడు. డాక్టర్‌ను సంప్రదిస్తే తలసేమియా వ్యాధి అన్నారు. అసలిది మా అబ్బాయికి ఎలా వచ్చిందో? దీనికి తగిన చికిత్స ఏంటో మాకు తెలువదు. దీనికి పరిష్కారమేంటి? దయచేసి తెలపగలరు.

- వై. రేణుక, సంగారెడ్డి

డాక్టర్ గణేష్ జైషెట్వార్
సీనియర్‌హెమటో ఆంకాలజిస్ట్
యశోద హాస్పిటల్స్
సోమాజిగూడ

తలసేమియా వ్యాధి జన్యుపరంగా వస్తుంది. ఇది రక్తంలో ఏర్పడుతుంది. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోపోరిసిస్ అనే పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చు. సాధారణంగా ఈ వ్యాధి బారినపడిన చిన్న పిల్లల్లో ఎదుగుదల సరిగ్గా ఉండదు. ఎర్ర రక్త కణాల లోపం వల్ల ఇలా జరుగుతుంది. ఆరోగ్యవంతమైన ఎర్ర రక్తకణాల వృద్ధికి కారణమైన హిమోగ్లోబిన్ స్వతహాగా తయారు కాదు. దీంతో ఐరన్ శాతం తగ్గి వారిలో ఎదుగుదల మందగిస్తుంది. ఇక మీ అబ్బాయి విషయంలో ఇది ఏ స్థాయిలో ఉందనేది పరీక్షలు చేసి నిర్ధారించాలి. ఒకవేళ తలసేమియా మైనర్‌స్టేజ్‌లో ఉంటే రెగ్యులర్‌గా రక్తకణ మార్పిడి అవసరం ఉండదు. మందులతోనే నార్మల్ స్టేజ్‌కి తీసుకురావచ్చు. అలా కాకుండా తలసేమియా మేజర్ స్టేజ్‌లో ఉంటే మాత్రం కచ్చితంగా 2 లేదా 4 వారాలకోసారి రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఎక్కించిన రక్తంలో ఉండే ఐరన్ శాతాన్ని బట్టి ఈ రక్తమార్పిడి ఆధారపడి ఉంటుంది. గుండె, లివర్‌లో రక్తం ఎక్కువ శాతం నిల్వ ఉంటుంది. వీటికి ఐరన్ హాని కలిగిస్తుంది. దీంతో ఆ అవయవాలు పూర్తిగా పడిపోయి మరణానికి దారితీస్తుంది. కాబట్టి రక్త మార్పిడి తర్వాత శరీరంలోని ఐరన్ శాతాన్ని పరీక్షించుకోవాలి. బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స విధానం ద్వారాదీ నిని పరిష్కరించుకోవచ్చు.

ఆరోగ్యవంతమైన జీవితం కోసం..

పర్యావరణాన్ని కాపాడడానికి చాలామంది చాలా రకాలుగా ప్రయత్నిస్తుంటారు. అందరిలానే వీరు సేంద్రియ పద్ధతిలో పండ్లు, కూరగాయలు పండిస్తూ ఆదర్శంగా నిలిచారు. వీరి సాగుకు ఓ ప్రత్యేకత కూడా ఉందంటున్నారు.

తిరువోత్రియూర్‌కు చెందిన 57 ఏండ్ల పోలిన్ సాధారణమైన జీవితాన్ని గడుపుతున్నది. ఈ జీవితానికో పరమార్థం కూడా ఉండాలని అనుకున్నది. ఇంట్లోని ఏ వ్యర్థ పదార్థాన్ని బయట పడేయకుండా వాటిని భద్రంగా దాచింది. అవి ఎలాంటివంటే.. పాడయిన కూరగాయలను చిన్న ముక్కలుగా కట్ చేసి ఎండబెట్టేది. కోడిగుడ్ల పెంకులను మెత్తగా పొడి చేసేది. ఈ రెండింటినీ కలిపి ఎరువుగా తయారు చేయడం మొదలుపెట్టింది. దీన్ని కూరగాయల మొక్కలకు, పండ్ల మొక్కలకు వాడింది. అయితే ఈ పదార్థాలను కూడా.. విరిగిన ప్లాస్టిక్ బకెట్స్, పాలిథీన్ బ్యాగుల్లో పది రోజుల వరకు నిల్వ ఉంచేది. ఆ తర్వాత ఈ ఎరువును వేరే కుండీలోనికి మార్చేది. అందులో 30 నుంచి 45 రోజులు ఉంచితే మొక్కలకు సరిపోయే ఎరువుగా తయారువుతుంది. పోలిన్ గార్డెన్‌లో దానిమ్మ చెట్లు, టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ, బెండకాయ ఇతర కూరగాయల మొక్కలు పెంచడం స్టార్ట్ చేసింది. ఇదంతా ఆమె ఒక్కదానితో సాధ్యం కాలేదు. దీనికి పోలిన్ భర్త సహకారం ఎంతో ఉంది. వీరిద్దరూ కలిసి సేంద్రియ పద్ధతిలో ఈ పంటలను పండిస్తున్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకొని ఆ నీటినే మొక్కలకు వాడడం వీరి ప్రత్యేకత. ఇలా వారిద్దరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపడమే కాకుండా పర్యావరణానికి కూడా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

జామ తిందామా?

ఎరుపు, తెలుపు రంగు గుజ్జుతో ఉండే జామను ఇష్టపడని వారు ఉండరు. వగరు, పులుపుతో కూడిన తియ్యని రుచి కలిగిన జామ ఈ సీజన్‌లో ఎక్కువగా దొరుకుతాయి. పెరటి చెట్టుగా భావించే జామలో అనేక పోషకాలున్నాయి.

- జామ పండ్లలో పీచు, విటమిన్– ఎ, విటమిన్ సి, ఫోలిక్ ఆమ్లాల శాతం చాలా ఎక్కువ. పొటాషియం, కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. కమలాపండులో దొరికే సి విటమిన్‌తో పోలిస్తే ఓ జాంపండులో దొరికే సి విటమిన్ శాతం నాలుగు రెట్లు ఎక్కువ.
- డయేరియా, డీసెంట్రీ, గ్యాస్ట్రోంటరైటస్ వంటి వ్యాధుల్ని అరికట్టే గుణం జామ కాయలు, పండ్లలో ఉంది. మలబద్ధక సమస్య ఉన్న వారికి ఇది మంచి మందుగా పనిచేస్తుంది. ఈ కాయల్లోని పీచు కారణంగా కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి.
- బరువు తగ్గడానికి జామ దోహదపడుతుంది. ఇందులోని కార్బోహైడ్రేట్లు జీర్ణం కావడానికి సమయం పడుతుంది. దాంతో పొట్ట త్వరగా నిండిపోతుంది. ఆకలి వేయడానికి సమయం పడుతుంది. రోజూ ఓ దోర జాంపండు తింటే డయాబెటిస్, ప్రొస్టేట్ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు.
- బాగా జలుబు, దగ్గు ఉన్నప్పుడు జామ ఆకుల డికాక్షన్ తాగితే త్వరగా తగ్గుతుంది. జామకాయలు, ఆకుల్లో ఉండే యాస్ట్రింజెంట్లు చర్మానికి మంచి టానిక్‌లా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల చర్మం మెరుపుని సంతరించుకుంటుంది.
- పచ్చి జామకాయల జ్యూస్‌ను ఒంటికి పట్టిస్తే చర్మం శుభ్రపడి కాంతివంతమవుతుంది. పైగా వీటిల్లో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల వల్ల వృద్ధాప్య లక్షణాలు నెమ్మదిస్తాయి. వీటిలో ఉండే పీచు కారణంగా కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి.

విశ్వాసం.. అభిమానం..

చాలామందికి పెంపుడు జంతువులే మంచి ఫ్రెండ్స్. వాటినే ఎక్కువ ఇష్టపడతారు. ఎంతలా అంటే భాగస్వామిని ఇష్టపడడం కంటే ఎక్కువ పెంపుడు జంతువులనే ఇష్టపడుతారట. ఈ విషయం ఇటీవల ఓ సర్వేలో తేలింది.

పెంపుడు జంతువులు మనిషికి ఆత్మీయుల్లా మారాయి. ఈ నేపథ్యంలోనే అమెరికాకు చెందిన ఆన్ ఆర్గానిక్ డాక్ ట్రీట్ కంపెనీ ఒక సర్వే నిర్వహించింది. పెంపుడు కుక్కలను వాటి యజమానులు ఎంత ఇష్టపడుతున్నారో సర్వే చేసింది. ఈ సర్వేలో ఆశ్చర్యాన్ని కలుగజేసే స్పందనలు వచ్చాయి. 52శాతం మంది వారి భాగస్వాముల కంటే పెంపుడు కుక్కలనే ఎక్కువ ఇష్టపడుతారని చెప్పారు. వాటికి హత్తుకోవడం, కిస్ చేయడం ఇష్టంగా చేస్తారట. భాగస్వామికంటే ఎక్కువ పెంపుడు కుక్కలకే ఎక్కువ హగ్గులు, ముద్దులు పెడతారట. వాటితోనే కలిసి నిద్రపోవడానికి ఇష్టపడుతారు. పెంపుడు జంతువులే తమకు మంచి ఫ్రెండ్స్ అని 94శాతం మంది తేల్చిచెప్పారు. జీవితంలోకి ఎవరు వచ్చినా, ఎవరు వెళ్లినా బాధపడం కానీ పెట్స్ దూరం అయితే మాత్రం తట్టుకోలేమని చెప్పారు. మానసిక ప్రశాంతతకు, ఒత్తిడి దూరం అవ్వడానికి పెట్స్ ఎంతో సహాయపడుతాయని చెప్పుకొచ్చారు.

నమస్తే తెలంగాణ
చింతన
[కరీంనగర్]
శుక్రవారం 2 ఆగస్టు 2019

పర్వదినాలు

- శ్రావణమాసం ప్రారంభం (నేటి నుంచి)
- నాగచతుర్థి/ చవితి (4వ తేది)
- నాగుల పంచమి, గరుడ పంచమి, కల్కి జయంతి, సామవేద ఉపాకర్మ, తొలి శ్రావణ సోమవారం (5వ తేది)
- శ్రావణ మంగళ గౌరీవ్రతం ప్రారంభం (6వ తేది)

ఇలా చేద్దాం

శాస్త్రీయ ఆరాధన

నాగుల పంచమి సందర్భంగా పాములను పూజించడం మంచి పద్ధతే. అయితే, పూజ పేరుతో పాములు నివాసముండే పుట్టల్లో పాలు పోయడం మాత్రం కరెక్టు కాదని ఆధునిక ఆధ్యాత్మిక వేత్తలు అంటున్నారు. ఎందుకంటే, పాములు పాకుడు జంతువులు (reptiles). క్షీరదాల (mammals) వలె పాలు తాగాలన్న కోర్కె వాటికి ఉండదు. 'దాహం వేస్తే నీళ్లు తాగుతాయి కానీ, పాములు అసలు పాలు తాగవని' శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పుట్టలు నిండిపోయేలా పాలు పోయడం, వాటిలోకి పసుపు కుంకుమ వంటి పూజాద్రవ్యాలు వేయడం వంటి పనులవల్ల వాటిలో నివాసముండే పాములు తదితర జీవులకు నష్టమేకాక, ఊపిరాడదు. దీనికన్నా ఎవరి ఇండ్లలో వారు పుట్టమన్నుతో కృత్రిమపుట్టను తయారుచేసుకొని అందులో కాసిన్ని పాలు పోస్తూ 'పాముకు ప్రతీక'గా పూజించడం ఉత్తమం. ఇటువంటి శాస్త్రీయ ఆరాధన పట్ల ప్రకృతికీ మేలు జరుగుతుంది. నిజం పాములకు పాలతో అభిషేకం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదేమో. దీనికన్నా గుళ్లలోని నాగదేవతల విగ్రహాలను పూజించడం మరింత ఉత్తమం.

మంచిమాట

నీ గురించి నువు అధికంగా మాట్లాడకు. అహంకారాన్ని మించిన శత్రువు నీకు లేదు. ఇతరులపట్ల దయ చూపండి. అహింసను మించిన పరమధర్మం లేదు. మన ఋషులు, ధార్మిక గ్రంథాలను విశ్వసించండి.

-సద్గురు విజయ్ కృష్ణ గోస్వామి (గోసాజీ)

నేడు జయంతి, జీవితకాలం: 1841-99

మల్లాది వెంకట కృష్ణమూర్తి | తీర్థయాత్ర | 15

నర్మద పరిక్రమ

నదీమతల్లిని లువెత్తు దర్శనం!

(గత సంచిక తరువాయి)

అది కొత్తగా కట్టిన గెస్ట్‌హౌజ్. మేం బస చేసిన విశ్రాంతి గృహాల్లో ఇదొక్కటే ఆధునిక సౌకర్యాలు కలది. చౌకనే కాక ఆధునిక సౌకర్యాలు ఉండే గజానన్ మహారాజ్ గెస్ట్‌హౌజ్‌లు మహారాష్ట్రలో చాలా పుణ్యక్షేత్రాల్లో ఉన్నాయి. పండరీపురానికి వెళ్లినప్పుడు అక్కడున్న వీరి గెస్ట్‌హౌజ్‌ని చూశాను.

దేశాయ్ బస్ దిగి ఆఫీసులోకి వెళ్లి వచ్చి ముగ్గురు- నలుగురికి కలిపి ఓ గది తాళం చెవులు ఇచ్చారు. ఆ రోజు ప్రోగాం, 'మర్నాడు ఉదయం ఎప్పుడు సిద్ధం అవాలి' అన్న కార్యక్రమం చెప్పారు. అంతా మా సామానుతో గదుల్లోకి వెళ్లాం.

* * *

మా పరిక్రమ మొదలయ్యాక నర్మద నదిని దాటకూడదు. మర్నాడు ఉదయం మా పరిక్రమ మొదలవుతుంది. కాబట్టి, నదిని దాటి ఓ చిన్న ద్వీపంలో ఉన్న ఓంకారేశ్వరుణ్ణి దర్శించుకోవడం ఆ రోజే జరగాలి. ఓంకారేశ్వర్ 'ఓం' ఆకారంలో గల చిన్న ద్వీపం. నర్మద ఈ ద్వీపాన్ని చుట్టుముట్టే ముందు 30 మీటర్ల ఎత్తయిన కొండ శిఖరాల మధ్య నుంచి వస్తూ, పెద్ద గులాబీ రంగురాళ్లమీద నుంచి, 10 మీటర్ల ఎత్తునుంచి కిందకు దూకుతుంది. దాన్ని 'ధర్ది జలపాతం' అంటారు. చుట్టుపక్కల రాళ్లమీద గీతల (ధరీలు) వల్ల ఆ జలపాతానికి ఆ పేరు వచ్చింది. అక్కడి గుహల్లో మనుషులు నివసిస్తున్నారు. ఈ ద్వీపంలోని అతి ప్రముఖ ఆలయం ఓంకారేశ్వర్. ఇది పన్నెండు జ్యోతిర్లింగాల్లో ఒకటి. పక్కనే మాంధాత పర్వతం మీద ఒక రాజు కట్టించిన పెద్ద రాజమహల్ ఉన్నది.

ఇక్కడి అతిప్రాచీన మందిరం 10వ శతాబ్దానికి చెందింది. చక్కగా చెక్కిన ముఖద్వారం దగ్గర మీటరున్నర ఎత్తుగల ఏనుగు విగ్రహం ఉన్నది. ఈ ఆలయం సమీపంలోని సూరజ్‌కుండ్ గేట్‌దగ్గర 3 మీటర్ల ఎత్తయిన భీమార్జునుల విగ్రహాలు అటు ఇటు కనిపిస్తాయి. భక్తులు కొన్ని గంటల్లో ఓంకారేశ్వర్ ద్వీపానికి ప్రదక్షిణ



త్రిభి: సారస్వతం తోయం సప్తాహేన తు యామూనామ
సద్య: పునాతి గంగేయం దర్శనా దేవ నర్మదం
-స్కంధ పురాణం

భావం: యమునా నదినీటిలో ఏడుసార్లు, సరస్వతీ నదినీటిలో మూడు సార్లు, గంగానదిలో ఒక్కసారి స్నానం చేస్తే పవిత్రం అవుతాం. కానీ, నర్మద నదీజల దర్శనంతోనే పవిత్రం అవుతాం.

చేస్తారు. దారిలో చాలా ప్రాచీన ఆలయాలు, చిన్న పెద్ద ఆశ్రమాలు, కుటీరాలు, వాటిలో నివసిస్తూ భక్తి భావంతో భజనలు చేసే సాధువులు కనపడతారు.

అరగంట తర్వాత అంతా మా గెస్ట్‌హౌజ్‌కి ఐదు నిమిషాల దూరంలో ఉన్న నర్మదా నది సమీపానికి చేరుకొన్నాం. దారిలో రతి సతి అనే పాతికేళ్ల లోపు యువతి వచ్చింది. 'తన అత్త, మేనమామలు వృద్ధాప్యంలో అతికష్టం మీద తీర్థయాత్రలు చేయడం చూశానని, ఎప్పటికైనా తనూ చేయాలనుకొన్నానని, అందుకే ఆగకుండా ఒంట్లో ఓపిక ఉన్నప్పుడే చేయాలని ఈ తీర్థయాత్రకు వచ్చానని' ఆమె చెప్పింది. నేనామెను అభినందించాను. ఎందుకంటే, యుక్తవయసులో ఇలాంటి తీర్థయాత్రలు చేసే సద్బుద్ధి చాలామందికి ఒక పట్టాన కలగదు. ముఖ్యంగా ముంబై యువతకు!

ఎదురుగా దాదాపు 200 అడుగులకు పైగా విశాలంగా వున్న నర్మద నది కనబడింది. అదే మా తొలి నర్మద నదీ దర్శనం. నది కనపడగానే నేను దానికి నమస్కరించి, 'మా పరిక్రమకు అనుమతిని ఇచ్చి, దాన్ని విజయవంతం చేయమని' కోరాను. నదికి ఎడమ, కుడివైపు కాలినడక కోసం రెండు వంతెనలు ఉన్నాయి. ఎదురుగా చిన్న ద్వీపంలో అట్టే ఎత్తులేని కొండమీద కనపడే తెల్లటి ఆలయ గోపురం. నదికి అటు, ఇటు రెండు రేవుల్లో పడవలు ఆగి ఉన్నాయి.

పడవల వాళ్లు మమ్మల్ని చుట్టుముట్టారు. ప్రభు వాళ్లతో మాట్లాడారు. తలకి అయిదు రూపాయలు ఇచ్చి అవతలి ఒడ్డుకు రెండు పడవల్లో నర్మదని నాలుగైదు నిమిషాల్లో దాటాం. అవతలి రేవు పక్కనుంచి ఉన్న మెట్లమీద దాదాపు 200 అడుగుల ఎత్తున ఉన్న ఓంకారేశ్వర్ ఆలయానికి చేరుకొన్నాం.

ఆఖరి మెట్టు కూడా ఎక్కాక ఎదురుగా ఉన్న ద్వారాన్ని దాటి కుడివైపు తిరిగితే లోపల గర్భగుడిలో నల్లటి చిన్న శివలింగం దర్శనం ఇచ్చింది. దాని పానవట్టంలో సదా నీళ్లుంటాయి. అన్ని కాలాల్లో దానిలో నీరు ఒకే స్థాయిలో ఉండడం అద్భుతం. వెనుకాల నల్లటి శిలతో చెక్కిన నర్మదా మాత విగ్రహం!

అక్కడినుంచి మళ్లీ కుడివైపు బయటకు వెళ్లే ఇంకో ద్వారం ఉంది. అందులోంచి బయటకు వెళ్తే ఎదురుగా పైకప్పున్న విశాలమైన ఖాళీస్థలం. అక్కడ పూజలు, యజ్ఞాలు చేస్తుంటారు. దాని పిట్టగోడ ఆవల కింద నర్మదనది, మేము పడవ దిగిన రేవు, అవతల ఎక్కిన రేవు, కుడి- ఎడమవైపు వంతెనలు కనిపించాయి. గుళ్లో అట్టే రద్దీ లేదు. అక్కడ కూర్చుని కొద్దిసేపు శివపంచాక్షరీ జపం చేసుకొన్నాను.

-సశేషం

వేళా విశేషం

రానున్న బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేకవ్యాసం

అల్లాహ్ అద్భుతం!

భవబంధాన్ని మించిన భక్తి తత్పరత



కన్న తల్లిదండ్రులను మించిన దేవుళ్లుండరు. మరి, సృష్టినే సృష్టించిన భగవంతుడి పట్ల మనం ఇంకెంత కృతజ్ఞులమై ఉండాలి? అనంతమైన ఆరాధనతో ఆత్మసమర్పణను చాటిన అపురూప సందర్భం అది. ఆ మహోన్నత భక్తి ప్రపత్తి ముందు రక్తసంబంధం కూడా మూగబోయింది.

దివ్య ఖురాన్ ఇబ్రహీం ప్రవక్తను మహోన్నతంగా గౌరవించింది. 'అల్లా' ఆదేశాలను పూర్తి విశ్వాసంతో, అత్యంత భక్తి ప్రపత్తులతో ఆయన పాటించిన విధానం అద్భుతం, అనితర సాధ్యం. ఈ ఆధ్యాత్మిక వైభవాన్ని గుర్తు చేసేదే 'బక్రీద్'. భగవంతుని పట్ల భక్తులకు ఉండవలసిన అనన్య సామాన్యమైన ఆరాధన- సమర్పణ భావానికి, తోటివారి పట్ల మానవులు చూపవలసిన త్యాగనిరతికి ఘనమైన ప్రతీకగా ముస్లిం సోదరులు ఈ పండుగను ఎంతో వేడుకగా జరుపుకొంటారు.

మనుషులు పాపకార్యాలకు దూరంగా ఉండాలనే గొప్ప సందేశాన్నిస్తున్నదే 'బక్రీద్' పండుగ (Eid-Ul-Adha). ఈ ప్రబోధం కులమతాలకు అతీతంగా వర్తించేది. ప్రపంచ మానవులందరికీ, మరీ ముఖ్యంగా అల్లాను విశ్వసించే ముస్లింలకు ఇదొక తిరుగులేని దర్మప్రబోధం. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో జీవిస్తూ, దైవాదేశాలను విధిగా పాటిస్తూ, తోటి మానవుల పట్ల దయ, ప్రేమ, సౌభ్రాతృత్వాలతో మెలగాలనీ సూచిస్తున్నది. అహంకారం, దుర్మార్గాలను దరి చేరనీయక, మంచి మనసు, గొప్ప సంస్కారం, సౌజన్యాలతో భూమిపై శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలన్నదే ఇందులోని పరమార్థం.

''ఇబ్రహీం (Abraham) ప్రవక్త ఎంతో దయార్ద్ర హృదయుడు, మంచివాడు. అందుకే, ఎన్నో సుగుణాలు గల ఆయనను నా స్నేహితుని (Khalilullah) గా ఎన్నుకొన్నాను'' అని దివ్య ఖురాన్ గ్రంథంలో అపర కరుణామయుడు, చరాచర జగత్తుకు సృష్టికర్త అయిన 'అల్లా' పేర్కొన్నాడు. 'అల్లా' అంటే ముస్లింల దేవుడని చాలామంది భావిస్తారు. అరబిక్ భాషలో భగవంతుడిని 'అల్లా' అంటారు. తనకెంతో ప్రీతిపాత్రుడైన ఇబ్రహీంను భగవంతుడు అనేక విధాలుగా పరీక్షింప దలిచాడు. ఇందులో ఇబ్రహీం విజేతగా నిలిచిన వైనం అత్యంత ఆసక్తికరం.

వేల సంవత్సరాల క్రితం అంటే ఇబ్రహీం ప్రవక్త జీవించిన కాలంలో మానవ సమాజం సంచార జాతులుగా నివసించేది. తన కోసం ఓ ప్రార్థనా మందిరాన్ని (Kaaba) నిర్మించవలసిందిగా భగవంతుడు ఇబ్రహీం ప్రవక్తను, అతని కుమారుడు ఇస్మాయిల్ (Eshmayeel) ప్రవక్తను ఆదేశించాడు. భగవంతుని ఆదేశానుసారంగా ఇబ్రహీం, ఇస్మాయిల్ ప్రవక్తలు ఇద్దరూ కాబా ప్రార్థనా మందిరాన్ని నిర్మించారు. ఆ తర్వాతే ఇబ్రహీం ప్రవక్తకు అసలు పరీక్ష మొదలైంది.

''ప్రభూ! నీ ఆదేశం మేరకు నేను, నా కుటుంబీకులు, నా జాతివారు అందరం ఈ కాబా పరిసరాల్లోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నాం. కానీ, ఈ ప్రదేశం చెట్లు, పచ్చదనాలకు అవకాశం లేని బంజరు భూమి. కనుక, నీ చల్లని చూపుతో ఈ పరిసరాలను అనేక రకాల పండ్ల చెట్లు, తోటలు, వనాలతో పచ్చదనం పరివ్యాపించేలా చేయి. అలాగే, నిత్యం నీ ప్రార్థనా మందిరాన్ని దర్శించుకొని ప్రార్థనలు చేసే నీ భక్తుల కోసం ఈ ప్రదేశాన్ని అభివృద్ధి పరచు. విశ్వాసుల హృదయాలకు శాంతిని ప్రసాదించు'' అని ఇబ్రహీం ప్రవక్త వినమ్రంగా భగవంతుణ్ణి వేడుకొన్నాడు. అనుకొన్నట్టుగానే అంతా జరిగింది. ఇంతలో భగవంతుడు ప్రవక్తకు తనదైన పరీక్ష పెట్టాడు.

ఇబ్రహీం ప్రవక్తకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య పేరు బీబీసారా. ఆమె కుమారుడు ఇసాక్ ప్రవక్త. ఆయన రెండవ భార్య బీబీ హాజిరా కుమారుడు ఇస్మాయిల్ ప్రవక్త. ఇబ్రహీం ప్రవక్త తొలి సంతానం ఇస్మాయిల్. అందువల్ల తన కుమారుడు ఇస్మాయిల్ పట్ల తండ్రికి వెలకట్టలేని ప్రేమానురాగాలు. ఆ రాత్రి ఇబ్రహీం కలలో అనుకోని సంఘటన జరిగింది. అల్లా ఆదేశానుసారం తాను తన ప్రియకుమారుడు ఇస్మాయిల్‌ను ఓ పర్వత ప్రాంతంలో నేలపై పడుకోబెట్టి, అతని శిరస్సును ఖండిస్తున్నట్టు కలగన్నాడు. 'అది కల' అని తెలిసినా దైవాదేశాన్ని నిజం చేయాలనుకొన్నాడు ఇస్మాయిల్ ప్రవక్త. తండ్రి మనసు తెలిసిన ఇస్మాయిల్ పితృవాక్పాలనకు సిద్ధమయ్యాడు. తండ్రీకొడుకుల ఈ త్యాగనిరతికి దేవుడు సైతం దిగివచ్చాడు.

ఇస్మాయిల్ శిరస్సును ఛేదించడానికి ఇబ్రహీం ప్రవక్త సిద్ధమైనాడు. సరిగ్గా అదే సమయంలో భగవంతుడు తన మహిమతో ఇస్మాయిల్ స్థానంలో ఓ గొర్రె పొట్టేలును ఉంచాడు. సదరు గొర్రె పొట్టేలు శిరస్సును వధించిన తర్వాతే అసలు విషయం ఇబ్రహీం ప్రవక్తకు తెలిసింది. ''ఇబ్రహీం.. నేను పెట్టిన పరీక్షలో నువు గెలిచావు. ఈ పరీక్షలో ఓ భాగమైన నీ కలను నిజం చేశావు. నా ఆదేశాన్ని తుచ తప్పకుండా పాటించావు. ఆ విధంగా నాకెంతో ప్రీతిపాత్రుడవు అయినావు. నీ కుటుంబంపై, నీ వంశీకులపై నేను అంతులేని దయను ప్రసరింపజేస్తాను'' అన్న అల్లా మాటలకు ఇబ్రహీం హృదయం పులకించిపోయింది. అలా మానవాళికి ఒక మహోన్నత త్యాగంలోని పరమార్థం బోధపడింది.

ఇబ్రహీం ప్రవక్త వంశీకులందరూ ప్రవక్తలు, చక్రవర్తులే (King Saul, King David, King Solomen). ఇస్మాయిల్ ప్రవక్త వంశీకులైన మహమ్మద్ ప్రవక్తతోపాటు యావత్తు ముస్లిం సోదరులంతా ఆ ఘటనను భగవంతుడి ఆదేశంగానే విశ్వసించారు. ఈ మేరకు అప్పట్నుంచీ త్యాగనిరతికి ప్రతీకగా 'బక్రీద్'ను జరుపుకుంటున్నారు.

-షేక్ రఫీ

పవిత్ర కాబా దర్శన వేళ!

ప్రతి ముస్లిం తన జీవితకాలంలో తప్పనిసరిగా హజ్ యాత్రను ఆచరించడం అనాదిగా ఒక పవిత్ర సంప్రదాయంగా వస్తున్నది. హజ్ యాత్రికులు బక్రీద్ పండుగకు ముందుగానే పవిత్ర మక్కా నగరం చేరుకొంటారు. అక్కడ భగవంతుడి ప్రార్థనా స్థలమైన కాబా చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఇబ్రహీం- ఇస్మాయిల్ ప్రవక్తలు ఇరువురూ కలిసి నిర్మించిన ఆ పవిత్ర ప్రార్థనా ప్రదేశం ఇవాళ అంతర్జాతీయంగా సుప్రసిద్ధమైంది. ఏటా లక్షలమంది ముస్లిం భక్తులు మక్కా నగరంలోని పవిత్ర కాబాను దర్శించుకొంటారు. అక్కడి ప్రార్థనా మందిరపు గోడ ముందు భాగంలో స్వర్గం నుండి భగవంతుని ద్వారా వచ్చినట్లుగా భావించే ఒక పవిత్రమైన శిల (Sang-E-Aswath) నిక్షిప్తమై ఉంది. కాబాప్రదక్షిణస మయంలో యాత్రికులు ఆ రాయిని భక్తి పూర్వకంగాచు ంబిస్తారు.

కల్కిదేవుని స్ఫూర్తితో..

కల్కి జయంతి సందర్భంగా..

జ్ఞానదృష్టి

కృత(సత్య), త్రేతా, ద్వాపర మూడు యుగాల తర్వాత ఇటీవలె మొదలైన కలియుగం ముగింపుతో కాలం ఆగిపోదు. మళ్లీ మరో కాలచక్ర ఆవృత్తం మొదలవుతుంది. ధర్మం కూడా

కాలం ఎంత అజరామరమో ధర్మమూ అంతే. 'యుగానికో ధర్మం' అన్నది చెల్లుబాటు కాదు. ఏ యుగానికైనా ఒక్కటే ధర్మం. ఒక్కటే పరమార్థం. కాలచక్రం వంటిదే ధర్మాచరణా కూడా.

దీనితోపాటు ప్రయణిస్తుంటుంది. సుసంపన్నమైన భారతీయ (హైందవ) ఆధ్యాత్మిక జ్ఞానసంపదలో ధర్మానిది అత్యంత కీలక పాత్ర. పై మూడు యుగాలలోని అవతారమూర్తుల వలనే ప్రస్తుత యుగానికీ అత్యంత ఆరాధ్యదైవం కల్కి! ఎందుకంటే, మరో కొత్త, సముత్కృష్ట కాలానికి శ్రీకారం చుట్టేది ఆయనే కాబట్టి. ఎందువల్లో మిగిలిన అవతారాలకు వచ్చినంత ప్రాధాన్యం కల్క్యావతారానికి ఇంకా రాలేదు. ముఖ్యంగా వేదాలలో దీని గురించిన ప్రస్తావన లేదని కొందరు ఆధ్యాత్మిక వేత్తలు అంటారు.

అంతమాత్రాన కల్కి అవతార గాథను వట్టి కట్టుకథగా కొట్టిపారేయగలమా? శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో ఇది చివరిది అని, ద్వాపర యుగం ముగింపులోకి వచ్చిన వేళ, శ్రీకృష్ణుని నిర్యాణానంతరం కలి (కాలపు) దృష్టి మొదలైందనడానికి కావలసిన ఆధారాలు 'మహాభారతం'లో ఉన్నట్టు చెప్తారు. అలాగే, 'గరుడ పురాణం' ప్రకారం కూడా ఇది 10వ అవతారం. శ్రీమద్భాగవతంలో పేర్కొన్న మొత్తం 25 అవతారాలలో దీనిని 22వదిగా పేర్కొన్నారు. ఇంతేకాదు, విష్ణు, అగ్ని, పద్మ పురాణాలలోనూ కల్కి భగవానుని పుట్టుపూర్వోత్తరాలు ఉన్నాయి. కలియుగాంతంలో ఆఖరకు సాధువులలోనూ దైవచింతన నశిస్తుందని, పాపం, అధర్మం పెచ్చుమీరి పోతాయని, అప్పుడు కల్కి అవతరించక తప్పదని వేద పండితులు అంటారు.

కలియుగం మొదలై ఇప్పటికి 5,120 సంవత్సరాలవుతున్నట్టు పంచాంగకర్తలు నిర్ధారించారు. వారి అంచనా ప్రకారం అసలు, ప్రస్తుత సృష్టి వయసు 195,58,85,120 (సుమారు 196 కోట్లు) సంవత్సరాలు. ఈ లెక్కన హిమాలయ సానువుల నట్టనడుమ, అద్భుత శంభాల నగర ఆవిర్భావానికి ఇంకా చాలాకాలమే ఉంది. అయినంత మాత్రాన, ఆ కల్కి భగవానుని ఇప్పట్నుంచే మనం ఎందుకు ఆరాధించకూడదు? ఒకే ఒక్క పాదంతో నడిచే ధర్మదేవత నడకను అడుగడుగునా ఎప్పటి కప్పుడు సంరక్షించుకోవలసిన బాధ్యత సద్గుణసంపన్నులైన మానవులందరిపైనా లేదా? ఆయన స్ఫూర్తితో సర్వపాప కృత్యాలను, సకల అధర్మకార్యాలను ఎవరికి చేతనైనంతలో వారు ఎదుర్కోవడంలో తప్పేమీ లేదు.

-సావధాన శర్మ

జీవనవేదం



ఏ రాజులైతే ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుంటారో వారు సూర్యుని లాంటి దేదీప్యమానమైన శరీరాన్ని, ఆత్మను కలిగి ఉంటారు. సూర్యుణ్ని మేఘాలు ఎలాగైతే జయించలేవో అలాగే, ధర్మాత్ములైన సభాపతులను శత్రువులూ జయించలేరు.

-ఋగ్వేదం

సుడోకు

డైలీ సుడోకు 109 సమాధానం

5	6	8	1	9	3	7	4	2
4	3	7	2	6	8	5	1	9
1	2	9	7	4	5	6	8	3
8	1	4	6	5	2	3	9	7
3	7	6	9	8	1	2	5	4
2	9	5	4	3	7	1	6	8
7	5	2	8	1	9	4	3	6
9	4	1	3	2	6	8	7	5
6	8	3	5	7	4	9	2	1

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు - 110

9		6						
					3	9		
		3	4	6			5	7
4					7	1	8	3
2	1	7	6					5
6	3			4	5	8		
		2	8					
						7		6

ట్వీట్

ఇదేనండీ.. సాహోలో నా కొత్త స్టైల్!

ప్రభాస్ @PrabhasRaju

ప్రభాస్‌ను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నవారి సంఖ్య

14,36,536

కామన్‌మ్యాన్ వాయిస్

ఏవేవో చాలెంజ్‌లు చేసే బదులు ఒక మొక్కను పెట్టే చాలెంజ్.. దాన్ని పెంచే చాలెంజ్.. ఇంకుడు గుంత తీసే చాలెంజ్.. ఆకలి తీర్చేది.. సర్కారు బడి పిల్లలకు పుస్తకాలు ఇచ్చేది.. గ్రాండ్ పేరెంట్స్ ప్రేమను పొందేలాంటి దేదైనా చాలెంజ్ పెట్టండి.. స్వీకరించండి బావుంటుంది!

- Anala Mekala

పెద్దలు అన్నట్టు.. ప్రస్తుత బంధాలన్నీ ఆర్థిక సంబంధాలే!

- Kareem MA

వీరులకు మరణం ఉండదు. వారి మరణం భౌతికమే కానీ వారు సేవ చేసిన ప్రజల గుండెల్లో ఎప్పుడూ బతికే ఉంటారు!

- Vijay Thadeboina

వైరల్ వీడియో

దునియా మొత్తం స్మార్ట్‌ఫోన్లలోనే ఉంటుందని తెల్సుకున్న గంగవ్వ టచ్‌ఫోన్ కోసం వెళ్లింది. సేల్స్‌గర్ల్ 'తెలుగు రాదు' అంటది. పక్కనే ఉన్న ఆర్ఎక్స్100 కార్తికేయ నవ్వుతడు. తర్వాత ఏమైంది? చూడండి ఈ ట్రెండింగ్ వీడియో!

Gangavva Smartphone Shopping | Guna 369 Promotion | My Village Show comedy

Total views : 69,944+

Premiered on 31 Jul 2019

విప్లవమే జీవితం

'జార్జిరెడ్డి' చిత్రంలో సందీప్‌మాధవ్

విప్లవమే శ్వాసగా, సమస మాజస్థాపన కోసం స్వప్నించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి జీవిత చరిత్ర వెండితెరపై దృశ్యమానమవుతున్నది. జీవన్‌రెడ్డి ('దళం' ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ మాధవ్ టైటిల్ రోల్‌ని పోషిస్తున్నాడు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను గురువారం విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ '1965 నుంచి 75 వరకు ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్న ప్రతి విద్యార్థికి జార్జిరెడ్డి గురించి తెలుసు. విప్లవోద్యమ నాయకుడిగా అసాంఘిక శక్తులపై అలుపెరుగని పోరాటం చేసిన ఆయన చిన్న వయసులోనే ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురయ్యారు. ఈ తరానికి జార్జిరెడ్డి ధైర్యసాహసాల్ని తెలియజెప్పే ఉద్దేశ్యంతో ఈ చిత్రాన్ని రూపొందించాం. 60, 70దశకం నాటి రాజకీయ, సామాజిక పరిస్థితులకు అద్దంపట్టేలా ఈ సినిమా ఉంటుంది. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి' అని చెప్పారు. సత్యదేవ్, దేవిక, మనోజ్‌నందన్, చైతన్యకృష్ణ, శత్రు, తిరువీర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సుధాకర్ యెక్కంటి, సంగీతం: సురేష్ బొబ్బిలి, నిర్మాత: అప్పిరెడ్డి, రచన-దర్శకత్వం:జీ వన్‌రెడ్డి.

సినిమా రంగంలో వుండే కిక్కే వేరు!


రూపేష్‌కుమార్ చౌదరి

'పోలీస్‌లంటే నాకు చాలా ఇష్టం. గౌరవం. వృత్తి నిర్వహణలో వారు ఎన్నో ఒడిదుడుకుల్ని అధిగమించి సామాన్య ప్రజలకు రక్షణగా నిలుస్తుంటారు. చిన్నతనం నుంచి నటుడిగా మారితే పోలీస్ పాత్రలో నటించాలనుకున్నాను. అది తొలి చిత్రానికే లభించడం ఆనందంగా వుంది. 'టెంపర్' చిత్రంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రని చాలా ఇష్టపడతాను. ఆ పాత్రకు ఆయన ప్రాణం పోశారు' అన్నారు హీరో రూపేష్‌కుమార్ చౌదరి. ఆయన నటిస్తున్న చిత్రం '22'. శివకుమార్. బి దర్శకుడు. నేడు హీరో రూపేష్‌కుమార్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న వ్యాపార వేత్త. ఆయనకు బిజినెస్‌లో సపోర్ట్‌గా వుండేవాడిని. నటన అంటే నాకు అమితాసక్తి. ఆ ఆసక్తి వల్ల నటుడిని కావాలని ప్రయత్నించాను. కానీ అవకాశం రాలేదు. ఆ సమయంలోనే ఆనీ దర్శకుడు శివకుమార్‌ను పరిచయం చేశారు. ఇద్దరం కలిసి వెబ్ సిరీస్ చేశాం. చిత్రీకరణ పూర్తయింది. బిజినెస్ దశలో వుంది. ప్రస్తుతం శివకుమార్ దర్శకత్వంలో '22' అనే పేరుతో ఓ సినిమా చేస్తున్నాం. చిత్రీకరణ జరుగుతోంది. వ్యాపార రంగం కన్నా సినిమా రంగంలో వుండే కిక్కే వేరు. వైజాగ్ సత్యానంద్ వద్ద నటనలో శిక్షణ తీసుకున్నాను. ఆ తరువాతే సినిమా అంగీకరించాను. దర్శకుడు శివకుమార్ తొలిచిత్ర దర్శకుడిగా అనిపించలేదు. అన్ని విభాగాలపై మంచి పరిజ్ఞానం వున్న యువ దర్శకుడు. దర్శకుడిగానే కాకుండా ఒక స్నేహితుడిలా, సోదరుడిలా నాకు అన్ని విధాలా సపోర్ట్ చేస్తున్నాడు. సినిమా కోసం అందరం చాలా కష్టపడుతున్నాం. మా కష్టం రేపు సినిమా విడుదలయ్యాక ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. ఈ సినిమాతో నటుడిగా నాకు మంచి గుర్తింపు లభిస్తుందనే నమ్మకముంది' అన్నారు.

'ప్రతి సినిమా నాకు ప్రత్యేకమే. నేను సినిమాల్లోకి వచ్చి ఐదేళ్లు పూర్తయింది. ఇక నుంచి నచ్చిన కథల్ని ఎంచుకుని సినిమాలు చేయాలని, తప్పటడుగులు వేయకూడదని నిర్ణయించుకున్నాను. సక్సెస్, ఫెయిల్యూర్ అనేది మన చేతుల్లో వుండదు' అన్నారు బెల్లంకొండ శ్రీనివాస్. ఆయన నటించిన చిత్రం 'రాక్షసుడు'. రమేష్‌వర్మ పెన్మెత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

రీమేక్ చేసి చెడగొట్టారనే పేరు రాకూడదు!


బెల్లంకొండ శ్రీనివాస్

'రాక్షసన్' రీమేక్‌ని ఎంచుకున్నారు?

ఇదొక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఈ సినిమా ప్రారంభించిన తరువాత ఇందులో చూపించిన సంఘటనల గురించి పేపర్లలో చాలా వార్తలు చదివాను. ఇలాంటి కథల్ని డైరెక్ట్‌గా చెబితే ప్రేక్షకులు చూడరు. కానీ కొత్త పంథాలో చెబితే మాత్రం చూస్తారు. ఈ చిత్రంలో చర్చించిన అంశం నచ్చడంవల్లే ఈ సినిమా చేశాను. ఓ సినిమా ఆరు గంటలకు ప్యాకప్ అంటే దాని ప్రభావం నుంచి బయటికి వచ్చేసేవాడిని కానీ ఈ సినిమా విషయంలో మాత్రం ప్యాకప్ చేప్పేసినా ఆ మూడ్‌లోనే ఉండిపోయాను. నల్లమలుపు బుజ్జిగారికి ఇద్దరమ్మాయిలు. వాళ్లు చిన్నతనం నుంచి నా చేతుల్లోనే పెరిగారు. ఈ సినిమా చేస్తున్నప్పుడు అలాంటి పరిస్థితుల్లో వీళ్లు వుంటే పరిస్థితి ఏంటనిపించింది.

తమిళ చిత్రం 'రాక్షసన్' చూశారా?

నాకు బాగా నచ్చింది. అందుకే తెలుగులో చేశాను. రెండు నెలలు రీమేక్ హక్కుల కోసం ప్రయత్నించాం. సహజంగా పోలీస్ ఆఫీసర్ ఎలా వుంటాడో ఇందులో చూపించారు. దాంతో ఈ సినిమా చేస్తే బాగుంటుంది అనిపించింది. ఇప్పటి వరకు కమర్షియల్ చిత్రాల్లో నటించాను. అయితే అందుకు భిన్నంగా ఈ సినిమా వుంటుందని భావించి ఈ పాత్రని సవాల్‌గా తీసుకుని చేయాలనుకున్నాను. పరిశోధనాత్మక థ్రిల్లర్ కావడం, ఓ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ తనకు సవాల్‌గా నిలిచిన కేసుని ఎలా పరిష్కరించాడన్నది నాకు బాగా నచ్చింది. సీటు అంచున కూర్చుని చూసే విధంగా వుంటుంది.

తమిళంలో విష్ణు విశాల్‌కి ఈ సినిమా మంచి పేరుతెచ్చి పెట్టింది. అదే పాత్రని మీరు చేయడం టఫ్‌గా అనిపించిందా?

టఫ్‌గా ఏ విషయంలోనూ అనిపించలేదు. హార్ట్ పెట్టి ఈ పాత్రని నా పంథాలో రక్తికట్టించే ప్రయత్నం చేశాను. అయితే వాస్తవికతకు దగ్గరగా చేయడం నాకు కొంచెం టఫ్‌గా అనిపించింది. హైదరాబాద్‌లో ఈ సినిమా కోసం రా లొకేషన్‌లని పట్టుకోవడం కూడా కొంత కష్టం అయింది. ఈ సినిమాకి కంటెంటే హీరో. ప్రేక్షకులు ఈ సినిమా మూడ్‌లో లీనం కావాలంటే రా లొకేషన్స్ వుండాల్సిందే. వాటి కోసం శ్రమించాల్సి వచ్చింది. ఈ సినిమా చూసిన వాళ్లంతా తమిళ చిత్రం కంటే బాగా చేశారని అభినందించారు. విష్ణు విశాల్ కూడా సినిమా చూస్తే ఇదే మాట అంటాడన్న నమ్మకముంది.

తెలుగులో ఏమైనా మార్పులు చేశారా?

ప్రేక్షకులకు నేను చేస్తున్న విజ్ఞప్తి ఒక్కటే. ఈ చిత్రాన్ని రీమేక్ అనే కోణంలో చూడకండి. 'రాక్షసన్', దృశ్యం చిత్రాల్ని మార్చకూడదు. అలాగే తీయాలి. ఇలాంటి చిత్రాల్ని మాతృకలో ఎలా తీశారో అలాగే తీయాలి. ఈ సినిమాకి సంబంధించిన ఒకటి రెండు సన్నివేశాల్ని తమిళ సినిమా నుంచి యథాతదంగా తీసుకున్నాం. సామాజిక స్పృహతో తీసిన సినిమా అని తమిళంలో చాలా మంది ప్రశంసించారు. తెలుగులోనూ ఆ స్థాయిలో ప్రభావం చూపించాలనే కథలో ఎలాంటి మార్పులు చేయలేదు. రీమేక్ బాగా చేశారనే మాట రావాలి కానీ చెడగొట్టారన్నమాట రాకూడదని చాలా జాగ్రత్తగా తీశాం. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం వల్ల నాకు విశ్రాంతి లభించలేదు ఈ సినిమా రిలీజ్ తరువాత కొన్ని రోజులు విశ్రాంతి కోసం అమెరికా వెళుతున్నాను.

ఈ సినిమా నాకో పరీక్ష.. ఇదే నా మొదటి సినిమా అన్నారు కారణం?

ఇప్పటి వరకు నాకు రాక్షసుడు లాంటి మంచి కథ దొరకలేదు. అందుకే ఇది నా తొలి సినిమా అన్నాను. నేను గతంలో చేసిన చిత్రాలకు సరెండర్ అయి చేశాను. ఏ రోజూ వాళ్లు చెప్పింది కాకుండా మరోలా చేద్దాం అని చెప్పే ప్రయత్నం చేయలేదు. దర్శకుడు ఏం చెబితే అది చేశాను. అయితే ఇప్పుడు సినిమా పట్ల కొంత అవగాహన ఏర్పడింది. దాంతో ఈ సినిమా చిత్రీకరణ సమయంలో నాకు సంతృప్తిగా అనిపించని సన్నివేశాల్లో వన్ మోర్ అనగలిగాను. అంత స్వేచ్ఛ లభించింది. యంగ్ టీమ్ కాబట్టి అంతా స్నేహపూర్వక వాతావరణంలో ఈ సినిమా షూటింగ్ చేశాం. ఈ సినిమా విషయంలో ఓ నటుడిగా చాలా గర్వంగా వుంది. దర్శకుడు రమేష్‌వర్మతో పాటు టీమ్ అంతా తమిళ చిత్రాన్ని మించి వుండాలన్న ఆలోచనతో చాలా శ్రమించి పనిచేశారు.

వరుసగా భారీ కమర్షియల్ చిత్రాలు చేశారు. మీ పంథాకు భిన్నంగా 'రాక్షసన్' చేయడానికి కారణం?

నేను నటించిన భారీ చిత్రాల తరువాత ఏ స్థాయి సినిమా చేయాలన్నది అర్థం కాలేదు. బోయపాటి శ్రీను, వి.వి.వినాయక్‌ల తరువాత ఆ స్థాయి దర్శకుడు నాకు కనిపించలేదు. ఓ రేంజ్ చిత్రాలు చేసిన తరువాత కొత్తగా ఏదైనా చేయాలి. అందుకే ఈ సినిమా అంగీకరించాను. కంటెంట్ హీరోగా భావించి చేసిన సినిమా ఇది. విలన్ ఎవరన్నది తెలియకుండా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే సినిమా ఇది. తెలియకుండానే తమిళ సినిమా ఓ ఇంపాక్ట్‌ను క్రియేట్ చేసింది. దాన్ని మిస్సవకూడదనే ఆ చిత్రానికి పనిచేసిన నటీనటుల్నే ఎక్కువగా ఈ సినిమా కోసం తీసుకున్నాం.

ఇదే నా తొలి సినిమా అన్నారు. అలా అనడం వల్ల మిగతా చిత్రాలని తక్కువ చేసినట్టు అవుతుంది కదా?

ఇప్పటి వరకు నేను నటించిన ప్రతి సినిమా నాకు ప్రత్యేకమే. నేను సినిమాల్లోకి వచ్చి ఐదేళ్లవుతోంది. ఇక నుంచి నచ్చిన కథల్ని ఎంచుకుని సినిమాలు చేయాలి. తప్పటడుగులు వేయకూడదు అనుకుంటున్నాను. సక్సెస్, ఫెయిల్ అనేది మన చేతుల్లో వుండదు. ఇటీవల నేను నటించిన సాక్ష్యం, కవచం, సీత వరుసగా పరాజయాల్ని చవిచూశాయి. నిర్మాతలకు లాభాల్ని తెచ్చిపెట్టినా నాకు మాత్రం పరాజయాల్ని అందించాయి.

తదుపరి సినిమా గురించి?

రెండు మూడు కథలు విన్నాను కానీ ఇంకా ఏదీ అంగీకరించలేదు.

సినిమా ఎవరికైనా చూపించారా?

నా స్నేహితులకు ప్రత్యేకంగా చూపించాను. చూసిన తరువాత చాలా మంది 'అచ్చం కాప్‌ల కనిపిస్తున్నావ్' అని చాలా గర్వంగా ఫీలయ్యారు. నా స్నేహితులంతా నెట్‌ఫ్లిక్స్ బాగా చూస్తుంటారు. వీళ్లకే నచ్చిందంటే.. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది అనుకున్నాను.

ఆ ఇద్దరు నా రోల్ మోడల్స్!

అనఘ

'మలయాళంలో మూడు చిత్రాల్లో నటించాను. తమిళంలో తొలిసారి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఆ సినిమా చూసిన దర్శకుడు అర్జున్ జంధ్యాల ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చారు' అని తెలిపింది అనఘ. ఆమె నటించిన చిత్రం 'గుణ 369'. కార్తికేయ కథానాయకుడిగా నటించారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో హీరోయిన్ అనఘ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆమె మాట్లాడుతూ 'ఎలాంటి సినీ నేపథ్యం లేని కుటుంబం మాది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాక మోడల్‌గా పలు వాణిజ్య ప్రకటనల్లో నటించాను. ఆ తరువాత మలయాళ చిత్రం కోసం ఆడిషన్ జరుగుతోందని తెలిసి ఫ్రెండ్స్‌తో కలిసి పాల్గొన్నాను. లక్కీగా నన్ను ఎంపిక చేశారు. అలా సినిమాల్లోకి వచ్చాను. ఆ తరువాత నటించిన తొలి తమిళ చిత్రం 'నట్‌పేతునై' మంచి విజయాన్ని సాధించింది. ఇందులో హిప్‌హప్ తమిళ హీరోగా నటించారు. ఇందులో నా నటన నచ్చడంతో అర్జున్ జంధ్యాల 'గుణ 369'లో అవకాశం ఇచ్చారు. సినిమాలో నా పాత్ర పేరు గీత. గ్రామీణ యువతిగా కనిపిస్తాను. అత్యంత సహజంగా ఉంటుంది. ఓ సెల్‌ఫోన్ షాపులో పనిచేసే అమ్మాయిగా కనిపిస్తాను. సినిమాలో నా పాత్ర ప్రధానంగా వుంటుంది. తెలుగులో తొలి సినిమాకే ఇలాంటి పాత్ర లభించడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా అనుకున్నప్పుడు కార్తికేయ నటించిన 'ఆర్‌ఎక్స్100' చిత్రం చూశాను. చాలా నచ్చింది. నటిగా సమంత, నయనతార నాకు రోల్ మోడల్స్. కథ డిమాండ్‌ని బట్టి గ్లామర్ పాత్రల్లో నటించడానికి సిద్ధమే. తెలుగులో మలయాళీ హీరోయిన్‌లు ఎక్కువగా సక్సెస్ కావడం గర్వంగా వుంది' అన్నారు.

'సర్వసిద్ధం' ఫస్ట్‌లుక్ ఆవిష్కరణ దృశ్యం

వందశాతం వినోదం

'టీజర్ చూడగానే అలనాటి చిత్రసీమలోని పరిస్థితులు కళ్లముందు కదలాడాయి' అని అన్నారు దర్శకుడు వి.ఎన్.ఆదిత్య. సర్వం శ్రీనివాస్, రవళి, సరిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సర్వ సిద్ధం-నవ్వుకున్నోనికి నవ్వుకున్నంత'. అతిమల్ల రాబిన్‌నాయుడు దర్శకుడు. శ్రీలత బి వెంకట్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర లోగో, ఫస్ట్‌లుక్ టీజర్‌ను ఇటీవల దర్శకులు వి.ఎన్ ఆదిత్య, అమ్మ రాజశేఖర్ విడుదలచేశారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ 'వందశాతం కామెడీని పంచే చిత్రమిది. సినిమా రంగంలోని లోతుపాతుల్ని వినోదభరితంగా ఆవిష్కరిస్తూ రూపొందిస్తున్నాం' అని తెలిపారు. డెబ్బై శాతం చిత్రీకరణ పూర్తయిందని, ఆగస్ట్ 14 నుంచి మిగిలిన సన్నివేశాల్ని తెరకెక్కించి దసరా సమయంలో సినిమాను విడుదల చేస్తామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ బులేమోని, శ్రీవికాస్, రవికుమార్‌జైన్, అమ్మనబోలు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

నిట్‌లో ఫ్యాకల్టీలు

దుర్గాపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ప్రొఫెసర్,అ సోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** కెమికల్, సివిల్, కంప్యూటర్‌సైన్స్, మెకానికల్, మెటలర్జీ& మెటీరియల్స్, బయోటెక్నాలజీ, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, హ్యూమానిటీస్‌అ ండ్ సోషల్ సైన్సెస్.
- **అర్హతలు:** బీఈ/బీటెక్ లేదా పీజీతోపాటు సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ చేసి ఉండాలి. ఆయా పోస్టులకునిర్దేశించినఅ నుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో
- ఈ ఏడాదిలోఎప్పు డైనాదర ఖాస్తు పంపవచ్చు.
- **వెబ్‌సైట్:** https://admin.nitdgp.ac.in

కోర్టుల్లో 1539 ఉద్యోగాలు

తెలంగాణలోని సబార్డినేట్ కోర్టుల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, టైపిస్ట్ తదితర పోస్టుల భర్తీకి తెలంగాణ హైకోర్టు ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 1539
- పాత పది జిల్లాల్లోని జ్యుడీషియల్ కోర్టులతోపాటు, మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు, సిటీ సివిల్ కోర్టు, సిటీ స్మాల్ కేసెస్ కోర్టు, స్పెషల్ జడ్జి ఫర్ ఎకనామిక్ అఫెన్స్ (హైదరాబాద్), స్పెషల్ జడ్జి ఫర్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, స్పెషల్ జడ్జి ఫర్ ట్రయల్ ఆఫ్ కేసెస్ కోర్టుల్లో ఈ ఖాళీలు ఉన్నాయి.
- స్టెనోగ్రాఫర్ (గ్రేడ్3)-54, జూనియర్ అసిస్టెంట్-277, టైపిస్ట్-146, ప్రాసెస్ సర్వర్-127, ఎగ్జామినర్-57, కాపీయిస్ట్-122, ఫీల్డ్ అసిస్టెంట్-65, రికార్డ్ అసిస్టెంట్-5, ఆఫీస్ సబార్డినేట్-686 ఖాళీలు ఉన్నాయి.
- **అర్హత:** స్టెనోగ్రాఫర్‌కు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ, ప్రాసెస్ సర్వర్‌కు ఎస్ఎస్‌సీ, మిగతా పోస్టులకు ఇంటర్/తత్సమాన ఉత్తీర్ణత. స్టెనోగ్రాఫర్/ టైపిస్టులకు అదనంగా ఇంగ్లిష్ షార్ట్‌హ్యాండ్/టైప్‌రైటింగ్‌లో హయ్యర్ గ్రేడ్ సర్టిఫికెట్‌తోపాటు కంప్యూటర్ ఆపరేషన్‌లో నాలెడ్జ్‌ను కలిగి ఉండాలి. ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు ఏడోతరగతి లేదా తత్సమాన పరీక్ష. పదోతరగతి కంటే ఎక్కువ చదివిన వారు అనర్హులు. కార్పెంటర్, ఎలక్ట్రికల్ వర్క్స్, కుకింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం.
- **వయస్సు:** 2019 జూలై 1 నాటికి 18-34 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ,/ఎస్టీ, బీసీలకు ఐదేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్ల వరకు వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఫీజు:** రూ. 800/- ఎస్సీ/ఎస్టీలకు రూ.400/-
- **ఎంపిక:** రాతపరీక్ష , ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** సెప్టెంబర్ 4
- **వెబ్‌సైట్:** http://hc.ts.nic.in

ఐఐఎంలో

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

పోస్టులు-ఖాళీలు:

- సీనియర్ సిస్టమ్స్ మేనేజర్-1, సీనియర్ మేనేజర్ (ఇంజినీరింగ్ ఆపరేషన్స్)-1, సీనియర్ ఫైనాన్స్ &అకౌంట్స్ ఆఫీసర్-1, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-5, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్-2, జూనియర్ అకౌంటెంట్-2, చీఫ్ ప్రాజెక్టు మేనేజర్-1 ఉన్నాయి.
- అర్హతలు, ఎంపిక తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.iimk.ac.in

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో

విశాఖపట్నంలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం పోస్టులు:** 42
- **విభాగాలవారీగా:** డ్రెడ్జ్ క్యాడెట్స్-10, ట్రెయినీ మెరైన్ ఇంజినీర్-10, ట్రెయినీ ఎలక్ట్రికల్ ఆఫీసర్-10, నియర్ కోస్టల్ వెసల్ (ట్రెయినీస్)-10, ఇన్‌స్ట్రుమెంట్ ఇంజినీర్ (ఫ్లయింగ్ స్క్వాడ్)-2 ఖాళీలు ఉన్నాయి.
- **అర్హతలు:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి పదోతరగతి, సంబంధిత విభాగాల్లో డిప్లొమా, బీఈ/బీటెక్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత.
- **వయస్సు:** 30 ఏండ్లకు మించరాదు. పోస్టులను బట్టి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 1000/-

ఎస్సీ/ఎస్టీలకు ఫీజు లేదు.

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 7
- **వెబ్‌సైట్:** www.dredge-india.com

ఐవీఆర్ఐలో ఎస్ఆర్ఎఫ్

ఐసీఏఆర్ - ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐవీఆర్ఐ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఎస్ఆర్ఎఫ్‌ల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- సీనియర్ రిసెర్చ్ ఫెలో-6 ఖాళీలు
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత బ్రాంచీలో ఎంవీఎస్సీ/ఎమ్మెస్సీ లేదా ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత
- **స్టయిఫండ్ :** రూ.28,000/- అదనంగా హెచ్ఆర్ఏ చెల్లిస్తారు.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **ఇంటర్వ్యూ తేదీ:** ఆగస్టు 9
- **వెబ్‌సైట్:** www.ivri.nic.in

నాబార్డ్ కన్సల్టెన్సీలో

నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ప్రాజెక్టు అసిస్టెంటు పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ప్రాజెక్టు కన్సల్టెంట్ (ఫైనాన్స్)-1, అసోసియేట్ ప్రాజెక్టు కన్సల్టెంట్-4 ఖాళీలు ఉన్నాయి.
- అర్హతలు,ఎంపిక తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 9
- **వెబ్‌సైట్:** http://www.nabcons.com

ఫ్యాకల్టీలు

అసోంలోని నేషనల్ లా యూనివర్సిటీ అండ్ జ్యుడీషియల్ అకాడమీలో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- ప్రొఫెసర్-3, అసోసియేట్ ప్రొఫెసర్-3, అసిస్టెంట్ ప్రొఫెసర్-1 పోస్టు ఉన్నాయి.
- **అర్హతలు,** ఎంపిక, జీతభత్యాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **దరఖాస్తు :** నిర్ణీత నమూనాలో
- **చివరితేదీ:** ఆగస్టు 31
- **వెబ్‌సైట్:** www.nluassam.ac.in

శ్రీరాముడిగా హృతిక్‌రోషన్



భారతీయ ఇతిహాసం రామాయణగాథను త్రీడీ రూపంలో వెండితెరపైఆ విష్కరించబోతున్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్, బాలీవుడ్‌కుచెందిన ప్రైమ్ ఫోకస్ ఈ చిత్రాన్నితెర కెక్కించబోతున్నాయి. అల్లు అరవింద్, మధుమంతెన, నమిత్‌మల్హోత్రా నిర్మాతలు. నితీష్ తివారి, రవి ఉద్యవార్ దర్శకత్వం వహించబోతున్నారు. దాదాపు 1500కోట్ల భారీ వ్యయంతో మూడు భాగాలుగా ఈ చిత్రానికి రూపకల్పనచే స్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా కోసంన టీనటుల అన్వేషణ జరుగుతున్నది. తాజా సమాచారం ప్రకారం శ్రీరాముడి పాత్రలో బాలీవుడ్‌అ గ్రహీరోహృతిక్‌రోషన్‌న టించబోతున్నారని తెలుస్తున్నది.శ్రీరా మచంద్రుడి వంటి మహిమాన్వితమైన పాత్ర దొరకడంఅ దృష్టంగా భావించిన ఆయన వెంటనే ఈసిని మాను అంగీకరించారనిఅ ంటున్నారు. ఈ సినిమాచిత్రీ కరణడి సెంబర్‌లోమొద లుకానుంది.

తీన్మార్‌కు రంగం సిద్ధం!

అల్లు అర్జున్

సుకుమార్

'రంగస్థలం' చిత్రంతో అపూర్వ విజయాన్ని సొంతం చేసుకున్నారు ప్రముఖ దర్శకుడు సుకుమార్. ఈ సినిమా అనంతరం ఆయన దర్శకత్వం వహించే చిత్రం కోసం తెలుగు ప్రేక్షకాభిమానులు అమితాసక్తితో ఎదురుచూస్తున్నారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ ఓ చిత్రాన్ని రూపొందించబోతున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం ఈ నెలలోనే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభంకానుంది. 'రంగస్థలం' నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమా రూపకల్పన బాధ్యతల్ని చేపడుతున్నది. రష్మిక మందన్న కథానాయికగా నటించనుంది. ఈ సినిమా కోసం సుకుమార్ వినూత్నమైన సబ్జెక్ట్‌ను సిద్ధం చేశారని, శక్తివంతమైన యాక్షన్ ఘట్టాలు..హృదయాన్ని స్పృశించే భావోద్వేగాల కలబోతగా ఇతివృత్తం ఉంటుందని చెబుతున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తయారుచేసిన ఈ కథాంశంలో అల్లు అర్జున్ పాత్ర చిత్రణ నవ్యపంథాలో సాగుతుందని, మునుపెన్నడూ చూడని విధంగా ఆయన సరికొత్త లుక్‌తో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను సెప్టెంబర్‌లో మొదలుపెట్టబోతున్నారు. సుకుమార్, అల్లు అర్జున్ కలయికలో గతంలో 'ఆర్య' 'ఆర్య-2' వంటి విలక్షణ సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. ముచ్చటగా మూడోసారి ఈ ద్వయం ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించనున్న 20వ చిత్రమిది కావడంతో నిర్మాణం నుంచే సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.